

# కరీంనగర్ వార్త

కరీంనగర్, జగిత్యాల, పెద్దపల్లి, రాజన్న సిరిసిల్ల

సోమవారం 24 నవంబర్ 2025 | 16 పేజీలు


### మహిళల అభివృద్ధి

## ప్రభుత్వ లక్ష్యం

అన్ని రంగాల్లో మహిళలు అభివృద్ధి
మహిళా ఉన్నతి తెలంగాణ ప్రగతి

మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్



కోటి మంది మహిళలను కోటీశ్వరులు చేయడమే ప్రభుత్వ ధ్యేయం

**జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:** మహిళల అభివృద్ధి ప్రభుత్వ లక్ష్యమని, కోటి మంది మహిళలను కోటీశ్వరులు చేయడమే ప్రభుత్వ లక్ష్యమని రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి లక్ష్మణ్ కుమార్ పేర్కొన్నారు. మహిళా ఉన్నతి తెలంగాణ ప్రగతి పేరిట ఇందిరమ్మ మహిళా శక్తి చీరల పంపిణీ కార్యక్రమాన్ని జిల్లాలోని కలెక్టరేట్ లో ఆదివారం రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ, వికలాంగుల, వయో వృద్ధుల మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ ముఖ్య అతిథిగా హాజరై, జగిత్యాల ఎమ్మెల్యే సంజయ్ కుమార్, జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్ లతో కలిసి ప్రారంభించారు.

2లో

# మాట ఇచ్చిండ్రు.. మడమ తిప్పిండ్రు..

## బువ్వ తిన్నరు.. బుల్లెటు దించిర్రు.. ఆదివాసీ ప్రజల ఆవేదన..

### మారిన సమకాలిన ప్రజాస్వామ్య విధానానికి.. మావోయిస్టు పంథా మారాలి..



2లో

**జమ్మికుంట/హుజురాబాద్, ప్రభాతవార్త:** ఒకనాడు ఉత్తర భారతంలోని నాటి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్, ఒరిస్సా, చత్తీస్ఘడ్, మహారాష్ట్ర ప్రాంతాలలో ఆనాడు భూస్వామ్య పెత్తందారి వ్యవస్థకు సమాజంలో ఉన్న ఋగ్మతలకు అణగారిన ప్రజల పక్షాన 70ఏళ్ల క్రితం పుట్టుకొచ్చిన నాటి పీపుల్స్ వార్, నేటి మావోయిస్టుల ఉద్యమ పంథ నాడు సరైంది అంటారు.. ప్రజలు. ఈ రోజుల్లో భూస్వామ్య పెత్తందారి వ్యవస్థ కనుమరుగైపోయింది. భూములు సబ్బండ వర్గాల ప్రజల చేతులు మారాయి. నాటి అరాచక దోపిడి విధానాలు ఇప్పుడు మరో కొత్త కోణంలో ప్రజల జీవితాలను చిన్నబిన్నం చేస్తున్నాయి. ఆనాటి పరిస్థితులకు తుపాకీ గొట్టం ద్వారానే రాజ్యాధికారం సిద్దిస్తుందని చారుమజుందార్, కొండపెల్లి సీతరామయ్య లాంటి నాటి ఉద్యమనేతలు అన్నమాటలు అప్పటి పరిస్థితులకు సరైనవే.

### కరీంనగర్ గడ్డ

# నా అడ్డ..

### జిల్లాలోని బిసి నేతలను గెలిపించుకునే బాధ్యత నాది..

### షామిర్పేట్ కన్వెన్షన్ హాల్‌లో ఆల్ పార్టీ నేతలతో ఈటల రహస్య భేటీ..

ఒక ఐడియా.. జీవితాన్ని మార్చేస్తుందో.. లేదో తెలియదు కానీ.. రాజకీయ పార్టీలలో ఒకసారి.. నేనే.. రెండు అక్షరాలు పదం ఆ వ్యక్తి.. ఆ పార్టీ రాజకీయ భవిష్యత్తునే తలకిందులు చేస్తుందని ఇటీవల కాలంలో తెలంగాణ రాష్ట్రంలో.. హుజురాబాద్ నియోజకవర్గంలో చూసాం. నాడు ముఖ్యమంత్రి కేసిఆర్‌తో ఏర్పడ్డ అంతర్గత వైరం మాజీ మంత్రి ఈటల రాజేందర్ బిఆర్ఎస్ పార్టీ నుండి కేసిఆర్ నుండి అందనంత దూరం బయటకు వెళ్లిపోయాడు.

జమ్మికుంట/హుజురాబాద్, ప్రభాతవార్త



16లో

# నకిలీలలు..

### కొల్వాయిలో బయటపడిన ఫేక్ సర్టిఫికెట్

### పాత్రధారులు ఎవరు..? ఇన్సూరెన్స్ కోసం ఫేక్ సర్టిఫికెట్ల ఎడిట్ ఎందుకు చేశారు..?

### ఫోర్జరీ ఈ ఒక్క సర్టిఫికెట్‌తో ఆగిందా ఇంకా ఉన్నాయా..?



2లో

**బీర్ పూర్ ప్రభాత వార్త :** జగిత్యాల జిల్లా బీర్ పూర్ మండలం కోల్వాయి గ్రామంలో తుంగూరు కార్యదర్శి సంతకం ఫోర్జరీ చేసి మీసేవ ద్వారా ఫేక్ డెత్ సర్టిఫికెట్ పొందారని తుంగూరు కార్యదర్శి మల్లికార్జున్ పోలీస్ స్టేషన్లో కంప్లైంట్ నమోద్ చేశారు. తను డ్యూటీలో జాయిన్ కావడానికి ముందే తన సంతకం ఫోర్జరి చేశారని కార్యదర్శి తెలిపారు. అసలు సర్టిఫికెట్లో కార్యదర్శి సంతకం ఫోర్జరీ చేసి డాక్యుమెంట్ తయారు చేపించింది ఎవరు..? ఫోర్జరీ సంతకంతో ఎడిట్ చేసి సర్టిఫికెట్ పొందటానికి సహకరించిన పాత్రధారులు ఎవరు..? దాదాపుగా సర్టిఫికెట్ ఇష్యూ చేసి న సంవత్సర నారా తర్వాత ఫోర్జరీ సంతకం తో ఫేక్ సర్టిఫికేట్ ఇష్యూ చేశారని బహిర్గతమైంది.

### మహిళలను ఉన్నత స్థానంలో

# నిలుపుతాం..

### మహిళలంతా ఐక్యంగా ఉండాలని సందేశంతో చీరల పంపిణీ.. మహిళా సంఘాల భవనాలకు నిధులు మంజూరు చేస్తాం.. రాష్ట్ర రవాణా బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్



**చిగురుమామిడి, ప్రభాత వార్త:** మహిళలకు ఆర్థిక చేయూతనిస్తూ వారిని ఉన్నత స్థానంలో నిలుపుతామని రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. చిగురుమామిడి మండల కేంద్రంలోని మహాలక్ష్మి ఫంక్షన్ హాల్‌లో "ఇందిరా మహిళా శక్తి చీరల పంపిణీ" కార్యక్రమంలో రాష్ట్ర రవాణ, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ పాల్గొన్నారు. జిల్లా కలెక్టర్ పమేలా సత్పతితో కలిసి మహిళలకు చీరలు పంపిణీ చేశారు.

### వేగంగా కొనసాగుతున్న రాజన్న ఆలయ అభివృద్ధి పనులు

### ప్రహరీ గోడ పిల్లర్లు నిర్మించేందుకు భారీ డ్రిల్ మిషన్‌తో పనులు ప్రారంభం



2లో

**వేములవాడ టౌన్, ప్రభాతవార్త:** రాజన్న ఆలయాన్ని అభివృద్ధి చేసేందుకు ప్రభుత్వం వేగంగా అడుగులు వేస్తుంది. గత కొంతకాలంగా ప్రధాన ఆలయం చుట్టూ ఉన్న ప్రహరి గోడతోపాటు ఆలయ కార్య నిర్వహణ అధికారి కార్యాలయము అలాగే నివేదన తయారీ భవనం, అభిషేక పూజ భవనం తదితర నిర్మాణాలను కూల్చివేసిన అధికారులు దక్షిణం వైపు ప్రహరీ గోడను నిర్మించేందుకు శనివారం పనులు ప్రారంభించారు.

## మహిళాల అభివృద్ధే ప్రభుత్వ లక్ష్యం

### కోటి మంది మహిళలను కోటీశ్వరులు చేయడమే ప్రభుత్వ ధ్యేయం

### అన్ని రంగాల్లో మహిళలు అభివృద్ధి మహిళా ఉన్నతి తెలంగాణ ప్రగతి

### రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్

**జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:** మహిళల అభివృద్ధి ప్రభుత్వ లక్ష్యమని, కోటి మంది మహిళలను కోటీశ్వరులు చేయడమే ప్రభుత్వ లక్ష్యమని రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి అల్లూరు లక్ష్మణ్ కుమార్ పేర్కొన్నారుమహిళా ఉన్నతి తెలంగాణ ప్రగతి పేరిట ఇందిరమ్మ మహిళా శక్తి చీరల పంపిణీ కార్యక్రమాన్ని జిల్లాలోని కలెక్టరేట్ లో ఆదివారం రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ, వికలాంగుల, వయో వృద్ధుల మరియు ట్రాన్స్ జెండర్ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ ముఖ్య అతిథిగా హాజరై, జగిత్యాల ఎమ్మెల్యే సంజయ్ కుమార్, జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్ లతో కలిసి ప్రారంభించారు.ఈ సందర్భంగా రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్ మణ్ కుమార్ మాట్లాడుతూ ఇందిరా మహిళా శక్తి పథకం ద్వారా రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రాష్ట్రంలోని కోటి మంది మహిళలను కోటీ శ్వరులు చేయడమే లక్షంగా ముందుకు సాగుతున్నారని వివరించారు. స్వర్గీయ ఇందిరా గాంధీ జయంతి సందర్భంగా కోటి మంది మహిళలకు కోటి చీరలు పంపిణీ చేయాలనే ఉద్దేశ్యంతో మహిళలకు ఇందిరా మహిళా శక్తి చీరలు పంపిణీ కార్యక్రమం ప్రారంభించామని అర్హులైన మహిళలందరికీ ఇందిరా మహిళా శక్తి చీరలు అందజేస్తామని తెలిపారు.పండగ వాతావరణం లో జిల్లాలో చీరల పంపిణీ కార్యక్రమం ప్రారంభించడం సంతోషంగా ఉందని తెలిపారు.రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలోని రాష్ట్ర ప్రభుత్వం మహిళల అభివృద్ధికి పెద్ద పీఠ వేస్తుందని తెలిపారు.ప్రజా ప్రభుత్వం ఏర్పడిన తరువాత మొదటి సంతకం ఆరు గ్యారంటీ లో భాగంగా మహాలక్ష్మి పథకం అమలు చేస్తూ మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం కల్పించడం జరిగిందని తెలిపారు.మహిళా అభివృద్ధి కోసం ప్రభుత్వం సోలార్ పవర్ ప్లాంట్ లు, పెట్రోల్ బంక్ లు, అమ్మ ఆదర్శ పాఠశాల లో భాగంగా పాఠశాల పర్యవేక్షణ మరియు మరమ్మతులు, స్కూల్ యూనిఫామ్ లు కుట్టడం, మహిళా శక్తి బజార్ లు మహిళకోసం అమలు చేస్తున్నామని ప్రతి జిల్లాలో మహిళలకు శిక్షణ మరియు నైపుణ్యత కోసం 5 కోట్లతో ఇందిరా మహిళా శక్తి భవనం నిర్మాణం ప్రారంభించి పూర్తిచేసుకోబోతున్నామని తెలిపారు. ఒక అన్న చెల్లెకు అందించే కానుకగా మన రాష్ట్ర ముఖ్యమంత్రి అర్హులైన ప్రతి మహిళలకు చీరలు పంపిణీ చేయడం జరుగుతుందని తెలిపారు.ప్రజా ప్రభుత్వం రాబోవు కాలంలో మహిళల సంక్షేమం మరియు అభివృద్ధికై అధిక ప్రాధాన్యత ఇస్తామని తెలిపారు.ఈ చీరల కార్యక్రమం ప్రారంభించడం సంతోషం గా ఉందని ఈ సందర్భంగా మహిళలందరికి శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా జగిత్యాల ఎమ్మెల్యే సంజయ్ కుమార్ మట్లాడుతూఉక్కు మహిళా, భారత మొదటి మహిళా ప్రధాని స్వర్గీయ శ్రీమతి ఇందిరా గాంధీ జయంతి సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం చీరల ప్రారంభిచడం ఆనందంగా ఉందని తెలిపారు.రాష్ట్ర ప్రభుత్వం ఇందిరా మహిళా శక్తి చీరలు పంపిణీ కార్యక్రమం ద్వారా అందిస్తున్న చీరలు అర్హులైన ప్రతి మహిళలకు అందించాలని కోరారు.జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్ మట్లాడుతూరాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి ఆధ్వర్యంలో జిల్లా లో ఆదివారం ఇందిరా మహిళా శక్తి కార్యక్రమం ప్రారంభించామని తెలిపారు. జిల్లాలో మొత్తం మహిళా సంఘాలు 15,244 ఉండగా అర్హులైన మహిళా సంఘ సభ్యులు 1,77,055 లతో కలుపుకొని తో అర్హులైన మహిళలు మొత్తం 2,35,439 మంది ఉన్నారు.జిల్లాకు ఇప్పటివరకు 1,89,715 చీరలు రాగా ఈరోజు సాయంత్రం వరకు 45,724 జిల్లాకు చేరతాయని తెలిపారు.నియోజకవర్గాల వారిగా, మండలాల వారిగా, మరియు గ్రామాల వారిగా ఉన్న ప్రత్యేక అధికారులు స్థానిక ప్రజాప్రతినిధులు మరియు జిల్లా, మండల మరియు గ్రామ మహిళా సమాఖ్యలు మరియు సెర్ప్ సిబ్బందిని సమన్వయం చేసుకోని తగు ప్రోటోకాల్ పాటిస్తూ పండగ వాతావరణం లో ఈ చీరల పంపిణీ కార్యక్రమాన్ని విజయవంతంగా చేపట్టాలని సూచించారు. తదనంతరం రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి ఆధ్వర్యంలో చీరల పంపిణీ చేస్తూ మహిళలకు శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో మహిళలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ ( స్థానిక సంస్థల ) బి. రాజ గౌడ్, డీఆర్డీఓ రఘువరన్, జగిత్యాల జిల్లా సమాఖ్య కార్యదర్శి ఆమని, జిల్లా స్థాయి అధికారులు, జిల్లా, మండల సమాఖ్య లు, సెర్ప్ సిబ్బంది మరియు తదితరులు పాల్గొన్నారు.

## నకిలీలలు..

### కొల్వాయిలో బయటపడిన ఫేక్ సర్టిఫికెట్

### పాత్రధారులు ఎవరు..? ఇన్సూరెన్స్ కోసం ఫేక్ సర్టిఫికెట్ల ఎడిట్ ఎందుకు చేశారు..?

### ఫోర్జరీ ఈ ఒక్క సర్టిఫికెట్‌తో ఆగిందా ఇంకా ఉన్నాయా..?

**బీర్ పూర్ ప్రభాత వార్త :** జగిత్యాల జిల్లా బీర్ పూర్ మండలం కోల్వాయి గ్రామంలో తుంగూరు కార్యదర్శి సంతకం ఫోర్జరీ చేసి మీసేవ ద్వారా ఫేక్ డెత్ సర్టిఫికెట్ పొందారాని తుంగూరు కార్యదర్శి మల్లికార్జున్ పోలీస్ స్టేషన్లో కంప్లైంట్ నమోద్ చేశారు. తను డ్యూటీలో జాయిన్ కావడానికి ముందే తన సంతకం ఫోర్జరి చేశారని కార్యదర్శి తెలిపారు.అసలు సర్టిఫికెట్లో కార్యదర్శి సంతకం ఫోర్జరీ చేసి డాక్యుమెంట్ తయారు చేపించింది ఎవరు..? ఫోర్జరీ సంతకంతో ఎడిట్ చేసి సర్టిఫికెట్ పొందటానికి సహకరించిన పాత్రధారులు ఎవరు..? దాదాపుగా సర్టిఫికెట్ ఇష్యూ చేసి న సంవత్సర నారా తర్వాత ఫోర్జరీ సంతకం తో ఫేక్ సర్టిఫికేట్ ఇష్యూ చేశారని బహిర్గతమైంది. లేకుంటే ఆ విషయం కూడా బయటికి వచ్చేది కాదేమో. చనిపోయిన అతను రాజన్న ఇన్సూరెన్స్ కు సంబంధించి ఇన్సూరెన్స్ అధికారులు డెత్ సర్టిఫికెట్ గురించి ఎంక్వయిరీ చేస్తూ అధికారులు రావటంతో ఈ ఫోర్జరీ ఫేక్ సర్టిఫికెట్ బయట పడినట్టు అధికారులు తెలుపుతున్నారు. అసలు ఈ డెత్ సర్టిఫికెట్ ఫోర్జరీ సంతకం ఈ ఒక్క సర్టిఫికెట్ తోనే ఆగిపోయిందా..? లేక ఇంకా సర్టిఫికెట్లు కూడా ఫోర్జరీ సంతకాల ద్వారా పొందారా..? ప్రస్తుతానికి ఇన్సూరెన్స్ అధికారుల ద్వారా ఈ ఫోర్జరీ సంతకం గురించి బయట పడింది. అలా బయటపడకుండా గతంలో సర్టిఫికెట్లు ఎడిట్ చేస్తూ తేదీలు మారుస్తూ సర్టిఫికెట్లు పొందినట్టు ప్రజలు చర్చించుకుంటున్నారు. అలా ఎడిట్ చేసి పొందిన సర్టిఫికెట్లను ఇన్సూరెన్సులో ఇతర క్లైమ్లలో ఉపయోగించుకున్నట్టు ప్రజలు చర్చించుకుంటున్నారు. ఈ ఫేక్ సర్టిఫికెట్ల వెనుక ఉన్న పాత్రధారి ఇలా ఇంకా వేరే ఏ గ్రామ అధికారుల సంతకాలను అయినా ఫోర్జరీ చేశాడ..? ఒక గ్రామానికి ఇది పరిమితమా ..? అలా కాకుండా ఇంకా వేరే చోట కూడా జరిగి ఉండొచ్చని గుసగుసలు వినిపిస్తున్నాయి. సంతకాలను డాక్యుమెంట్లను ఎడిట్ చేస్తూన్నరని తెలియక ప్రజలు చాలావరకు మోసపోయరని గుసగుసలు వినిపిస్తున్నాయి. ఈ ఫోర్జరీ ఎడిట్ సంతకం వెనుక జరుగుతున్న చర్చలలో నిజమెంత. ప్రజలు చర్చించుకుంటున్న విషయాలన్నీ నిజమేనా ఎడిట్ చేసి సర్టిఫికెట్లు తయారు చేసే వారెవరు ..? ఆ సర్టిఫికెట్లను డాక్యుమెంట్లను ఎక్కడైనా ఉపయోగించారా ఇంకా ఎలాంటి డాక్యుమెంట్లను ఎడిట్ చేసి ఉపయోగించారు ? అనే వివరాలను వాటిపై ప్రజలలో నెలకొన్న సందేహాలను అధికారులే నివృత్తి చేయాలి. ఎవరికివారు అనుమానాలు తో వాళ్లలో వాళ్లే చర్చించుకోవడం అసలు ఈ చర్చలలో నిజానిజాలు ఎంత..? నిజంగా ప్రజలు చర్చించుకుంటున్నది నిజమేనా అసలు ఫేక్ సర్టిఫికెట్ వెనుక ఏం జరిగింది అనే విషయాన్ని అధికారులె తేల్చాలి. నిజానిజాలు ఏంటనేది అధికారుల విచారణ ద్వారా తెలిసినప్పుడు మాత్రమే ప్రజలలో నెలకొన్న ఊహాగానాలు , గుసగుసలు అనుమానాలకు ఫుల్ స్టాప్ పడేది.

## మాట ఇచ్చిండ్రు.. మడమ తిప్పిండ్రు.. బువ్వ తిన్నరు.. బుల్లెటు దించిర్రు..

మొదటిపేజీ తరువాయి

ఇప్పుడు ప్రపంచం గ్లోబలైజేషన్‌గా మారి, పెట్టుబడిదారి వ్యవస్థలు ముందుకు వచ్చి పాలక ప్రభుత్వాలను శాసిస్తూ.. ప్రభుత్వాలను వారి గుప్పిట్లో పెట్టుకుని ప్రజలకు ప్రకృతి ద్వారా చెందవల్సిన తరతరాలకు సరిపడు వనరులను కొల్లగొడుతూ ఆదివాసీ గిరిజన ప్రజలు, అణగారిన ప్రజలకు అందకుండా చేస్తున్న కుట్రలపై మావోయిస్టు ఉద్యమం ప్రజాజీవితాల నుండి దండకారణ్యాల వైపు అడుగులు వేసి, బ్యాలెట్ వ్యవస్థను శాసిస్తామనడం ఇక్కడి సమకాలిన, సాంఘీక, ఆర్థిక, సామాజిక నేపథ్యంలో బుల్లెట్.. బ్యాలెట్‌ను అడ్డుకోలేకపోతున్నది. కార్పోరేట్ సంస్థలకు ప్రకృతి భూగర్భ వనరులను అందించాలంటే అడవిలోని అన్నలను అంతమొందించే దిశలో పెట్టుబడిదారి వ్యవస్థలు ప్రభుత్వాలను శాసిస్తూ.. మన చేతి వేళ్లను మన కంటిలోనే పెట్టుకునే పరిస్థితులను తీసుకువచ్చింద్రు.. ఇక్కడ అందరం భారతీయ పౌరులమై ఉండి, అడవిలో తుపాకితో కాల్చివేసే జవాన్ భారతీయుడే.. అడవిలో చచ్చే నక్సల్స్ భారతీయుడే. ఈ జరుగుతున్న అంతర్‌యుద్ధంపై మేధావివర్గాలు, ప్రజాసంఘాలు పాలక ప్రభుత్వాలు సమలోచనలు చేయవల్సిన సమయం ఆసన్నమైందని, ఈనెల 18 మంగళవారం మాద్వి హెడ్మా, ఆయన సతీమణి రాజే, మరో నలుగురు సభ్యులు ఎవోబి ప్రాంతంలోని అల్లూరి సీతరామరాజు జిల్లా మారేడుపల్లి దండకారణ్యంలో జరిగిన ఎన్‌కౌంటర్‌లో మృతి చెందిన తర్వాత అంత్యక్రియల అనంతరం ఆదివాసీ గుడాలలో చత్తీస్‌ఘడ్ రాష్ట్రం, సుక్మాజిల్లా పువర్తి గ్రామం, దాని పరిసర గ్రామాల గుడాల ఆదివాసీ ప్రజలు హెడ్మా ఆశయాలను కడదాక కొనసాగించాలంటూ దండకారణ్యంలో ర్యాలీలు నిర్వహించడం కొత్త ఉద్యమానికి శ్రీకారం చుట్టింది.

ఇది ఇలా ఉండగా.. ఎన్‌కౌంటర్‌కు 8 రోజుల ముందు ఈ నెల 10వ తేది సోమవారం నాడు చత్తీస్‌ఘడ్ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, రాష్ట్ర హోంమంత్రి విజయ్‌శర్మ, పోలీస్ ఉన్నతాధికారులు ముందస్తు సమాచారం ఇచ్చి.. హెడ్మా పుట్టి పెరగిన గ్రామానికి వెళ్లి హెడ్మా తల్లి మాద్వి పొజ్జె ఆ గ్రామ ప్రజలను కలిసి కుటుంబ, ఆరోగ్య వివరాలను, మంచి, చెడులను హోంమంత్రి విజయ్‌శర్మ అడిగి తెలుసుకున్నారు. వృద్ధాప్యంలో అనారోగ్య ఋుగ్మతలతో అల్లాడిపోతున్న ఇప్పటికైన నీ కుమారుడు మాద్వి హెడ్మాను ప్రభుత్వానికి లొంగిపోయి, జనజీవన స్రవంతిలో కలిసిపోయి జనంలో బ్రతకమని హెడ్మాకు సమాచారం ఇవ్వు.. జరిగిందేదో జరిగిపోయింది. ఇకనైన ప్రశాంతంగా కలిసి జీవిద్దామంటూ రెండు గంటలపాటు పువ్వర్తి గ్రామంలో హెడ్మా కుటుంబ సభ్యులతో, గ్రామ పెద్దలతో కలిసిన హోంమంత్రి విజయశర్మ సమయం ఇస్తున్నాం.. ఈలోపు నీ కొడుకును జనజీవనంలోకి రమ్మని చెప్పండి అని, పదే పదే చెప్పి ఆయన తల్లి పొజ్జెకు, గ్రామస్తులకు మాట ఇచ్చి, ఆదివాసీలతో కలిసి భోజనం చేసిన చత్తీస్‌ఘడ్ హోంమంత్రి వారం రోజులు తిరగకుండానే.. మాట ఇచింద్రు.. మడమ తిప్పింద్రు.. బువ్వ తిన్నరు.. బుల్లెటు దించిర్రు అంటూ ఆయన తల్లి పొజ్జె గ్రామ ప్రజలు కన్నీరు మున్నీరుగా విలపిస్తూ మీడియాతో వాళ్ల ఆవేదనను వెల్లబోసుకున్నారు.

### అంత్యక్రియల అనంతరం పువ్వర్తిలో గిరిజనుల స్పందన..

మాట ఇచ్చిన సర్కారు వారం రోజులు తిరగకుండానే మడమ తిప్పింద్రు.. ఐదు రోజుల్లోనే అదుపులోకి తీసుకుండ్రు.. కొట్టే అంత కొట్టింద్రు.. చిత్రహింసలు పెట్టే అంత పెట్టింద్రు.. పోలీసులకు హెడ్మా లొంగిపోకపోవడంతో ఆయన తల్లితో కలిసి బువ్వ తిన్న విషయం మర్చిపోయి.. తిన్న ఇంటి బిడ్డకే బువ్వ తిని బుల్లెటు దిచ్చింద్రని హెడ్మా కుటుంబ సభ్యులతో పాటు పువ్వర్తి గ్రామ ప్రజలు, పరిసర గ్రామాల ఆదివాసీ ప్రజలు ప్రభుత్వ విధానంపై నిరసన వ్యక్తం చేస్తున్న ఈ తరుణంలోనే ఈ నెల 20న భారత కమ్యూనిస్టు (మావోయిస్టు) పార్టీ కేంద్ర కమిటీ అధికార ప్రతినిధి అభయ్ పేరుతో మీడియాకు సుదీర్ఘమైన లేఖ విడుదల చేసింద్రు. ఆ లేఖలో కేంద్ర కమిటీ సభ్యుడు దండకారణ్య స్పెషల్ జోన్ కమిటీ కార్యదర్శి కామ్రెడ్ మాద్వి హెడ్మా, ఆయన సహచరి కామ్రెడ్ రాజేతో పాటు మరో నలుగురు మావోయిస్టు నేతలను విజయవాడలో ఈ నెల 15వ తేదిన ఒక ద్రోహి ఇచ్చిన సమాచారం మేరకు నిరాయుదులుగా ఉన్న ఆరుగురిని పట్టుకుని చిత్రహింసలు పెట్టిన హెడ్మా లొంగకపోవడంతో మారేడు మిల్లి అటవి ప్రాంతంలో కౄరంగా హత్య చేసి కట్టుకథ అల్లారని, కేంద్ర కమిటీ అధికార ప్రతినిధి అభయ్ పేరిట వచ్చిన లేఖ పువ్వర్తి గ్రామంతో పాటు పరిసర ఆదివాసీ గ్రామాల ప్రజల అరోపణలకు బలం చేకూరుస్తున్నది.

### ఆపరేషన్.. కగార్.. అంటే..? అర్థం.. అఖరి పోరాటం..?

భారత ప్రభుత్వం దేశంలో పొంచి ఉన్న అంతర్గత భద్రతకు పొంచి ఉన్న ముప్పును అంచనాలు వేసి రోజు రోజుకు ఆదివాసీ ప్రాంతాలలో పెరిగిపోతున్న మావోయిస్టు ఉద్యమం వల్ల ఆ ప్రాంతంలో అబివృదినద కనుమరుగవుతున్నదని చెబుతూ, 2024 జనవరి 1 నుండి ఆపరేషన్ కగార్ పేరుతో 20వేల పై చిలుకు భద్రత బలగాలతో మావోయిస్టు ప్రభావిత రాష్ట్రాలలో దండకారణ్యాలను జల్లెడ పడుతూ, ఇప్పటి వరకు కేంద్ర ప్రభుత్వం ప్రభావిత రాష్ట్రాల సహకారంతో ఆశించిన దాని కన్న ఎక్కువ గానే విజయం సాధించిందని చెప్పవచ్చు. ఎక్కడైతే అనిచివేత ఉంటుందో.. ? అక్కడనే తిరుగుబాటు ఉంటుందని మేధావులు, కవులు, ఉద్యమకారులు చెప్పిన విధంగా ఒక కొండపల్లి సీతరామయ్య పోతే.. మరో గణపతి పుట్టుకోచ్చాడు.. ఆయన పోతే మరో హెడ్మా పుట్టుకోచ్చాడు.. ఉద్యమంలో ప్రజల కోసం ఉద్యమకారులు వస్తునే ఉంటారు.. పోతూనే ఉంటారు. ఇక్కడ పొంచి ఉన్న ముప్పు ఒకటే 2026 మార్చి 31కల్ల మావోయిస్టు ఉద్యమాన్ని నామరూపం లేకుండా కూకటి వేళ్లతో పేకలిస్తామని కేంద్ర ప్రభుత్వం పెట్టిన టార్గెట్ ప్రభుత్వం తలుచుకుంటే.. అది పెద్ద లెక్కలోకి రాదు. ఇక్కడ పాలన చేసేది భారతీయులే.. ఇక్కడ శాంతిభద్రత కాపాడేది భారతీయులే., ప్రజల కోసం తిరుగుబాటు చేసేది భారతీయులే. మూడు వర్గాలు అంత భారతమాత బిడ్డలే అయినప్పుడు మావోయిస్టు ఉద్యమాన్ని శాంతి భద్రతల సమస్యగా కాకుండా.. సామాజిక సమస్యగా.. ప్రకృతి వనరులను భారత పౌరులకే రానున్న తరాలకు అందే విదంగా సమలోచనలు చేయవల్సిన సమయం ఇదే.. మార్చి 31, 2026 లోపు ఉద్యమాన్ని ఏరివేస్తే.. మళ్లి పుట్టుకురాదా..? మానవీయ కోణంలో.. ధనిక, పేద కోణంలో సామరస్యంగా ప్రజాస్వామ్య విలువలతో అంబేద్కర్ ఆశయ విధానాలకు లోబడి పాలక ప్రభుత్వాలు విప్లవ పార్టీలతో ఇప్పటికైన శాంతి చర్చలు జరపవల్సిన అవసరం ఎంతైన ఉందని ప్రజాసంఘాలు, మేదావి వర్గాలు భావిస్తున్నాయి. ఇప్పుడు సమాజంలో భూస్వామ్య ఆగడాలకు బదులు...? వైట్ కాలర్ నేరాలు పెరిగిపోయాయి. ఎన్నికలలో 200కోట్లు ఖర్చు చేస్తున్న నేతలు.. ఐదేళ్లలో రెండు లక్షల కోట్లకు ఎలా ఎదుగుతున్నారు. అని సమాజంలోని అన్ని వర్గాల ప్రజలు ప్రశ్నిస్తున్నారు. ఈ ప్రశ్నలకు జవాబుదారితనం మనందరిలో రావాలి.. ముఖ్యంగా పాలక ప్రభుత్వాలలో రావాలని ప్రజలు కోరుకుంటున్నారు. అనిచివేత ఉన్నంతకాలం.. ఎదురుతిరిగే స్వబావం ప్రకృతి పరంగా భారతగడ్డపై పుట్టుకస్తునే ఉంటుంది. అనాడు ఆంగ్లేయుల పరిపాలనలో జరిగిన అరచకాలకు భారత పౌరులు ఎదురుతిరుగుతేనే.. ఆంగ్లేయులు తోక ముడిచి వెళ్లిపోయారు. మరి ఇప్పుడు జరుగుతున్నది ఎంటి..? మనలో మనమే.. తోటి వాడు సాటి వాడిని దోచుకుంటున్నారు. దీన్ని అంతమొందించవల్సిన బాధ్యత పాలక ప్రభుత్వాలపై ఉంది.

## వేగంగా కొనసాగుతున్న రాజన్న ఆలయ అభివృద్ధి పనులు

### ప్రహరీ గోడ పిల్లర్లు నిర్మించేందుకు భారీ డ్రిల్ మిషన్ తో పనులు ప్రారంభం

**వేములవాడ టౌన్, ప్రభాతవార్త:** రాజన్న ఆలయాన్ని అభివృద్ధి చేసేందుకు ప్రభుత్వం వేగంగా అడుగులు వేస్తుంది. గత కొంతకాలంగా ప్రధాన ఆలయం చుట్టూ ఉన్న ప్రహరి గోడతోపాటు ఆలయ కార్య నిర్వహణ అధికారి కార్యాలయము అలాగే నివేదన తయారీ భవనం, అభిషేక పూజ భవనం తదితర నిర్మాణాలను కూల్చివేసిన అధికారులు దక్షిణం వైపు ప్రహరీ గోడను నిర్మించేందుకు శనివారం పనులు ప్రారంభించారు. వేములవాడ రాజన్న ఆలయ దక్షిణ భాగంలో రోడ్డుపై చెన్నై నుండి తెప్పించిన భారీ డ్రిల్ మిషన్ తో అధికారులు పనులు ప్రారంభించారు. దక్షిణ భాగంలో లోతుగా పిల్లర్లు వేసేందుకు ఈ డ్రిల్ మిషన్ తో గుంతలు తీస్తున్నారు. భారీ మిషన్ తో పనులు జరుగుతుండగా ఆ వైపు ఎలాంటి అంతరాయం ఉండకుండా పోలీసులు బారికెట్లు ఏర్పాటు చేసి బందోబస్తు నిర్వహిస్తున్నారు.



# కార్మికుల హక్కులపై ఉక్కు పాదం: టిఎన్‌టియుసి

గోదావరిఖని, ప్రభాతవార్త:

కేంద్రం కొత్త 4 లేబర్ కోడ్ల అమలును టిఎన్టియుసి తీవ్రంగా వ్యతిరేకిస్తోంది. దాదాపు 50 కోట్ల కార్మిక కుటుంబాల హక్కులు చిల్లరగాఉండే ఈ చట్టాలు కేంద్రం గ్రీన్ సిగ్నల్ ఇచ్చిన విషయం ప్రతికూలంగా మారిపోవలసిందని కార్మిక నేతలు ఎద్దేవా చేస్తున్నారు. టిఎన్టియుసి సింగరేణి కాలరీస్ లేబర్ యూనియన్ వర్కింగ్ ప్రెసిడెంట్ నిమ్మకాయల ఏడుకొండలు ఈ లేబర్ కోడ్లను భారత కార్మిక వర్గ చరిత్రలో బ్లాక్ ఫ్రైడేగా, పారిశ్రామిక, కార్పొరేట్ వర్గాల దృష్టిలో గుడ్ ఫ్రైడేగా పేర్కొన్నారు. ప్రస్తుతం ఉన్న 29 కార్మిక చట్టాల ద్వారా కల్పించబడుతున్న కనీస హక్కులను కూడా ఈ కొత్త కోడ్లు భంగం చేయడంతో కార్మికులకు భారీ నష్టమవుతుందని వారు ఆందోళన వ్యక్తం చేశారు. ఇకటివైపు, టిఎన్టియుసి ఆధ్వర్యంలో సింగరేణి భూమి బొగ్గు గనులపై ఈ కొత్త కోడ్ల వ్యతిరేకంగా పెద్ద స్థాయి దీక్షలు, నిరసనలు చేపట్టబోతున్నట్లు ఆనుకుని ఉంటుంది. దీక్షల



తర్వాత ముసుక్కి కాని నిరసన కార్యక్రమాలు, సమ్మేళనాలు, బంద్ పంటీలు చేపట్టి, కేంద్ర ప్రభుత్వాన్ని మళ్లీ గట్టిగా ఒత్తిడికి తెచ్చే ప్రణాళికలో ఉన్నారు. కార్మికుల హక్కులు కాపాడుకోవడం కోసం ఐక్యంగా సమరశీల సమ్మేళనాలతో పోరాటం కొనసాగిస్తామని టిఎన్టియుసి నాయకులు తెలిపారు.

# ఆన్ లైన్ సదుపాయాలను ఉపయోగించుకోవాలి

## అడిషనల్ కలెక్టర్ అరుణశ్రీ

గోదావరిఖని ,ప్రభాతవార్త:



మున్సిపల్ సేవలకు సంబందించి తమ సమస్యలు పరిష్కరించుకోవడానికి నగర ప్రజలు కాల్ సెంటర్ , ఆన్ లైన్ సదుపాయాలను ఉపయోగించు కోవాలని అదనపు కలెక్టర్ ( స్థానిక సంస్థలు ) , రామగుండం నగర పాలక సంస్థ కమిషనర్ జె. అరుణ శ్రీ ఒక ప్రకటనలో తెలిపారు. పారిశ్నుద్ధ్య , రోడ్లు , కాలువల సమస్యలు , నీటి సరఫరా , వీధి దీపాలు వెలగకపోవడం , తదితర అన్ని మున్సిపల్ సేవలకు సంబందించి ప్రజలు కార్యాలయానికి వచ్చి ధరఖాస్తు సమర్పించవలసిన అవసరం లేకుండా కాల్ సెంటర్ , ఆన్ లైన్ లో తమ ఫిర్యాదులను నమోదు చేయడంతో పాటు పరిష్కార స్థితిని కూడా తెలుసుకునే సౌలభ్యం ఉందని అన్నారు. స్మార్ట్ ఫోన్ ఉన్న వారు ప్లే స్టోర్ నుండి రామగుండం మున్సిపల్ కార్పొరేషన్"సిటిజెన్ బడ్డీ యాప్" డౌన్ లోడ్ చేసుకొని అందులో ఫిర్యాదు నమోదు చేయవచ్చని అలాగే వెబ్ సైట్‌లోని గ్రీవెన్స్ పేజీ లో కూడా తమ ఫిర్యాదు నమోదు చేసుకోవచ్చని తెలిపారు. టోల్ ఫ్రీ ఫోన్ నెంబర్ 14420 కు ఫోన్ చేయడం ద్వారా కూడా ఫిర్యాదు నమోదు చేసుకునే సౌలభ్యం ఉన్నదని, అంతేకాకుండా రామగుండం నగర పాలక సంస్థ కార్యాలయం లోని కాల్ సెంటర్ కు నేరుగా టోల్ ఫ్రీ నెంబర్ 18004257062, 1800 4258 927 లకు లేదా ఫోన్ నెం . 960 3666444 , 9392483959 ( కంట్రోల్ రూమ్ ) లకు కు ఫోన్ చేస్తే ఫిర్యాదు స్వీకరించి నమోదు చేసుకోవడం జరుగుతుందని తెలిపారు. కావున ప్రజలు ఈ అవకాశాలను సద్వినియోగం చేసుకొని మెరుగైన మున్సిపల్ సేవలను పొందాలని అమె కోరారు.

# పోరాట యోధురాలు ప్రమీలాదేవి

## ఖనిలో ఘనంగా వర్ధంతి

గోదావరిఖని ,ప్రభాతవార్త:

భారత జాతీయ మహిళా సమాఖ్య (ఎన్ఎఫ్ఐడబ్ల్యూకు) రాష్ట్ర నాయకురాలు, సిపిఐ సీనియర్ నేత, అమరజీవి కామ్రేడ్ ఏ. ప్రమీలాదేవి మూడో వర్ధంతి ఖనిలో ఆదివారం ఘనంగా నిర్వహించారు. మహిళల హక్కుల కోసం జీవితాంతం పోరాడిన ప్రమీలాదేవిని స్మరించుకుంటూ స్థానిక అశోక్‌నగర్‌లోని సిపిఐ కార్యాలయ ప్రాంగణంలో వర్ధంతి సభను ఏళ్ళ తరబడి నిండుకున్న భావోద్వేగాలతో నిర్వహించారు. ఘన నివాళులతో కార్యక్రమంఅశోక్‌నగర్ సిపిఐ కార్యాలయం వద్ద ఏర్పాటు చేసిన వర్ధంతి సభకు సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు కామ్రేడ్ గోషిక మోహన్, నగర కార్యదర్శి కామ్రేడ్ కె. కనకరాజ్ ప్రధాన అతిథులుగా హాజరయ్యారు. సభ ప్రారంభంలో వారు ప్రమీలాదేవి చిత్రపటానికి పూలమాలలు వేసి, పూలార్చన చేసి, రెండు నిమిషాలు నిలబడి మోనప్రార్థన చేశారు. మహిళా ఉద్యమాలకు ప్రమీలాదేవి త్యాగంఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ మహిళల అభ్యున్నతి కోసం, వారి మీద జరుగుతున్న అణచివేతలను ఎదురించేందుకు ప్రమీలాదేవి నిరంతర పోరాటం సాగించిన యోధురాలని పొగిడారు. సారా వ్యతిరేక ఉద్యమంలో పారిశ్రామిక ప్రాంతాల్లో ఆమె పోషించిన పాత్రను ప్రత్యేకంగా ప్రస్తావిస్తూ, కార్మిక మహిళల సమస్యలను రాష్ట్ర స్థాయికి తీసుకెళ్లిన నేతగా కీర్తించారు. పార్టీ బలోపేతం, కార్యాలయానికి ఆమె పేరురాష్ట్ర మహిళా సమాఖ్య మహాసభలను నిర్వహించడంలో ముందు వరుసలో నడిచి నాయకత్వం వహించిన అమరవీరురాలు ప్రమీలాదేవి లేని లోటు భర్తీ చేయలేనిదని నేతలు



పేర్కొన్నారు. స్థానిక అశోక్‌నగర్‌లోని సిపిఐ కార్యాలయానికి ప్రమీలాదేవి పేరు పెట్టాలని సమావేశంలో ఏకగ్రీవంగా నిర్ణయం తీసుకున్నారు. డిసెంబర్ 26 ఉత్సవాలకు పిలుపుడిసెంబర్ 26న ఖమ్మంలో జరగనున్న సిపిఐ వందేళ్ల ముగింపు ఉత్సవాలను విజయవంతం చేయాలని నాయకులు పిలుపునిచ్చారు. ఆ సందర్భంగా అశోక్‌నగర్ పరిసరాల్లో ఇంటింటికీ తిరిగి పార్టీ, మహిళా సమాఖ్యలను బలోపేతం చేయడానికి ప్రతీ కార్యకర్త ముందంజలో ఉండాలని పిలుపునిచ్చారు. నేతల హాజరు, సంఘీభావం మహిళా సమాఖ్య నాయకురాలు తిరుమల అధ్యక్షతన జరిగిన ఈ వర్ధంతి సభలో సిపిఐ ప్రజా సంఘాల నాయకులు కామ్రేడ్ తాళ్లపల్లి మల్లయ్య, కామ్రేడ్ శనిగరపు చంద్రశేఖర్, మడికొండ ఓదెమ్మ, శనిగరపు రాజ్‌కుమార్, అసల రమ, వై. లెనిన్, జైపాల్ రెడ్డి, రాజమ్మ, బీ. పాషా, తాళ్లపల్లి సుగుణ, గాజుల శంకరమ్మ, జంగా లక్ష్మి, శ్రీలత, గడ్డం లక్ష్మి మ్మ, కాసర్ల భారతి, రజిత తదితరులు పాల్గొన్నారు. వర్ధంతి సభ అంతటా ప్రమీలాదేవి పోరాట స్ఫూర్తిని స్మరించుకుంటూ నినాదాలు, సంఘీభావ తీర్మానాలతో కార్యక్రమం కొనసాగింది.

# శ్రీ సూర్య ధన్వంతరి దేవాలయములో ప్రత్యేక పల్లకి సేవ

జగిత్యాల అర్బన్ ప్రభాతవార్త

బానువాసరే మార్గశిర మాసం శుక్ల పక్షం తదియ పర్వదినం సందర్భంగా శ్రీ సూర్య ధన్వంతరి దేవాలయములో ప్రత్యేక పల్లకి సేవ. సూర్య భగవానుని విశిష్టత :ఆదివారం సూర్య భగవానుని ప్రత్యేక దినంఆదివారం హిందూ సాంప్రదాయంలో సూర్య భగవానుని (సూర్యుని)కి అంకితమైన పవిత్రమైన రోజు ఆదివారం సూర్యదేవుని ఆరాధించడం వల్ల ఆరోగ్యము, ఆయుష్మానుభవం, విజయం, ధనం, మరియు ప్రసిద్ధి లభిస్తాయని విశ్వాసం ఉంది. అష్టమిపర్వదినం పురస్కరించుకొని శ్రీ సూర్య ధన్వంతరి దేవాలయములో శ్రీ సూర్య భగ వానుకి, ప్రత్యేక పూజల అనంతరం ప్రత్యేక పల్లకి సేవ నిర్వహించడం జరిగినది. యిట్టి కార్యక్రమములో ఫౌండర్ ఛైర్మెన్ డాక్టర్ వడ్ల గట్ట రాజన్న, వోడ్నాల శ్రీనివాస్, ఎల్ల మెల్లి సత్యనారాయణ, బాలే వెంకటేశ్వర్లు, మదన్, మురళి లక్షి మ్మ, నారయణ, రాజశేఖర్ సౌజన్య, గట్ల రాం ప్రసాద్, అర్చకులు నరేష్ తదితరులు పాల్గొన్నారు.



# నేరాలు-దారుణాలు

## దొంగతనం కేసులో నిందితుడి అరెస్ట్

పెద్దపల్లి జిల్లా బ్యూరో (గోదావరిఖని క్రైం), ప్రభాతవార్త:



గోదావరిఖని వన్‌టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలోని మార్కండేయ కాలనీలో 17.11.2025న అర్ధరాత్రి జరిగిన బైకు దొంగతనం కేసులో నిందితున్ని అరెస్ట్ చేసినట్లు ఎస్ఐ కె.రమేష్ తెలిపారు. గోదావరిఖని వన్‌టౌన్ పోలీస్ స్టేషన్‌లో ఆదివారం విలేకరుల సమావేశం ఏర్పాటు చేసి అరెస్ట్ వివరాలను వెల్లడిరచారు. బైక్ దొంగతనానికి పాల్పడిన అమర్వాది మందమర్రికి చెందిన నిందితుడు చెరుకుల సాయిచరణ్‌ను అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించినట్లు తెలిపారు. అతని వద్ద నుంచి దొంగిలించబడిన రాయల్ ఎన్ఫీల్డ్ బైక్‌ను స్వాధీనం చేసుకున్నామని తెలిపారు.

## ప్రైవేటు ఆసుపత్రిపై కేసు నమోదు

### ఎస్ ఐ కిరణ్ కుమార్

మెట్ పల్లి టౌన్,ప్రభాతవార్త:

మల్లాపూర్ మండలంలోని చిట్టాపూర్ గ్రామానికి చెందిన పోతుగంటి శేఖర్(46)అనే వ్యక్తి అనారోగ్యంతో బాధపడుతూ.. మెటుపల్లి పట్టణంలోని ఆరోగ్య ఆసుపత్రిలో చేరి..మరో ఆసుపత్రికి తరలిస్తుండగా మృతి చెందిన ఘటనలో మృతుని భార్య లావణ్య పిర్యాదు మేరకు ఆసుపత్రి పై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ ఐ కిరణ్ కుమార్ ఆదివారం తెలిపారు. వివరాల్లోకి వెళితే.. ఎస్ ఐ కథనం ప్రకారం.. శేఖర్ కు ఆరోగ్యం బాగా లేకపోవడంతో చికిత్స నిమిత్తం మెట్పల్లిలోని ఆరోగ్య హాస్పిటల్ లో శనివారం ఉదయం చేరగా..రాత్రి 9 గంటల వరకు చికిత్స చేసి..శేఖర్ పరిస్థితి విషమంగా ఉందని శ్రీ ఆరోగ్య హాస్పిటల్ డాక్టర్ నిజామాబాద్ హాస్పిటల్ కి తీసుకెళ్లండి అని తెలుపగా మెరుగైన చికిత్స నిమిత్తం నిజామాబాదుకు తీసుకు వెళ్తుండగా మార్గ మధ్యలో ఆర్మూర్ వద్దకు వెళ్లేసరికి శేఖర్ మృతి చెందాడు.కాగా మృతుని భార్య లావణ్య తన భర్త మృతిపై ఆసుపత్రి పై అనుమానం కలదని దరఖాస్తు ఇవ్వగా కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించినట్లు ఎస్ ఐ పేర్కొన్నారు.

## కమలాపూర్‌లో ఉచిత వైద్య శిబిరానికి విశేష స్పందన

కమలాపూర్, ప్రభాత వార్త:



కమలాపూర్ మండల కేంద్రంలోని రామాలయం వద్ద శ్రీ వినాయక ఫిజియోథెరపీ క్లినిక్, అరుషి హాస్పటల్ ఆధ్వర్యంలో ఉచిత ఫిజియోథెరపీ క్యాంపు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ ఝాన్సీ రాణి రవీందర్ హాజరై మాట్లాడుతూ వైద్య వృత్తిలో ఉంటూ ప్రజలకు సేవ చేయాలనే సంకల్పంతో ఉచిత ఫిజియోథెరపీ క్యాంపులను ఏర్పాటు చేయడం గొప్ప విషయం అని, ఇలాంటి క్యాంపులను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. ఈ క్యాంపులో డాక్టర్ గుండు సాయి దీప్తి, రాకేష్ లు పేషెంట్లకు ఫిజియోథెరపీ సేవలను అందించారు. ఉచితంగా ఎలక్ట్రోథెరపీ, ఇతర ఫిజియోథెరపీ పరీక్షలను నిర్వహించారు. క్యాంపుకు విశేష స్పందన లభించగా, అతిథులను గుండు సాయి దీప్తి రాకేష్ దంపతులు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ యాకూబ్ పాషా, ఎంజెపి బాలుర గురుకుల విద్యాలయం ప్రిన్సిపాల్ రవీందర్, మాజీ ఎంపిటిసి వెంకటేశ్వర్లు, మెండు రమేష్, బాలసాని రమేష్, వైద్యులు ప్రత్యూష, అంజలి, హరీష్, నీతా, ఆరుషి ఆస్పటల్ వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

# కోరుట్ల వార్త

## కాంగ్రెస్ పార్టీ కార్యాలయం ప్రారంభం

కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ జువ్వాడి నర్సింగరావు

ప్రభుత్వ విప్ వేములవాడ నియోజకవర్గ

శాసనసభ్యులు ఆది శ్రీనివాస్



**కోరుట్ల, ప్రభాతవార్త :** కోరుట్ల పట్టణ 9వ వార్డులో కాంగ్రెస్ పార్టీ 9వ వార్డు ఇంచార్జ్ ఎడ్ల రమేష్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ కార్యాలయాన్ని వేములవాడ శాసనసభ్యులు ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్, కోరుట్ల నియోజక వర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ జువ్వాడి నర్సింగరావు లు కార్యాలయాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అమలు చేస్తున్న పథకాలను ప్రజల్లోకి తీసుకువెళ్లాలన్నారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థుల గెలుపు కోసం ప్రతి ఒక్కరు పని చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కోరుట్ల కోరుట్ల పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తిరుమల గంగాధర్, మార్కెట్ కమిటీ చైర్మన్ పన్నాల అంజిరెడ్డి, 9వ వార్డు కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ ఎడ్ల రమేష్, కాంగ్రెస్ పార్టీ వివిధ హోదాల నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

## ఘనంగా ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ జన్మదిన వేడుకలు

చొప్పదండి ప్రభాతవార్త,



చొప్పదండిపట్టణ కేంద్రంలో స్వేరోస్ నెట్వర్క్ ఫౌండర్ డాక్టర్ ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా కేక్ కట్ చేసి స్వీట్లను పంపిణీ చేశారు. స్వేరోస్ అందరూ ఇ రోజును ప్రతిజ్ఞ దివాస్ గా పిలుచుకుంటారు ఈ కార్యక్రమంలో ఫిట్ ఇండియా ఫౌండేషన్ రాష్ట్ర కార్యదర్శి కళ్లేపల్లి అరవింద్, ఏ వై ఎస్ పట్టణ ఉపాధ్యక్షులు కనకం శ్రీనివాస్, మాచర్ల రోహిత్, కళ్లేపల్లి రిషి, ఆది, శ్రీనివాస్ పట్టణ ప్రజలు తదితరులు పాల్గొన్నారు

## సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల పంపిణీ

చొప్పదండి ప్రభాతవార్త,



మండలంలోని మంగళపెల్లి గ్రామంలో కర్షక సొసైటీ చైర్మన్ ఏవన్ రెడ్డి ఆధ్వర్యంలో సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు పంపిణీ చేశారు.. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు నిరుపేదలకు కల్ప తరువుగా నిలుస్తున్నాయని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు, మాజీ సర్పంచ్ వెల్మ తిరుపతిరెడ్డి,, కాంగ్రెస్ యువ నాయ కుడు వెల్మ బాలకృష్ణారెడ్డి మాజీ వార్డ్ మెంబర్ బడుగులత, పలువురు గ్రామస్తులు పాల్గొన్నారు

## ఆర్.ఎస్. ప్రవీణ్ కుమార్ జన్మదిన వేడుకలు

భీమారం, ప్రభాతవార్త:



భీమారం మండలం వెంకట్రావుపేట గ్రామంలో తెలంగాణ రాష్ట్ర మాజీ అదనపు డీజీపీ డాక్టర్ ఆర్.ఎస్. ప్రవీణ్ కుమార్ జన్మదిన వేడుకలను గ్రామస్థులు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి ఆయన సేవలను స్మరించుకున్నారు. అంబేద్కర్ సంఘం జిల్లా కన్వీనర్ బంగారు దీపక్ మాట్లాడుతూ తన సేవా జీవితమంతా పేద, బలహీన వర్గాలకు అండగా నిలిచి, లక్షలాది పేద కుటుంబాలకు గురుకుల విద్య ద్వారా నాణ్యమైన అక్షరజ్ఞానాన్ని అందించిన వ్యక్తి ఆర్.ఎస్. ప్రవీణ్ కుమార్ అన్నారు. ఎన్నో ఏళ్లుగా ఎవ్వరూ చేయలేని విధంగా గురుకుల విద్యా వ్యవస్థను బలోపేతం చేసి, పేద పిల్లల అభ్యున్నతికి బంగారు బాట వేశారు. అలాంటి మహనీయుడి జన్మదినాన్ని మా గ్రామంలో జరుపుకోవడం మా భాగ్యం," అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ గ్రామ శాఖ ప్రధాన కార్యదర్శి కట్ట శేఖర్, మల్లారెడ్డి, గుడిసెల రాజు, ముదిగొండ మహేష్, కానుగంటి రాజన్న, కర్రి లక్ష్మణ్, వెంకటేష్, సుధవేణి, చిన్నగంగారాం, పిడుగు రాజిరెడ్డి, దేవుడు మల్లయ్య, ఉదయ్ తదితరులు పాల్గొన్నారు

## నూతన వధూవరులను ఆశీర్వదించిన ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్

కోరుట్ల రూరల్, ప్రభాతవార్త :





కోరుట్ల సాక్షి ఆర్సి రిపోర్టర్ ముక్కెర చంద్రశేఖర్ లత దంపతుల కుమారుడు హేమంత్ శ్రీవేద వివాహ వేడుకలు కోరుట్ల మండలం అయిలాపూర్ గ్రామంలోని ముదిరాజ్ ఫంక్షన్ హాల్లో జరగగా, ఈ వేడుకల్లో ఈ వేడుకల్లోప్రభుత్వ విప్ వేములవాడ నియోజకవర్గ శాసనసభ్యులు ఆది శ్రీనివాస్, కోరుట్ల నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ జువ్వాడి నర్సింగ రావు లు పాల్గొని ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో రుద్రంగి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ చేలుకల తిరుపతి, జిల్లా కిసాన్ కాంగ్రెస్ సెల్ ఉపాధ్యక్షులు శశిధర్ రెడ్డి, నాయకులు నగునూరి గంగాధర్, కాంగ్రెస్ పార్టీ వివిధ హోదాల నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

## 28 వసంతాలకు పూర్వ విద్యార్థుల కలయిక

**మల్యాల, ప్రభాతవార్త** మల్యాల మండల కేంద్రంలోని జెడ్పి హైస్కూల్లో 199697 విద్యా సంవత్సరం 10వ తరగతి పూర్వ విద్యార్థులు ఆదివారం స్థానిక కేఎన్జీ ఫంక్షన్ హాల్ లో ఒకే చోట కలిసి ఆత్మీయ సమ్మేళనాన్ని ఘనంగా నిర్వహించుకున్నారు, ఈ సందర్భంగా 28 ఏళ్లుగా వివిధ రంగాలలో స్థిరపడి మళ్లీ ఒకే వేదికపై అప్పటి విద్యార్థులంతా ఒకే చోట కలుసుకోవడం, విద్యార్థి దశలో తమ తీపి జ్ఞాపకాలను గుర్తుచేసుకొని ఆత్మీయ సమ్మేళనాన్ని సంబరంగా నిర్వహించుకున్నారు,



## నిరాశ్రయులైన వృద్ధురాలి అంత్యక్రియలకు ఆర్థిక సహాయం

కోరుట్ల,టౌన్, ప్రభాతవార్త



నిరాశ్రయురాలైన వృద్ధురాలి అంత్యక్రియలకు కోరుట్ల లయన్స్ క్లబ్ ఆర్థిక సహాయం అందించి ఔదార్యాన్ని చాటుకున్నారు. వివరాల్లోకి వెళితే కోరుట్ల పట్టణానికి చెందిన ఆడెపు భూదేవి అనే వృద్ధురాలు కన్నుమూస్నిది. కోరుట్ల లయన్స్ క్లబ్ సభ్యులు స్పందించి అంత్యక్రియలకు ఆర్థిక సహాయం అందించి తమ ఓదార్యాన్ని చాటుకున్నారు. ఈ కార్యక్రమంలో కోరుట్ల లయన్స్ క్లబ్ అధ్యక్షులు కొమ్ముల జీవన్ రెడ్డి, లయన్ గుంటుక చంద్ర ప్రకాశ్, కోశాధికారి నల్ల గంగాధర్, మాజీ కౌన్సిలర్ పుప్పాల ప్రభాకర్, అల్లాడి ప్రవీణ్, ఉషాకిరణ్, వనపర్తి చంద్రం, నరేంద్రా, భూషణ్, పిడుగు గుణాకర్ రెడ్డి, బైరి విజయ్ కుమార్, చౌకి రమేష్, బెజ్జంకి శ్రీనివాస రావు,మంచాల జగన్, కుందారపు మహేంధర్, స్వరాజ్, గంగుల రాజశేఖర్, కె.రాజేంద్రప్రసాద్, గౌరిప్రసాద్!! తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా సత్యసాయి శతజయంతి ఉత్సవాలు

మేడిపల్లి, ప్రభాతవార్త :



మండలంలోని కొండాపూర్ గ్రామంలో ఆదివారం రోజు సత్యసాయిబాబా శతజయంతి ఉత్సవాన్నీ ఘనంగా నిర్వహించారు. ముందుగా స్వామి వారి జెండా ఆవిష్కరించి, ప్రత్యేక పూజలు నిర్వహించారు. యువకులకు పెన్నులు, పిల్లలకు మిఠాయిలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో భక్తులు, యువకులు పాల్గొన్నారు.

## వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని సందర్శించిన డిఆర్డిఓ రఘువరన్



**భీమారం, ప్రభాతవార్త :** మండలంలోని మన్నెగూడెం లో ఆదివారం సెర్ప్ వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని డి ఆర్ డి ఓ రఘువరన్ సందర్శించి మార్కెటింగ్ పుస్తకాలు, టాబ్ డేటా ఎంట్రీ , ఫార్మర్ పేమెంట్ వివరాలు తనిఖీ చేశారు. కొనుగోలు వేగం పెంచి తొందరగా పూర్తి చేయాలని కమిటి సభ్యులకు సూచించారు. ఈ కార్యక్రమంలో ఏపీఎం, ఏఆర్ శంకర్ , సీసీలు రత్నాకర్ , శ్రీనివాస్ , విద్యాసాగర్, విఓఏ కమిటీ సభ్యులు, రైతులు పాల్గొన్నారు.

# మహిళలను ఉన్నత స్థానంలో నిలుపుతాం

**మహిళలంతా ఐక్యంగా ఉండాలని సందేశంతో చీరల పంపిణీ**

**మహిళా సంఘాల భవనాలకు నిధులు మంజూరు చేస్తాం**

**రాష్ట్ర రవాణా బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్**

చిగురుమామిడి, ప్రభాత వార్త:

మహిళలకు ఆర్థిక చేయూతనిస్తూ వారిని ఉన్నత స్థానంలో నిలుపుతామని రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. చిగురుమామిడి మండల కేంద్రంలోని మహాలక్ష్మి ఫంక్షన్ హాల్ లో "ఇందిరా మహిళా శక్తి చీరల పంపిణీ" కార్యక్రమంలో రాష్ట్ర రవాణ, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ పాల్గొన్నారు. జిల్లా కలెక్టర్ పమేలా సత్పతితో కలిసి మహిళలకు చీరలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ మహిళా సంఘాలు నిర్ణయించిన మోడల్ చీరలను పంపిణీకి ఎంపిక చేశామని తెలిపారు. గ్రామ, మండల సమాఖ్య బాధ్యులు చీరల పంపిణీ బాధ్యతను తీసుకొని ప్రతి మహిళకూ చీరలు అందేలా చూడాలని అన్నారు. మహిళలు ఐక్యంగా ఉండాలనే సందేశంతో చీరలు పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు. మహిళలకు ఎటువంటి సమస్యలున్నా పరిష్కరించేందుకు ప్రభుత్వం సానుకూలంగా ఉందని అన్నారు. మహిళలు ఆర్థిక అభివృద్ధి సాధించాలనే ఉద్దేశంతో వడ్డీ లేని రుణాలకు సంబంధించిన వడ్డీని బ్యాంకులకు ప్రభుత్వం చెల్లించిందని తెలిపారు. రైస్ మిల్లులు, సోలార్ ప్లాంట్లు, క్యాంటీన్లు, పెట్రోల్ బంకుల ఏర్పాటు, బస్సుల కొనుగోలు వంటి వ్యాపారంలో మహిళా సంఘాలకు ప్రభుత్వం తోడ్పాటునిస్తూ వారిని ఆర్థికంగా అభివృద్ధి చెందేలా చూస్తోందని అన్నారు. ఆడబిడ్డల ఆశీర్వాదం అన్ని దేవుళ్ళ కంటే ఉన్నతమైందని తెలిపారు. మహిళలు తమ ప్రభుత్వాన్ని



ఆశీర్వదించాలని కోరారు. ఇంటింటి సర్వే చేసిన సమయంలో ఆర్థికంగా అభివృద్ధి చెందిన కుటుంబాల్లో ఎక్కువ మంది చదువుకున్న వారేనని సర్వేలో తేలిందని తెలిపారు. అందువల్ల మహిళలు తమ పిల్లల చదువు పట్ల ఎక్కువ శ్రద్ధ చూపాలని అన్నారు. ఇప్పటికే నియోజకవర్గానికి 3500 ఇండ్లను మంజూరు చేశామని, మరో సంవత్సరం మరో దఫా ఇండ్ల మంజూరు కార్యక్రమం ఉంటుందని తెలిపారు. మహిళా సంఘాల భవనాల నిర్మాణానికి త్వరలోనే నిధులు కేటాయిస్తామని వెల్లడించారు. అనంతరం కళ్యాణ లక్ష్మి ,షాదీ ముబారక్ చెక్కులను అందజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి, అడిషనల్ కలెక్టర్ అశ్విని తానాజీ వాకడే, ఆర్డిఓ మహేశ్వర్, డి ఆర్ డి ఓ శ్రీధర్, మార్కెట్ కమిటీ చైర్మన్ తిరుపతిరెడ్డి, తహసీల్దార్ రమేష్, ఎంపీడీఓ విజయ్ కుమార్, మండల సమాఖ్య అధ్యక్షురాలు గందె రజిత, వివిధ గ్రామాల మహిళా సంఘాల ప్రతినిధులు, మహిళ లు తదితరులు పాల్గొన్నారు.

## ముంజంపల్లిలో ఉచిత వైద్యశిబిరం

మానకొండూర్: ప్రభాతవార్త:



మండలంలోని ముంజంపల్లి గ్రామ పంచాయతీలో ఆదివారం నిర్వహించిన ఉచిత వైద్య శిబిరం విజయవంతం అయింది.కరీంనగర్ మెడికవర్ ఆసుపత్రి,శరత్ మాక్స్ విజన్ కంటి ఆసుపత్రి సౌజన్యంతో ముంజంపల్లి గ్రామ ఏబివిపి నాయకుడు కొత్తకొండ వెంకటసాయి ఆధ్వర్యంలో గ్రామస్తుల కోసం ఉచిత వైద్య శిబిరం ఏర్పాటు చేయగా,గ్రామస్తుల నుండి విశేష స్పందన లభించింది.వైద్య శిబిరాన్ని బిజెపి జిల్లా ఉపాధ్యక్షుడు గుర్రాల వెంకట్ రెడ్డి,బిజెపి మండల అధ్యక్షుడు కంది రాజిరెడ్డి,బిజెపి నాయకులు ప్రారంభించారు.సుమారు 300 మందికి ఉచితంగా గుండె పరీక్షలు (టు డికో )నిర్వహించారు.బిపితో పాటు రక్త పరీక్షలు.ఉచిత కంటి పరీక్షలు నిర్వహించారు.పరీక్షల అనంతరం ఉచితంగా మందులను అందజేశారు.వైద్య శిబిరంలో డాక్టర్ నాగరాజు,డాక్టర్ ప్రకాష్,డాక్టర్ ప్రవీణ్,సెంటర్ హెడ్ జి.కిరణ్,మనోజ్,శ్రీకాంత్, పి.కార్తీక్,టి.అజయ్,పి.శ్రీనివాస్,అనిల్ పాల్గొన్నారు.

## మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్‌ని కలిసిన టిఎన్జీఓ నాయకులు

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:

జగిత్యాల జిల్లా కలెక్టరేట్ కార్యాలయం లో రాష్ట్ర ఎస్సి, ఎస్టి వికలాంగుల సంక్షేమ శాఖ మంత్రివర్యులు అడ్లూరి లక్ష్మణ్ కుమార్ ని టిఎన్జీఓ జిల్లా అధ్యక్షులు మిర్యాల నాగేందర్ రెడ్డి ఆధ్వర్యంలో ఉద్యోగులు మర్యాదపూర్వకంగా కలిసి పెండింగ్ డి ఎ లు, ఉద్యోగుల పెన్షనర్ల పెండింగ్ బిల్లుల మంజూరు, ఎంప్లాయిస్ హెల్త్ స్కీం అమలు, సి పి ఎస్ రద్దు, నూతన పి ఆర్ సి అమలు వంటి వివిధ పెండింగ్ సమస్యల పై ప్రభుత్వంతో చర్చించి మంజూరు చేసేలా కృషి చేయాలనీ కోరారు. మంత్రి వర్యులు అడ్లూరి లక్ష్మణ్ కుమార్ మాట్లాడుతూ తప్పకుండా ఉద్యోగుల సమస్యలు ప్రభుత్వం ద్వారా పరిష్కరించటం కోసం కృషి చేస్తానని అన్నారు. ఈ కార్యక్రమం లో టిఎన్జీఓ జిల్లా నాయకులు సుగుణాకర్, భువనేశ్వర్, కొండయ్య, ఉద్యోగులు పాల్గొన్నారు.

# రాజ్యాంగ నిర్మాణంలో అంబేద్కర్ పాత్ర మరువలేనిది

**మాజీ మార్కెట్ చైర్మన్ కాంపెల్లి హనుమండ్లు**

గొల్లపల్లి, ప్రభాతవార్త :



రాజ్యాంగ నిర్మాణంలో డా.బి ఆర్ అంబేద్కర్ పాత్ర మరువలేనిదని మాజీ మార్కెట్ చైర్మన్ కాంపల్లి హనుమండ్లు అన్నారు. మాజీ వైస్ ఎంపీపీ ఆవుల సత్యం ఆధ్వర్యంలో మండల కేంద్రం లో నిర్వహిస్తున్న ఆదివారం అంబేద్కర్ నామస్మరణ కార్యక్రమంలో భాగంగా ముఖ్యఅతిథిగా హనుమాన్లు విచ్చేశారు. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించారు.రాజ్యాంగ పీఠికను హాజరైన సభ్యులచే చదివి సామాజిక సేవకులు చౌటపల్లి తిరుపతి ప్రతిజ్ఞ చేయించారు. అనంతరం హనుమండ్లు మాట్లాడుతూ భారత దేశానికి రాజ్యాంగము ఆమోదం ద్వారా దేశ ప్రజలకు రాజకీయ, పరిపాలన వరంగా అనేక హక్కులు కల్పించబడ్డాయని, స్వాతంత్ర్యానికి పూర్వం దేశ ప్రజలకు వలస పాలకుల, రాజరికపు పాలకుల పాలనలో కేవలం పాలకులు చెప్పిందే అమలు అయ్యేదని భారత రాజ్యాంగము ఆమోదం ద్వారా దేశ కోట్లాది మంది ప్రజలకు విద్య, వైద్య సదుపాయాలు హక్కుగా పొందే అవకాశంతో పాటు అనేక పరిపాలన, రాజకీయ, సామాజిక, ఆర్థిక హక్కులు ప్రజలకు భారత రాజ్యాంగము ఆమోదం ద్వారా రాజ్యాంగ నిర్మాతలు దేశ ప్రజలకు కల్పించారన్నారు. భారత రాజ్యాంగము నిర్మాణంలో అంబేద్కర్ పాత్ర మరువలేనిదని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ కచ్చు లక్ష్మి ,కొమురయ్య, అంబేద్కర్ సంఘం అధ్యక్షులు చెవులమద్ది సంతోష్,రజక సంఘం అధ్యక్షులు కలకోట సత్యం,అంబేద్కర్ సంఘం పట్టణ అధ్యక్షులు గంగాధర మధుసూదన్, జనుప వెంకటేష్, భోజనపు శ్రీనివాస్,సామల వీర స్వామి,వేల్పుల రాజేష్, ఎరవేణి కన్ను,గడ్డం గంగాధర్, దండ్ల రమేష్, రాజలింగు,నర్సయ్య,అంబేద్కర్ వాదులు తదితరులు పాల్గొన్నారు.

## నేడు చెక్కుల పంపిణీ

మంగపేట నవంబర్23, ప్రభాతవార్త.

మంగపేట మండల కేంద్రం లోని రైతు వేదిక వద్ద సోమవారం మధ్యాహ్నం 2గంటలకు రాష్ట్ర ప్రభుత్వం నుండి ఆడబిడ్డల పెళ్లికి గాను చిరు కనుక గా ఇస్తున్న లక్ష నూట పదహారు రూపాయలు (కళ్యాణలక్ష్మి, షాది ముబారక్ )చెక్కులను లబ్ధిదారులకు ముఖ్య అతిథిగా రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణ అభివృద్ధి స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి అనసూయ సీతక్క విచ్చేసి అందించనున్నారు

# ఆధ్యాత్మికతతోనే ప్రపంచలో శాంతి మానసిక ప్రశాంతత

**ఎమ్మెల్యే సంజయ్ కుమార్**

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:





ఆధ్యాత్మికతతోనే ప్రతి ఒక్కరికి, శాంతి మానసిక ప్రశాంతత లభ్యమవుతుందని జగిత్యాల ఎమ్మెల్యే సంజయ్ కుమార్ పేర్కొన్నారు. జగిత్యాల పట్టణంలో శ్రీ భగవాన్ శ్రీ సత్య సాయి బాబా వారి శత వర్ష వేడుకలు సత్యసాయి మందిరం జగిత్యాల లో పాల్గొని సత్య సాయి బాబా గారికి ప్రత్యేక పూజలు నిర్వహించి అనంతరం సత్య సాయి సేవా సమితి జగిత్యాల ఆధ్వర్యం లో నిరుపేద మహిళలకు కుట్టు మిషన్లు దివ్యాంగులకు ట్రై సైకిల్స్, వీల్ చైర్స్,నిరుపేద విద్యార్థులకు సైకిల్ లను పంపిణీ చేసిన జగిత్యాల శాసనసభ్యులు డాక్టర్ సంజయ్ కుమార్ ఎమ్మెల్యే మాట్లాడుతూ బాబా శత జయంతి వేడుకలలో పాల్గొనడం నా అదృష్టం గా భావిస్తున్నా200 దేశాలలో సత్య సాయి ట్రస్ట్ సేవలు అందిస్తున్నారు.కోట్లాది భక్తులకు ఆరాధ్య దైవం గా సత్య సాయి బాబా ను ప్రార్థిస్తున్నారు.ప్రపంచ వ్యాప్తంగా శత నేడు జయంతి వేడుకలు జరుగుతున్నాయి.గతంలో ఉచిత గుండె శస్త్ర చికిత్సలు సత్య సాయి ట్రస్ట్ లో మాత్రమే నిర్వహించేవారు.రాయలసీమ అంటే నీటి కరువు కు పేరు అని అలాంటి ప్రాంతం లోఇంటింటికి నీరు అందించే కార్యక్రమం సత్య సాయి ట్రస్ట్ చేపట్టి నీటి కరువు లేకుండా చేసింది అన్నారు.జగిత్యాల ప్రభుత్వ ఆసుపత్రిలో పేద ప్రజలకు భోజనం మంచి కార్యక్రమం సత్య సాయి ట్రస్ట్ ద్వారా నిర్వహిస్తున్నారు అనినూతన ఆసుపత్రిలో కూడా సత్య సాయి అన్నదానానికి ప్రత్యేక గది కేటాయించడానికి కృషి చేస్తానని అన్నారు. మానవ సేవే మాధవ సేవ అని,ప్రపంచం లో అశాంతి కుటుంబంలో తగాదాలు ఉన్న పరిస్థితుల్లో ఆధ్యాత్మికత,భక్తి ద్వారానేమానసిక ఉల్లాసం శాంతి కలుగుతాయి అన్నారు.సత్య సాయి ఆశీస్సులు అందరిపై ఉండాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ గోలి శ్రీనివాస్,మాజీ కౌన్సిలర్ బోడ్ల జగదీష్ ,సత్య సాయి సేవా సమితి సభ్యులు సాయిరాం రాజు,భాస్కర్,భూషణం,నాయకులు రవి,తదితరులు పాల్గొన్నారు.

# బిఆర్ఎస్ రాష్ట్ర నేత ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ జన్మదిన వేడుకలు

**జమ్మికుంట/హుజురాబాద్, ప్రభాత వార్త:** కరీంనగర్ జిల్లా హుజురాబాద్ మండలంలోని చెల్పూర్ గ్రామంలో ఆదివారం తెలంగాణ రాష్ట్ర బిఆర్ఎస్ పార్టీ ప్రధాన కార్యదర్శి ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ స్వేరో జన్మదిన వేడుకలను బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకురాలు ఆకినపల్లి శిరీష స్వేరో, ఆకినపల్లి ప్రవీణ్ స్వేరో ల ఆధ్వర్యంలో గ్రామంలోని అంబేద్కర్ విగ్రహం వద్ద పెద్ద కేక్ కట్ చేసి ప్రవీణ్ కుమార్ జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామ పంచాయతీ పారిశుద్ధ్య కార్మికులకు మిఠాయిలు, పండ్లు, వస్త్రదానం చేశారు. ఆకినపల్లి శిరీష మాట్లాడుతూ... రాష్ట్ర పోలీస్ శాఖలో ఉన్నతమైన పదవులు నిర్వహించి ప్రభుత్వ గురుకుల విద్యాలయాల అధిపతిగా ఆయన రాష్ట్రానికి అందించిన సేవలు ఈనాడు లక్షలాది మంది విద్యార్థుల జీవితాల్లో వెలుగులు నింపుతున్నాయని, అలాంటి సామాజిక సేవా తత్పరుడు ప్రవీణ్ కుమార్ నిండు నూరేళ్ళు జీవించాలని ఆ భగవంతున్ని కోరుకుంటున్నట్లు శిరీష అన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు గ్రామస్థులు, పంచాయతీ సిబ్బంది, కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

**-- హుజురాబాద్ లో....**

బిఆర్ఎస్ నాయకులు ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ 58వ జన్మదిన వేడుకలు ఆదివారం హుజురాబాద్ పట్టణంలోని అంబేద్కర్ చౌరస్తా వద్ద స్వేరో ల



ఆధ్వర్యంలో ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి మిఠాయిలు పంచిపెట్టారు. గురుకుల విద్యాలయ సంస్థ చైర్మన్ గా, బడుగు, బలహీన వర్గాల విద్యాభివృద్ధి కోసం ప్రవీణ్ కుమార్ చేసిన సేవలు ఎనలేనివని అన్నారు. ఈ కార్యక్రమంలో స్వేరో నాయకులు ఎర్ర రాజు, మేకల రవీందర్, సందేల వెంకన్న, పరమేష్, వెంకటేశ్వర్లు, అంబాల రజినీకాంత్, చిరుకమారి శ్రీనివాస్, చల్లూరి రాజేందర్, గడిపే రవీందర్, మధుకర్, రాజు తదితరులు పాల్గొన్నారు.

# వైభవంగా అభయాంజనేయ, నాగ దేవతల విగ్రహ ప్రతిష్ఠ

**-- హాజరైన ప్రముఖులు**

**వీణవంక, ప్రభాత వార్త:** వీణవంక మండలం కనపర్తి గ్రామంలో గ్రామస్థుల విరాళాలతో నిర్మించుకున్న అభయాంజనేయ స్వామి ఆలయంలో గత మూడు రోజులుగా ప్రతిష్ఠ మహోత్సవ కార్యక్రమంలో భాగంగా చివరి రోజైన ఆదివారం ప్రముఖ వేద పండితుడు గూడ జగదీశ్వర శర్మతో పూజారులు నిర్వహించిన వేద మంత్రోచ్ఛరణల మధ్య అభయాంజనేయ స్వామి, నాగదేవత విగ్రహాల ప్రతిష్ఠ మహోత్సవం వైభవంగా జరిగింది.





**-- హాజరైన బిజెపి జిల్లా అధ్యక్షుడు...**

జిల్లా బిజెపి అధ్యక్షుడు గంగాడి కృష్ణా రెడ్డితో పాటు మండల అధ్యక్షుడు బత్తిని నరేష్ లతో పాటు ఆదిరెడ్డి, ప్రభాకర్ లు విగ్రహ ప్రతిష్ట లకు హాజరై మొక్కలు చెల్లించుకున్నారు.

**-- హాజరైన ప్రణవ్...**

హుజురాబాద్ కాంగ్రెస్ నియోజకవర్గ ఇంచార్జి వొడితల ప్రణవ్ అభయాంజనేయ స్వామి, నాగదేవతల ప్రతిష్ఠ మహోత్సవంకు హాజరై మొక్కలు చెల్లించుకొన్నారు. ఈ కార్యక్రమంలో ఉత్సవ కమిటి చైర్మన్ చేతి యాదగిరి, మాజీ సర్పంచ్ మహాకళ శ్యామ్ సుందర్ రెడ్డి, రిటైర్డ్ ఆచార్య సుగుణాకర్ రెడ్డి, రిటైర్డ్ చీఫ్ ఇంజనీర్ సాంబశివ రెడ్డి తో ఉత్సవ కమిటీ సభ్యులు, విరాళాల దాతలు, గ్రామస్థులు పాల్గొన్నారు.

# మెకానికుల సమస్యల పరిష్కారం పట్ల కృషి

**జమ్మికుంట/హుజురాబాద్, ప్రభాత వార్త:**



మెకానికుల సమస్యలను ప్రభుత్వ దృష్టికి తీసుకొని వెళ్లి పరిష్కరించడానికి కృషి చేస్తానని హుజురాబాద్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ వొడితల ప్రణవ్ బాబు అన్నారు. ఆదివారం హుజురాబాద్ పట్టణంలో తెలంగాణ రాష్ట్ర ఆల్ టూ వీలర్స్ మెకానిక్స్ వెల్ఫేర్ అసోసియేషన్ మెకానిక్ భవిష్యత్ సన్నాహక సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇందిరమ్మ ఇళ్ల కేటాయింపు విషయంలో మెకానిక్ లకు తగిన ప్రాధాన్యత ఇస్తామని అన్నారు. ఈ సందర్భంగా సభ్యులకు ఐడి కార్డులు, నియామక పత్రాలను అందజేసిన అనంతరం ప్రణవ్ ను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో మెకానిక్ సంఘ కార్యవర్గం, నాయకులు పాల్గొన్నారు.

# ఆర్ఎస్ఎస్ శతాబ్ది ఉత్సవం సందర్భంగా కరపత్రాల పంపిణీ

**మెట్ పల్లి,ప్రభాతవార్త:**



రాష్ట్రీయ స్వయంసేవక సంఘం మెట్పల్లి శివాజీ శాఖ ఆధ్వర్యంలో సంఘ శతాబ్ది ఉత్సవంలో భాగంగా పట్టణంలో ఇంటింటికి తిరుగుతూ ఆదివారం కరపత్రాలు పంపిణీ చేశారు. ఈసందర్భంగా సంఘ కార్యకర్తలు భోగ రాజా గంగారాం,మామిడాల శివాభిషేక్,మ్యాడం గోపి లు మాట్లాడుతూ.. సంఘం గత 100 సంవత్సరాలు చేపట్టిన కార్యక్రమాలను,సంఘం స్థాపించిన డాక్టర్ జి,కేశవ్ బలిరాం హెడ్గేవార్ కే గురించి వివరించి కార్యకర్తలను జాగృతం చేశారు.పంచ పరివర్తన యొక్క ప్రాముఖ్యతను తెలియజేసి, ప్రతినిత్యం శాఖలో నేర్పే ఆసనాలు,సూర్య నమస్కారాలు,ఆటల గురించి, హిందువులు ఐక్యత గురించి వివరించారు.ఈ కార్యక్రమంలో ఆర్ ఎస్ ఎస్ కార్యకర్తలు మంజునాథ్, గుంటుక రాజారాం,భోగరాజ గంగారం,బండారు శివ,మైదం గోపి,బజారపు భూమయ్య,రాజ్ కుమార్,జయకృష్ణ,ప్రదీప్ లయోగేష్ వడ్డేపల్లి చిన్నయ్య, రాజు కుమార్,తదితరులు పాల్గొన్నారు.

# మెట్‌పల్లి వార్త

## రాష్ట్ర స్థాయి ఖోఖో పోటీలకు వెల్లుల్ల విద్యార్థి

**మెట్ పల్లి,ప్రభాతవార్త:** రాష్ట్ర స్థాయి ఖోఖో పోటీల అండర్ 17 బాలుర విభాగంలో మెటుపల్లి మండలంలోని వెల్లుల్ల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థి నల్ల నవీన్ ఎంపికైనట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయులు గడ్డం శ్రీనివాస్ రెడ్డి ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు.కాగా ఈనెల 23 నుండి మూడు రోజులపాటు యాదాద్రి భువనగిరి జిల్లాలో రాష్ట్ర స్థాయి ఖోఖో పోటీలు జరుగా నున్నాయని పేర్కొన్నారు. ఈసంద ర్భంగా విద్యార్థి నవీన్, వ్యాయమ ఉపాధ్యాయులు కొమురయ్యలను పాఠశాల ప్రధానోపా ధ్యాయులు, సిబ్బంది,గ్రామస్తులు అభినందించారు.



## జాతీయ స్థాయిలో కరాటే బ్లాక్ బెల్ట్ పరీక్షలో ఉత్తీర్ణత సాధించిన మెట్పల్లి విద్యార్థులు.

**మెట్పల్లి అర్బన్,ప్రభాత వార్త :**




జె.కె.ఏ ఇండియా షోటోకాన్ కరాటే అసోసియేషన్ జగిత్యాల జిల్లా ఆర్గనైజేషన్ మెట్ పల్లి నుండి నలుగురు విద్యార్థులు బెల్టు పరీక్షలో పాల్గొనగా.. 22 నవంబర్ 2025 శనివారం రోజున జె.కె.ఏ ఇండియా జపాన్ కరాటే అసోసియేషన్ ప్రధాన కార్యాలయం హైదరాబాదులో జరిగిన బెల్ట్ పరీక్షా కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర ప్రధాన శిక్షకులు, ఎగ్జామినర్ రాపోలు సుదర్శన్ మాస్టర్ అధ్వర్యంలో నిర్వహించిన బ్లాక్ బెల్ట్ బెల్ట్ పరీక్షలో మెట్ పల్లి కేంద్రానికి చెందిన నలుగురు విద్యార్థులు వి. శ్రీకృప, ఎస్. హార్షిని, ఎం. నిఖిల్, బి.శశాంక్ లు బ్లాక్ బెల్ట్ లో అత్యుత్తమ ప్రతిభ కనబర్చి ఉత్తీర్ణత సాధించారు. ఉత్తీర్ణత సాధించిన విధ్యార్థులకు తెలంగాణా రాష్ట్ర ప్రధాన శిక్షకులు రాపోలు సుదర్శన్ మాస్టర్ జిల్లా ప్రధాన కరాటే శిక్షకులు ప్రవీణ్ కుమార్ మాస్టర్ చేతుల మీదుగా బ్లాక్ బెల్ట్ లు సర్టిఫికేట్లు, అవార్డులు అందజేసారు. అనంతరం విద్యార్థుల బ్లాక్ బెల్ట్ సాధన శిక్షణకు కృషి చేసిన మెట్ పల్లి బ్రాంచ్ కరాటే మాస్టర్ వంశీ నాయుడును రాష్ట్ర ప్రధాన కరాటే శిక్షకులు రాపోలు సుదర్శన్, జిల్లా ప్రధాన శిక్షకులు ప్రవీణ్ కుమార్ ను ఘనంగా సన్మానించి, అభినందించారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర ప్రధాన కరాటే శిక్షకులు రాపోలు సుదర్శన్ మాస్టర్, జిల్లా ప్రధాన కరాటే శిక్షకులు ప్రవీణ్ కుమార్, కరాటే మాస్టర్లు వంశీ నాయుడు, తల్లితండ్రులు, తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా ప్రభుత్వంలో ఏజెన్సీ ప్రాంతాల అభివృద్ధి

**వెంకటాపురం ప్రభాత వార్త.** వెంకటాపురం మండలంలోని పాలెం గ్రామం నుండి ఆర్ అండ్ బి రోడ్డు 90 లక్షల రూపాయలతోటి గోదావరి పాయ వరకు నిర్మించే రోడ్డుకు భూమిపూజ చేశారు. రైతు వారిగా పొలం పనులకు ఉపయోగపడే విధంగా ఉంటుందని అన్నారు.ప్రజా ప్రభుత్వం ఆధ్వర్యంలో వెంకటాపురం మండలం దిన దిన అభివృద్ధి జరుగుతుందని మండల నాయకులు అన్నారు ఈ యొక్క కార్యక్రమంలో వెంకటాపురం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సయ్యద్ హుస్సేన్, పిఎసిఎస్ చైర్మన్ సిహెచ్ మోహన్ రావు, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు దూడ సురేష్, కొప్పుల వెంకటేశ్వర్లు, గిరి, ప్రసాదు, చిరంజీవి,వెంకటేష్, పండ జయబాబు, స్థానిక రైతులు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇల్లు నూతన గృహప్రవేశం.

తంగళ్ళపల్లి,ప్రభాతవార్త..



తంగళ్ళపల్లి మండల కేంద్రంలో ఎక్కల దేవి దివ్య మహేందర్ ల ఇందిరమ్మ ఇల్లు నూతన గృహప్రవేశంలో కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జ్ కేకే మహేందర్ రెడ్డి,జిల్లా గ్రంధాలయ చైర్మన్ నాగుల సత్యనారాయణ గౌడ్,కాంగ్రెస్ నేతలు పాల్గొని లబ్ధిదారులకు కొత్త బట్టలు అందజేసి శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా కేకే మహేందర్రెడ్డి మాట్లాడుతూ గ్రామంలో ఇందిరమ్మ ఇల్లు తొందరగా నిర్మించుకుని గృహప్రవేశం చేసే మొదటి లబ్ధిదారుకు పదివేల రూపాయలు అందజేస్తానని మాట ఇచ్చి పదివేల రూపాయలను అందజేసిన పెద్దూరు తిరుపతి ని అభినందించారు.ప్రజా ప్రభుత్వంలో పేదల ఇండ్ల కల సకారం అవుతుందని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంధాలయం చైర్మన్ నాగుల సత్యనారాయణ గౌడ్,మాజీ ఉపసర్పంచ్ పెద్దూరు తిరుపతి,మోర లక్ష్మీ మ్రరాజం,భైరి నేని రాము,గుగ్గిల శ్రీకాంత్,మునిగిల రాజు,సామల గణేష్, రాపల్లి ఆనందం, అంకారపు మహేష్,బాలసాని పరుశురాములు,సెక్రటరీ సమీర్,గుగ్గిల భరత్, రెడ్డి పరశురాములు,గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## మహిళల సాధికారతే లక్ష్యంగా ప్రభుత్వ పనితీరు.

తంగళ్ళపల్లి,ప్రభాతవార్త..



తంగళ్ళపల్లి మండలం రామన్నపల్లె గ్రామంలో మహిళలకు ఇందిరమ్మ చీరాలను స్థానిక కాంగ్రెస్ నాయకులు అందజేశారు.ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకులు తిరుపతి మాట్లాడుతూ మహాలక్ష్మి మ్ర పథకం ద్వారా ఉచిత బస్సు ప్రయాణం, మహిళా సంఘాలకు ఆర్థిక బలం కల్పించే కార్యక్రమాలు కొనసాగుతున్నాయని అన్నారు.ప్రతి ఇంటికి ఇందిరమ్మ సన్న బియ్యం, చేనేతతో నేసిన నాణ్యమైన చీరల పంపిణీ కూడా ప్రభుత్వం అమలు చేస్తోందని పేర్కొన్నారు.సిరిసిల్ల వస్త్ర పరిశ్రమ కార్మికులు తమ కష్టం,నైపుణ్యంతో తయారు చేసిన ఇందిరా మహిళా శక్తి చీరలు రాష్ట్రంలోని మహిళల ఆత్మగౌరవానికి ప్రతీకగా నిలుస్తున్నాయని తెలిపారు.ఈ కార్యక్రమంలో సీనియర్ కాంగ్రెస్ నాయకులు మందాటి తిరుపతి యాదవ్,గ్రామ శాఖ అధ్యక్షులు ఆత్మకూరు నాగరాజు,పిల్లి ఎల్లయ్య,గాదం తిరుపతి, జక్కుల ముత్తయ్య,నక్క రవి,మహిళా గ్రూప్ సి ఓ జక్కుల రమ,మహిళా గ్రూప్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు..

## సిరిసిల్ల డిఎస్పీగా నాగేంద్ర చారి బాధ్యతలు స్వీకరణ

సిరిసిల్ల టౌన్ , ప్రభాతవార్త :

సిరిసిల్ల డిఎస్పీగా నాగేంద్ర చారి బాధ్యతలు స్వీకరించారు. గతంలో సిరిసిల్ల ఎస్సైగా, సి ఐ గా, వేములవాడ డిఎస్పీగా పని చేశారు. ఆదివారం సిరిసిల్ల డిఎస్పీగా బాధ్యతలను స్వీకరించారు.

## బిఆర్ఎస్ నేత కుమార్తె పెళ్లికి కేటీఆర్ కానుక



తంగళ్ళపల్లి,ప్రభాతవార్త..

తంగళ్ళపల్లి మండలం చిన్న లింగాపూర్ బిఆర్ఎస్ పార్టీ నాయకుడు పిట్ల రవి కుమార్తె వివాహానికి బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పంపించిన కానుకను సెస్ చైర్మన్ చిక్కాల రామ రావ్ నూతన వధూవరులకు అందజేసి ఆశీర్వదించారు.ఈ వివాహ వేడుకలలో మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు గజభీంకార్ రాజన్న,ఫ్యాక్స్ చైర్మన్ బండి దేవదాస్,రాజు,కర్నె బాలయ్య,రాజేశ్వరరావు, మోహన్ రెడ్డి,మంద కనకరాజు తదితరులు పాల్గొన్నారు..

## ఇందిరా మహిళా శక్తి చీరలు పంపిణి

ఇల్లంతకుంట, ప్రభాతవార్త



మండలములోని ఆయా గ్రామాల్లోఇందిరా మహిళా శక్తి పేరున మహిళా సంఘాల సభ్యులకు ఆదివారం చీరలు పంపిణి చేశారు.ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ ప్రసాద్,ఏపీఎం లతా మంగేశ్వరి,కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు భాస్కర్ రెడ్డి, నాయకులు మల్లేశం,పర్శరాములు, శ్రీనివాస్ యాదవ్,రాజశేఖర్ గౌడ్, విజయ్ గౌడ్,అనిత, అంజలి,మహిళా సంఘాల సభ్యులు పాల్గొన్నారు.

## యువతి వివాహనికి బిటిఆర్ ఫౌండేషన్ చేయూత

ఇల్లంతకుంట, ప్రభాతవార్త



మండలములోని వల్లంపట్ల గ్రామంలో పేద కుటుంబ యువతీ వివాహనికి బి టి ఆర్ ఫౌండేషన్ వ్యవస్థాపకుడు బెంద్రం తిరుపతిరెడ్డి ఆదివారం టేకు మంచాలు అందించారు.జంగిటి కనుకయ్య పోశవ్వ కూతురు భవాని హరీశ్ వివాహనికి10 వేల విలువ చేసే మంచాలు అందించారు.ఈ కార్యక్రమంలో నాయకులు రంజిత్,విజయ్,పులి మల్లేశం,అరుణ్,తిరుపతి,బుచ్చయ్య,రజినీకాంత్,నరసయ్య,శ్రీనివాస్,శేఖర్,వేణు,సునీల్ ,సురేష్,ప్రశాంత్ ఉన్నారు.

## ఆటో కార్మికులకు అండగా కేటీఆర్.

.తంగళ్ళపల్లి,ప్రభాతవార్త..




తంగళ్ళపల్లి మండలంలోని జిల్లెల్ల క్రాసింగ్ వద్ద ఆటో యూనియన్ సభ్యులు కేటీఆర్ చిత్రపటానికి పాలాభిషేకం చేశారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన రాజన్న సిరిసిల్ల జిల్లా గౌరవ ఆటో యూనియన్ అధ్యక్షులు బొల్లి రామ్మోహన్ మాట్లాడుతూ బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్, సిరిసిల్ల ఎమ్మెల్యే కేటీఆర్ తన సొంత డబ్బులతో ఆటో కార్మికులకు ప్రమాద బీమా 5 లక్షల రూపాయలు ప్రకటించిన సందర్భంలో హ్నర్ష వ్యక్తం చేస్తూ పాలభిషేకం చేయడం జరిగిందన్నారు.ఆటో కార్మికులకు అండగా నిలిచిన కేటీఆర్ కు కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఆటోనియన్ జిల్లా గౌరవ అధ్యక్షులు బొల్లి రామ్మోహన్,ఆటో యూనియన్ సభ్యులు,బిఆర్ఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు..

## రాజన్న సిరిసిల్ల కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడిగా సంగీతం శ్రీనివాస్

సిరిసిల్ల టౌన్, ప్రభాతవార్త

రాజన్న సిరిసిల్ల కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులుగా సంగీతం శ్రీనివాస్ ను నియమించారు. జిల్లా అధ్యక్షుడిగా సంగీతం శ్రీనివాస్ ఏఐసీసీ జనరల్ సెక్రెటరీ కేసీ కె సి వేణుగోపాల్ శనివారం రాత్రి ప్రకటించారు. రాజన్న సిరిసిల్ల జిల్లా అధ్యక్షులు గా సీనియర్ నాయకుడు సంగీతం శ్రీనివాస్ ను నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. గతంలో మార్కెట్ కమిటీ చైర్మన్, పట్టణ అధ్యక్షుడిగా, పీసీసీ కోఆర్డినేటర్ గా పనిచేశాడు. సంగీతం ను నియమించడం పట్ల పార్టీ శ్రేణులు శుభాకాంక్షలు తెలిపారు. ఆదివారం వేములవాడ ఎమ్మెల్యే ప్రభుత్వ విప్పున మర్యాదపూర్వకంగా కలిశారు




## సత్యసాయి బాబా శత జయంతి ఉత్సవాలు

సిరిసిల్ల టౌన్, ప్రభాతవార్త :



సిరిసిల్ల మున్సిపల్ పరిధిలోని సర్దాపూర్ 17వ బెటాలియంలో సత్యసాయి బాబా శత జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఆదివారం సత్య సాయి బాబా శతజయంతి సందర్భంగా బెటాలియంలో చిత్రపటానికి కమాండెంట్ సురేష్ పూలమాలవేసి ఘనమైన నివాళులర్పించారు. ఆంధ్రప్రదేశ్ లోని పుట్టపర్తి లో జన్మించి చిన్నప్పటి నుంచే అసాధారమైన ఆధ్యాత్మిక ప్రవృత్తులు, సేవా భావం చూపారు. తనను షిరిడి సాయిబాబా అవతారంగా, ప్రకటించి మానవసేవను పరమ ధర్మంగా నడిపించాలన్నారు .మానవ కళ్యాణం కోసం తన జీవితాన్ని అంకితం చేశారు అన్నారు.సత్యసాయి బాబా అవతార పురుషులని కీర్తిస్తుంటారని, ప్రతి మనిషి మనస్సులో దైవత్వం ఉండాలని అన్నారు. భక్తులు అందరికీ ప్రేమ, వాత్సల్యం, విశ్వాసాలను ఆయన వదిలి వెళ్ళారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ కమాండెంట్ జగదీశ్వరరావు, ఆర్.ఐ. కుమారస్వామి, ఆర్.ఎస్.ఐ.లు , సిబ్బంది పాల్గొన్నారు

## పుట్టపర్తి సత్యసాయి బాబా శత జయంతి వేడుకలు

సిరిసిల్ల టౌన్, ప్రభాతవార్త

:పుట్టపర్తి సత్యసాయి బాబా శత జయంతి వేడుకలు ఆదివారం ఘనంగా నిర్వహించారు. జిల్లా యువజన, క్రీడల శాఖ ఆధ్వర్యంలో జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలో పుట్టపర్తి సత్యసాయి బాబా శత జయంతి సందర్భంగా చిత్రపటానికి జిల్లా యువజన, క్రీడలశాఖ అధికారి రాందాస్ పూలమాల వేసి ఘనమైన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సత్య సాయి సేవా కార్యక్రమాలను కొనియాడారు.కార్యక్రమంలో ఈడీ ఎస్సీ కార్పొరేషన్ స్వప్న జ్యోతి , అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## వివాహ వేడుకకు హాజరైన మాజీ ఎమ్మెల్యే రసమయి

ఇల్లంతకుంట, ప్రభాతవార్త



ఇల్లంతకుంట మండలంలోని వల్లంపట్ల గ్రామానికి చెందిన బీఆర్ఎస్వీ మండల అధ్యక్షుడు కుక్కల హరీష్భవాని వివాహ వేడుకకు ఆదివారం మానకొండూర్ మాజీ ఎమ్మెల్యే రసమయి బాలకిషన్ హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు.ఈ కార్యక్రమంలోమాజీ సర్పంచ్ కేతిరెడ్డి అనసూయ వెంకటనర్సింహరెడ్డి, బెజ్జంకి బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు పాకాల మహిపాల్ రెడ్డి, రామలింగారెడ్డి,ముత్తయ్య,తదితరులు ఉన్నారు.

## కేసీఆర్,కేటీఆర్ చిత్ర పటాలకు పాలాభిషేకం

ఇల్లంతకుంట, ప్రభాతవార్త

మండలములోని ఆటో యూనియన్ సభ్యులు కేసీఆర్,కేటీఆర్ చిత్ర పటాలకు ఆదివారం బస్ స్టాండ్ ఆవరణలో పాలాభిషేకం చేశారు.ఇల్లంతకుంట మండలంలోని ఆటో డ్రైవర్ల అందరికీ 5 లక్షల రూపాయల ప్రమాద భీమా కోసం అవసరమైన ప్రీమియంను చెల్లిస్తామని హామీ ఇవ్వడముతో పాలాభిషేకం చేశారు.ఈ సందర్బంగా మాజీ ఉపసర్పంచ్ సాదుల్ మాట్లాడుతూ 250 మంది ఆటో యజమానులకు ప్రయోజనం చేకూరనున్నట్లు పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలోయూనియన్ మండల అధ్యక్షుడు ఇమ్రాన్,రాజు, రవి,నరేందర్,శ్రీనివాస్ మల్లేశం,అశ్వక్,స్వామి,హైదర్ పాషా,చంద్రం, రాములు,బొంగోని శ్రీనివాస్,రఘు,అంతగిరి భాస్కర్,కొట్టె వెంకన్న, మామిడి తిరుపతి,దాసరి జనార్దన్,దయ్యాల మహేష్,ఎండీ సమీర్ పాల్గొన్నారు.

# దొంతపూర్‌కు తగ్గిన బస్సు

## ఇబ్బందులు పడుతున్న ప్రయాణికులు, విద్యార్థులు

ధర్మపురి,ప్రభాతవార్త

ధర్మపురి నుండి దమ్మన్నపేట, రాజారం, జైన గ్రామాల మీదుగా దొంతపూర్ వరకు ప్రయాణించే బస్సు ట్రిప్పులు ఇటీవల తగ్గించడంతో ఆయా గ్రామాలకు బస్సులో వెళ్లే ప్రయాణికులు, విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నారు.గతంలో దొంతపూర్, మగ్గిడి వరకు ప్రయాణించే రెండు బస్సులు ధర్మపురి నుండి ఆయా గ్రామాల వరకు ఉదయం నుండి సాయంత్రం వరకు 7 ట్రిప్పులు నడిచేవి.కాగా ఇటీవల వాటిలో రెండు ట్రిప్పులను తగ్గించి 5 ట్రిప్పులకు కుదించడంతో సాయంత్రం వేళలో ప్రయాణికులు, విద్యార్థులు బస్సు కోసం వేచి చూడాల్సి వస్తుంది. జైన, దొంతపూర్ గ్రామాలకు చెందిన విద్యార్థిని విద్యార్థులు జగిత్యాల లోని కళాశాలలో చదువుతూ, ప్రతిరోజు ఆర్టీసీ బస్సులలో ప్రయాణం చేస్తున్నారు. జగిత్యాల నుండి బస్సులో తిరుగు ప్రయాణంలో సదరు విద్యార్థులు ధర్మపురికి చేరుకోగానే కొందరు అలసిపోతున్నారు. కాగా ధర్మపురి నుండి దొంతపూర్ కు వెళ్లే బస్సు ఆలస్యం కావడంతో ప్రయాణ ప్రాంగణంలో వేచి చూస్తూ, మరింత అలసిపోతున్నారు. సాధారణ ప్రయాణికులు సైతం ఇబ్బందులు పడుతున్నారు. తగ్గించిన 2 ట్రిప్పులను



యధావిధిగా కొనసాగించాలని ప్రయాణికులు,విద్యార్థులు కోరుతున్నారు. ఈ విషయమై ఆర్టీసీ డిపో మేనేజర్ కల్పనను ఫోన్ ద్వారా సంప్రదించగా దొంతపూర్ గ్రామం వద్ద రోడ్డు చెడిపోవడంతో వాటిపై ప్రయాణిస్తున్న బస్సులు చెడిపోతున్నాయని, చెడిపోయిన రోడ్డుపై బస్సులు నడపడానికి డ్రైవర్లు సైతం ముందుకు రావడంలేదని ఆమె పేర్కొన్నారు. దొంతపూర్ రూట్ కు డ్రైవర్లకు డ్యూటీ వేస్తుంటే అటువైపు వెళ్లడానికి వారు తప్పుకుంటుండడంతో బస్సు ట్రిప్పులు తగ్గించాల్సి వచ్చిందని,రోడ్డు బాగైన తరువాత యధావిధిగా నడిపిస్తామని తెలిపారు.

# కాంగ్రెస్ పార్టీలో కష్టపడ్డ కార్యకర్తకు గుర్తింపు

- స్థానిక సంస్థల ఎన్నికల్లో అన్ని చోట్ల విజయం సాధించాలి
- ఆలస్యమైన నందన్నను గుర్తించిన అధిష్టానం
- రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:



కాంగ్రెస్ పార్టీలో కొత్త ఆలస్యమైన ప్రతి కార్యకర్తను అధిష్టానం గుర్తించి మంచి అవకాశాలు ఇస్తుందని , నందన్నకుడిసిసి అధ్యక్షులు గా అధిష్టానం నియమించడం అభినందనీయమని రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ పేర్కొన్నారు.జగిత్యాల జిల్లా కేంద్రంలోని ఇందిరా భవన్ లో నూతన జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులుగా నియమితులు అయిన సందర్భంగా అభినందన సభలో . రాష్ట్ర మంత్రి వర్యులు అడ్లూరి లక్ష్మణ్ కుమార్ , మాజీ మంత్రి వర్యులు తాటిపర్తి జీవన్ రెడ్డి , కాంగ్రెస్ పార్టీ పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి అల్ఫోర్స్ నరేందర్ రెడ్డి మాజీ మున్సిపల్ చైర్ పర్సన్ తాటిపర్తి విజయలక్ష్మి మ్ర దేవేందర్ రెడ్డి పాల్గొన్నారు. మంత్రి వర్యులు అడ్లూరి లక్ష్మణ్ కుమార్ మాట్లాడుతూ...ఆలస్యం అయిన కాంగ్రెస్ పార్టీ కష్టపడిన కార్యకర్తను గుర్తించి అవకాశం కల్పిస్తుంది అని చెప్పడానికి ఉదాహరణ మొదట లక్ష్మణ్ కుమార్ అనే నేను నందన్న కార్యకర్తగా జిల్లా అధ్యక్షుడిగా మంత్రిగా పార్టీ గుర్తించి అవకాశం కల్పించింది అని అన్నారుపెద్దలు జీవన్ రెడ్డి శ్రీధర్ బాబు నా భుజం తట్టి ముందుకు నడిపించారు జీవన్ రెడ్డి 2018 లో లక్ష్మణ్ కుమార్ కి టికెట్ ఇవ్వకపోతే నాకు కూడా వద్దు నేను కూడా పోటీ చేయను అని చెప్పారుఏది మర్చిపోలేను అని అన్నారు నా సోదర కార్యకర్తలు అందరు నాకు అండగా నిలిచారు అని అన్నారుఇతనాలు ఫ్యాక్టరీ సంబంధించి నాతో పాటు జీవన్ రెడ్డి కూడా పోరాటం చేశారు అని అన్నారుఆనాడు జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడిగా ధర్మపురి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ గా ప్రజల పక్షాన నిలబడి పోరాడితే పోలీస్లు రోజుల తరపడి అరెస్ట్ చేశారు అని గుర్తు చేశారు కేటీఆర్ హరీష్ రావు సైడ్ పాలిటిక్స్ చేస్తున్నారు అని అన్నారునేను జైల్లో జిమ్ చేస్తా సిక్స్ ప్యాక్ చేస్తా అన్నావు కదా పోయి జైల్లో సిక్స్ ప్యాక్ చేసుకో అని అన్నారురాష్ట్ర ప్రభుత్వం దోచుకతింటుంది దాచుకుంటుంది అని తప్పుడు ప్రచారం చేయకు అని అన్నారుప్రజలు కర్ర కాల్చివాత పెట్టిన బుద్ధిరాలేద అని అన్నారుజూబ్లీహిల్స్ ఉప ఎన్నికలో ప్రచారానికి వెళితే ప్రతి ఒక్కరు ఆప్యాయంగా పలకరించారు అన్న మేము రేవంత్ అన్న ఇచ్చే సన్నబియ్యం తింటున్నాం అని సంతోషంగా చెప్పారు అన్నారుకాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తర్వాత మాకు రేషన్ కార్డు వచ్చింది ఉచిత విద్యుత్ వస్తుంది సన్నబియ్యం



ఉచిత రవాణా పొందుతున్నాం అని మహిళలు సంతోషంగా చెప్పారు అని అన్నారు10 సంవత్సరాలు పాలించిన మీరు ఎం చేశారు అని అన్నారురాబోయే స్థానిక సంస్థల ఎన్నికలలో విజయడంకా మోగించాలి అని అన్నారుమాజీ మంత్రి జీవన్ రెడ్డి మాట్లాడుతూ...సీనియర్ కాంగ్రెస్ నాయకులు గా అనేక పర్యాయాలు కమిట్ మెంట్ తో నిబద్ధతతో సేవలు అందించారు కాబట్టి జగిత్యాల జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడి బాధ్యత నదన్నను వరించింది అన్నారు ప్రతి కార్యకర్త కష్టం నందన్నకు తెలుసు ఎవరు అసలు ఎవరు నకిలీ ఇట్టే కానిపెడ్తారు నందన్న ముందు ఎవరి ఆటలు సాగవు అని అన్నారుకార్యకర్తకు అన్యాయం జరుగుతే నందన్న ఉరుకోడు నా మాట కూడా వినడు అని అన్నారు 10 సంవత్సరాలు కాంగ్రెస్ కార్యకర్తలపై దౌర్జన్యం చేసి మళ్ళీ అభివృద్ధి ముసుగులో కాంగ్రెస్ పార్టీలో చేరి అదే దౌర్జన్యాలు చేస్తున్నారు అని అన్నారు.10 సంవత్సరాలు రాజ్యం చేశారు కదా ఎం అభివృద్ధి చేశారు 10 సంవత్సరాలు నిద్రపోయి ఇప్పుడు జనంలో కాంగ్రెస్ పార్టీకి వస్తున్న ఆదారణ చూసి అభివృద్ధి ముసుగులో కాంగ్రెస్ పార్టీలో రాజ్యం ఎలుతామని ప్రయత్నం చేస్తున్నారు అని అన్నారు.10 సంవత్సరాలు రోళ్లవాగు ప్రాజెక్టుకు షెటర్లు ఎందుకు బిగించలేదు అని అన్నారు15 రోజులలో మంత్రి వర్యులు అడ్లూరి లక్ష్మణ్ కుమార్ చొరవతో షెటర్లు బిగిస్తాం అని అన్నారుఆనాడు ప్రతిపక్ష పార్టీ నేతలుగా జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు లక్ష్మణ్ కుమార్ నేతృత్వంలో బీర్పూర్ లో నిరసన దీక్ష చేపట్టి బీర్పూర్ ధర్మపురి ప్రాంతానికి నీరు విడుదల చేయించాం అని అన్నారుకాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన 3 నెలల లోనే 30 కోట్ల రూపాయల నిధులు విడుదల చేయించాం అని అన్నారుకార్యకర్తలను కన్నబిడ్డగా చూసుకునే పార్టీ కాంగ్రెస్ పార్టీ అన్నారుజగిత్యాల నియోజకవర్గంలో ఏ పార్టీ అధికారంలో ఉన్న స్థానిక సంస్థల ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ గెలుచుకోవడం సహజం అని అన్నారుజగిత్యాల నియోజకవర్గంలో రేపు రాబోయే స్థానిక సంస్థలలో జగిత్యాల నియోజకవర్గం రాష్ట్రం లోని అగ్రగామిగా నిలుస్తుంది స్థానిక సంస్థలలో అత్యధిక సీట్లు గెలుచుకునే నియోజకవర్గం జగిత్యాల నియోజకవర్గం అని అన్నారురాష్ట్ర మంత్రి వర్యులు అడ్లూరి లక్ష్మణ్ కుమార్ నేతృత్వంలో స్థానిక సంస్థలలో జగిత్యాల జిల్లాలోనే అధిక స్థానాలను గెలుచుకునే విదంగా ముందుకు వెళ్తామని అన్నారు. ఈ సమావేశంలో కాంగ్రెస్ నాయకులు బండ శంకర్ దుర్గయ్య కొత్తమోహన్ మన్సూర్ జిల్లా మహిళా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు తాటిపర్తి విజయలక్ష్మి మ్ర దేవేందర్ రెడ్డి సునీత అనుమల జయశ్రీ రఘువీర్ గౌడ్ రజనీకాంత్ స్వామి రెడ్డి కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

# జగిత్యాల వార్త

## అర్హులందరికి ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేస్తాం

### ఇందిరమ్మ చీరలు పంపిణీ చేసిన ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్

వేములవాడ రూరల్ ప్రభాతవార్త



అర్హులందరికి ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేస్తాం అని రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ తెలిపారు..ఆదివారం వేములవాడ రూరల్ మండలం వట్టెముల గ్రామంలో ఇందిరమ్మ ఇళ్లు గృహ ప్రవేశ కార్యక్రమంలో రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు.. అనంతరం లబ్ధిదారులకు నూతన వస్త్రాలు అందజేశారు..వారు మాట్లాడుతూ రాష్ట్రంలో ప్రజా సంక్షేమం కోసం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నిరంతరం పనిచేస్తున్నారని తెలిపారు..పేదలకు అనేక సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నామని గుర్తు చేశారు. 200 యూనిట్లకు ఉచిత విద్యుత్, ఆర్టీసీ బస్సుల్లో మహిళకు ఉచిత బస్సు సౌకర్యం, ఆరోగ్య శ్రీ 10 లక్షలకు పెంపు, నూతన రేషన్ కార్డులు మంజూరు చేస్తున్నామని తెలిపారు.ఉచిత బస్సు సౌకర్యం ద్వారా సుమారు ఇప్పటి వరకు 200 కోట్లు ఉచిత ప్రయాణలు పూర్తి చేసుకున్నట్లు తెలిపారు..ఇళ్లు లేని నిరుపేదలకు ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేస్తున్నట్లు తెలిపారు..ఇప్పటికే రెండవ విడతలో వేములవాడ నియోజకవర్గనికి 3500 ఇళ్లు మంజూరు చేసానని వాటి నిర్మాణలు శరవేగంగా జరుగుతున్నాయని తెలిపారు..ఇందిరా గాంధీ జయంతి సందర్భంగా మహిళలకు ఇందిరమ్మ మహిళా శక్తి పేరిట చీరలు పంపిణీ చేస్తున్నామని తెలిపారు..రేషన్ కార్డు ఉన్న ప్రతి ఒక్కరికి చీరలు ఇస్తామని స్పష్టం చేశారు. జిల్లాలో 1 లక్ష 45 వేల మంది మహిళలకు ఇందిరమ్మ చీరలు పంపిణీ చేస్తున్నామని వెల్లడించారు. మహిళా సంఘాలలో లేని వారికి కూడా పంపిణీ చేస్తామని స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ రొండి రాజు,వైస్ చైర్మన్ కనికరపు రాకేష్,రూరల్ మండల అధ్యక్షులు వకులభరణం శ్రీనివాస్,మాజీ ఎంపీపీ రంగు వెంకటేష్ మార్కెట్ కమిటీ సభ్యులు పాలకుర్తి పర్షరములు,ధైత కుమార్,మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు రోమాల ప్రవీణ్,గ్రామ శాఖ అధ్యక్షులు శంకర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## జాతీయస్థాయి వైజ్ఞానిక ప్రదర్శనలో విద్యార్థుల ప్రతిభ

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:

52వ రాజ్య స్థైర్య బాల వైజ్ఞానిక ప్రదర్శన ఈనెల 18 నుండి 23 వరకు మధ్యప్రదేశ్ రాష్ట్రం బోపాల్‌లో గల రీజనల్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ ఎడ్యుకేషన్(ఆర్ ఐ ఈ)లో జరిగాయి. ఈ వైజ్ఞానిక ప్రదర్శనకు మెట్పల్లి బాలికల ఉన్నత పాఠశాలకు చెందిన గైడ్ టీచర్ ఇంద్రాల సతీష్ కుమార్ ఆధ్వర్యంలోవిద్యార్థులు జి. వర్షిత ,వి.వాగ్దేవి లు హాజరై వారు రూపొందించిన మల్టీపర్పస్ క్రాప్ ప్రొటెక్టర్ ను ప్రదర్శించి అత్యుత్తమ ప్రతిభ కనబరిచి ప్రశంస పత్రాలు అందుకున్నారు. అలాగే "పర్యావరణ సంస్కృతి సంరక్షణ" సంస్థ వారు విద్యార్థులకు" యువ శాస్త్రవేత్త" ప్రశంసాపత్రాలు ఇచ్చి సత్కరించడం జరిగింది.జాతీయస్థాయిలో విద్యార్థులు ఉత్తమ ప్రదర్శన కనబరిచేలా ప్రోత్సహించిన గైడ్ టీచర్ ఇంద్రాల సతీష్ కుమార్ మరియు పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు కనకతార మేడం ని జిల్లా విద్యాధికారి కె రాము జిల్లా సైన్స్ అధికారి మచ్చ రాజశేఖర్, మండల విద్యాధికారి చంద్రశేఖర్ లు అభినందించారు.ఈ విద్యా సంవత్సరం 53 వ జిల్లా స్థాయి బాల వైజ్ఞానిక ప్రదర్శన మరియు జిల్లా స్థాయి ఇన్స్పైర్ అవార్డుల ప్రదర్శన జగిత్యాల జిల్లా కేంద్రం లోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల (పురాతన) లో 28, 29 తేదీలలో జరుగుతున్నట్లు జిల్లా లోని అన్ని పాఠశాలలు పాల్గొనాలని జిల్లా విద్యాధికారి తెలిపారు.



# కార్మిక హక్కుల రక్షణకు ఐక్యంగా పోరాటం

### ఐఎన్‌టీయూసీ రాష్ట్ర ప్రధాన ఉపాధ్యక్షుడు జనక్ ప్రసాద్

గోదావరిఖని ,ప్రభాతవార్త:

కేంద్ర ప్రభుత్వం తీసుకువచ్చిన కార్మిక వ్యతిరేక నాలుగు కార్మిక చట్టాలకు వ్యతిరేకంగా అన్ని కార్మిక సంఘాలు ఐక్యంగా పోరాటానికి సిద్ధమవుతున్నాయని తెలంగాణ రాష్ట్ర ఐఎన్‌టీయూసీ రాష్ట్ర ప్రధాన ఉపాధ్యక్షుడు జనక్ ప్రసాద్ తెలిపారు. నగరంలోని కేంద్ర-రాష్ట్ర కార్మిక, ఉద్యోగ సంఘాల సంయుక్త సమావేశంలో ఆయన మాట్లాడుతూ కార్మిక కోడ్లు కార్మికుల ప్రాథమిక హక్కులను గణనీయంగా తగ్గిస్తున్నాయని ధ్వజమెత్తారు. కనీస వేతనం, భద్రత, సామాజిక రక్షణ, సంఘ హక్కులు సవాలు ఎదుర్కొంటున్నాయన్నారు. పని గంటలు పెంచే ప్రయత్నం, శాశ్వత ఉద్యోగాలను కాంట్రాక్టు విధానంలోకి మార్చేప్రమాదం, న్యాయపరమైన రక్షణలు తగ్గించడం దేశవ్యాప్తంగా తీవ్ర అసంతృప్తికి దారితీస్తోందన్నారు. ప్రభుత్వం తీసుకున్న ఈ నిర్ణయాలను వెనక్కి తీసుకునే వరకు పోరాటం కొనసాగుతుందని ఆయన స్పష్టం చేశారు. కార్మిక వర్గం రక్షణ కోసం అన్ని సంఘాలు చేతులు కలిపి ఉద్యమం చేయాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో ఐఎన్‌టీయూసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆర్.డి. చంద్రశేఖర్, ఉపాధ్యక్షుడు విజయ్‌కుమార్ యాదవ్, కార్యదర్శి రామకృష్ణ రెడ్డి, అలాగే ఏఐటీయూసీ, సిటూ, హెచ్ఎంఎస్, ఎఐఎఫ్‌టీయూలోని ప్రతినిధులు పాల్గొన్నారు.





# చీరల పంపిణిలో రగడ

- ఫోటోల పేరుతో మహిళలకు ఇబ్బందులు
- మహిళా సంఘాల చుట్టూ ప్రదిక్షణలు
- గంటల తరబడి చీర కోసం పడిగాపులు
- మొరాయించిన సెర్ఫ్ ప్రొఫైల్ యాప్
- పర్యవేక్షించని అధికారులు

కోనరావుపేటరూరల్, ప్రభాతవార్త:

కాంగ్రెస్ ప్రభుత్వం అక్క చెల్లెలలకు రేవంతన్న కానుకగా పంపిణి చేసే చీరల పంపిణిలో రగడ చోటుచేసుకుంది. ఇందిరా మహిళా శక్తి పథకం ద్వారా మహిళ ఉన్నతి, తెలంగాణ ప్రగతి అని ప్రభుత్వం చీరల పంపిణి కార్యక్రమంకు శ్రీకారం చుట్టింది. కానీ కొందరి అత్యుత్సాహం పథకం నీరుగారేలా చేస్తుంది. అందులో భాగంగా మండలంలోని ఓ గ్రామంలో చీరల పంపిణిలో రగడ జరిగింది. సంఘ సభ్యులకు సమాచారం లేకుండా చీరల పంపిణి ఎలా చేస్తారని మాట మాట పెరిగి రగడకు దారితీసింది. ఇదే అదునుచేసుకొని ఇద్దరు నాయకులు చీరల పంపిణి చేయగా మరింత వివవాదం రాసుకుంది. అదేవిధంగా చీరలు తీసుకొనేందుకు గంటల తరబడి సంఘాల వద్ద పాడిగాపులు పడే పరిస్థితి నెలకొంది. మూడు గంటల పాటు సెర్ఫ్ ఫ్రొఫైల్ యాప్ మోరాయించడంతో పంపిణి ప్రక్రియ నిలిచిపోయింది. ఒక్క చీర పొందెందుకు మహిళాలు మూడు సార్లు ఫోటో దిగే పరిస్థితి వచ్చింది. ఇదేమిటి అని ప్రశ్నిస్తే చీర రాదనీ పంపిణి దారులు చెప్పడం విశేషం. ఇంత జరిగిన



పర్యవేక్షి ంచాల్సిన అధికారులు పట్టించుకోక పోవడం పై మహిళాల నుంచి విమర్శలు తలేత్తాయి. చీరల ప్రక్రియ సక్రమంగా చెప్పటి, మహిళ లకు ఇబ్బందులు తలేత్తకుండా చూడాల్సిన భాధ్యత అధికారుల పై ఎంతైనా ఉందని మహిళలు కోరుతున్నారు.

# శ్రీ అయ్యప్ప నామస్మరణతో మార్మోగిన మహాత్మా నగర్

- శ్రీ విద్యారణ్య భారతి స్వామి కరకమలములతో ఘనంగా యంత్ర , ప్రాణ ప్రతిష్ట వేడుక
- ప్రతిష్ట మహోత్సవానికి అశేష సంఖ్యలో తరలివచ్చిన భక్తులు
- కిక్కిరిసిన దేవాలయం

తిమ్మాపూర్, ప్రభాత వార్త:



తిమ్మాపూర్ మండలంలోని మహాత్మా నగర్ గ్రామంలో ఆదివారం శ్రీ అయ్యప్ప స్వామి దేవాలయ ప్రతిష్ట మహోత్సవ వేడుక అంగరంగ వైభవంగా జరిగింది. శ్రీ అయ్యప్ప నామస్మరణతో మహాత్మా నగర్ గ్రామము మార్మోగింది. శ్రీ అయ్యప్ప దేవాలయ ప్రతిష్ట మహోత్సవ వేడుకల్లో భాగంగా గత రెండు రోజుల నుండి వేదమూర్తి బ్రహ్మశ్రీ జక్కి కృష్ణావధాని , గురుస్వామి కావేటి పరమేశ్వర స్వామి ల మార్గనిర్దేశం, పర్యవేక్షణలో వేద పండితుల మంత్రోచ్చారణలతో, హోమ యజ్ఞాది పూజా కార్యక్రమాలను శాస్త్రోత్తకంగా నిర్వహించారు. దేవాలయ స్థాపనలో భాగంగా శ్రీ శ్రీ హరి హర పుత్ర ధర్మ శాస్త్రా (అయ్యప్పస్వామి), గణపతి, సుబ్రహ్మణ్య, నాగేంద్ర, పార్వతీదేవి, నవగ్రహ దేవత విగ్రహాల ప్రతిష్ట లతోపాటు శిఖరధ్వజ , మహాకుంభాభిషేక మహోత్సవ కార్యక్రమాలు ఆదివారం కన్నుల పండుగగా , అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఆదివారం రోజున ఉదయం ఎనిమిదిన్నర గంటల నుండి స్వస్తి వాచనము, పాపితా దేవతా పూజలు, ప్రసాద వ్యాసము, బ్రహ్మ శిల సంస్కారము, రత్న న్యాస, దాతు న్యాస, బీజ న్యాసములు, మకర లగ్న శుభాంశమునందు సమయం ఉదయం 10.20 నిమిషాలకు శ్రీ శ్రీ జగద్గురు శంకరాచార్య హంపి విరూపాక్ష విద్యారణ్య పీఠాధిపతులు శ్రీ శ్రీ విద్యారణ్య భారతి స్వామి సువర్ణ కరకమలములతో యంత్ర ప్రతిష్ట, ప్రాణ ప్రతిష్ట, కళాన్యాసములు , శాంతి పౌష్టిక, యంత్ర వాహనములు, జయాది హోమము, బలి ప్రధానము, పూర్ణాహుతి, మహా కుంభాభిషేకం, అలంకరణ, హారతి, మంత్రపుష్పమలను చేపట్టారు . సాయంత్రం 6 గంటలకు మహా పడిపూజ కార్యక్రమాన్ని నిర్వహించారు. ప్రతిష్టాపన మహోత్సవ వేడుకల్లో పాల్గొనడానికి కరీంనగర్ జిల్లా నలుమూలల నుండి అశేష సంఖ్యలో తరలివచ్చిన భక్తులు, అయ్యప్ప స్వాముల తో దేవాలయ ప్రాంగణం కిటకిటలాడింది. ..వేలాదిగా తరలివచ్చిన భక్తులు, అయ్యప్ప స్వాములు దేవాలయంలో కొలువుదీరిన శ్రీ అయ్యప్ప స్వామిని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా శ్రీ విద్యారణ్య భారతి స్వామి భక్తులకు తీర్థ, ప్రసాదాలు , ఆశీస్సులు అందించారు. ప్రతిష్టాపన మహోత్సవ వేడుకలకు హాజరైన భక్తుల కోసం అలుగునూర్ ఉన్నతి ఫంక్షన్ హాల్ యాజమాన్యం మూడు రోజులుగా దేవాలయంలో అన్న ప్రసాద వితరణ చేశారు.

## కరీంనగర్ వార్త

# వీఆర్వో,వీఆర్ఏలను గుర్తించిన ప్రభుత్వానికి కృతజ్ఞతలు

కరీంనగర్ టౌన్,ప్రభాత వార్త:



వీఆర్వోలు,వీఆర్ఏల సేవలను గుర్తించి గ్రామ పరిపాలన అధికారులుగా పునర్నియామకం చేసిన కాంగ్రెస్ ప్రభుత్వానికి టిఎన్ జివో రాష్ట్ర అధ్యక్షుడు మారం జగదీశ్వర్,కరీంనగర్ జిల్లా అధ్యక్షుడు శ్రీనివాస్ రెడ్డి లుకృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూగత ప్రభుత్వం వీఆర్ఓలు, వీఆర్ఏలను అవినీతి ఆరోపణలతో ముద్ర వేస్తూ రెవెన్యూ వీఆర్వో వ్యవస్థను పూర్తిగా రద్దు చేసిందన్నారు. వివిధ శాఖలకు బదిలీలు చేయడం వల్ల వారి ఉద్యోగ భవిష్యత్తు అనిశ్చితిలో పడిందన్నారు. అలాంటి పరిస్థితుల్లో కొత్తగా వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం వీఆర్వోలు,వీఆర్ఏల సేవలను గుర్తించి మళ్లీ గ్రామ పరిపాలన అధికారులుగా నియమించడం ఉద్యోగుల్లో నూతన ఆశను కలిగించిందన్నారు. ఈ నిర్ణయానికి వీఆర్వోల తరఫున ప్రభుత్వానికి హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేశారు. ఒక కీలక సమస్య ఇప్పటికీ పరిష్కార దశలోనే ఉందన్నారు. రెవెన్యూ విఆర్వో వ్యవస్థ రద్దు సమయంలో ఇతర డిపార్ట్మెంట్లకు జూనియర్ అసిస్టెంట్లుగా బదిలీ అయిన ఉద్యోగులు తిరిగి రెవెన్యూ శాఖకు వచ్చినప్పటికీ,అక్కడ చేసిన సర్వీస్‌ను ప్రస్తుతం పరిగణలోకి తీసుకోవడం లేదన్నారు. పదోన్నతుల విషయంలో తీవ్రమైన అన్యాయం జరుగుతుందని అన్నారు.

# 46జీవోను దహనం చేసిన బీసీ సంక్షేమ సంఘ నాయకులు

కరీంనగర్ టౌన్,ప్రభాత వార్త:



బీసీ సంక్షేమ సంఘం జిల్లా నాయకుల సమక్షంలో ఆదివారం నెంబర్ 46 జీవో పత్రాలను కరీంనగర్ లోని తెలంగాణ చౌక్ లో దహనం చేసినట్లు ఒక ప్రకటనలో పేర్కొన్నారు. బిసి సంక్షేమ సంఘ నాయకుడు నాగుల కనుకయ్య,దొగ్గలి శ్రీధర్ మాట్లాడుతూ... స్థానిక సంస్థల ఎన్నికలలో బీసీ రిజర్వేషన్ తగ్గిస్తూ రాష్ట్ర ప్రభుత్వం శనివారం 22వ తేదీన జీవో నెంబర్ 46 ను తీసుకొచ్చిందన్నారు. ఈ జీవో బీసీలకు రాజకీయ ఉరితాడు లాంటిది,బీసీ వ్యతిరేక జీవో రావడానికి ప్రధాన కారణం కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కుట్ర ఫలితమే అని ఆరోపించారు. బీసీ వ్యతిరేక జీవో నెంబర్ 46 తక్షణమే రద్దు చేయాలన్నారు. 42శాతం రిజర్వేషన్లతో స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించాలని డిమాండ్ చేస్తున్నామని తెలిపారు. డిసెంబర్ లో జరిగే పార్లమెంట్ సమావేశాలలో అఖిలపక్ష నేతలు 42శాతం రిజర్వేషన్లపై కేంద్ర ప్రభుత్వం పై ఒత్తిడి తెచ్చి రాష్ట్రపతితో బిల్లు ఆమోదించేల చూడాలన్నారు. ఢిల్లీలో 8వ తేదీన ధర్నా, 9వ తేదీన వేలాది మందితో పార్లమెంటు ముట్టడి కార్యక్రమాన్ని చేపడుతున్నామని తెలిపారు. కార్యక్రమంలో బీసీ సంక్షేమ సంఘం ఉపాధ్యక్షుడు మంతెన కిరణ్, కార్యదర్శి వాయిల రాజ్ కుమార్,బిసి యువజన సంఘం జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ మాదాసు సంజీవ్ , కుసుంబ ఆదర్శ్ , మంద వెంకన్న , తాడూరి కృష్ణ ,గంగిపల్లి సతీష్ తోపాటు బీసీ సంక్షేమ అనుబంధ సంఘ నాయకులు పాల్గొన్నారు.

# ప్రజాధనాన్ని.. నీళ్ల పాలు చేసారు..

**బాధ్యులపై కఠిన చర్యలు తీసుకుంటాం.. మరమ్మతుల కోసం రాష్ట్ర మంత్రి ఉత్తమ్ దృష్టికి తీసుకెళ్లిన ఒడితల ప్రణవ్**







**జమ్మికుంట/హుజురాబాద్, ప్రభాతవార్త:** కరీంనగర్ జిల్లాలో లోయర్ మ్యానేర్ డ్యాం కింద ఉన్న మానేరు వాగుపై మానకొండూర్, హుజురాబాద్ నియోజకవర్గాల పరిదిలో 80కోట్ల రూపాయల ఖర్చుతో ఆరు చెక్‌డ్యాంలు అప్పటి బిఆర్ఎస్ ప్రభుత్వం హయాంలో రాఘవ కంస్ట్రక్షన్ సంస్థకు నిర్మాణ బాధ్యతలు అప్పగించారు. ఆ పనులు జరుగుతున్న ఆ రోజుల్లోనే నాణ్యత ప్రమాణాలు లేవని పలు విమర్శలు వచ్చాయి. కొంత కాలం తర్వాత కరీంనగర్ జిల్లా హుజురాబాద్ నియోజకవర్గం జమ్మికుంట మండలం విలాసాగర్ గ్రామ సమీపాన 12కోట్ల 50లక్షల రూపాయలతో నిర్మించిన చెక్ డ్యాం మూడు సంవత్సరాల క్రితం ఒకచోట బుంగపడి నీరు వృధాపోతూ వచ్చింది. దీనితో ఈ ప్రాంతంలోని ఇసుకాసురులకు తోడుకున్నంత ఇసుక సంవత్సరం పొడవున సులువుగా దొరకకపోవడంతో గుర్తు తెలియని కొంతమంది ఇసుకాసురులు చెక్‌డ్యాంను కూల్చి వేయడంతో వచ్చిన నీరు వచ్చినట్టుగా మూడు రోజులుగా వృధాగా పోతుంది. దీనితో చుట్టూ 15గ్రామాల రైతులు, ప్రజలు తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. నీరంత వెళ్లిపోవడంతో మానేరు వాగులోని ఇసుక స్మగర్ల రాకకోసం వెయ్యి కళ్లతో విలాసాగర్ పరివాహక ప్రాంతం ఎదురుచూస్తుంది. ఆదివారం జమ్మికుంట ప్రాంత గ్రామాల రైతుల ఆవేదనను అర్థం చేసుకున్న హుజురాబాద్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి ఒడితల ప్రణవ్, పలువురు కాంగ్రెస్ నాయకులను వెంట పెట్టుకుని విలాసాగర్ ప్రాంతంలోని తెగిపోయిన చెక్‌డ్యాంను పరిశీలించారు. చెక్‌డ్యాం వల్ల వందలాది ఎకరాల ఆయకట్టుకు నీరు, పశుపక్షాదులకు తాగునీరు, వ్యవసాయ బావులకు సమృద్ధిగా నీరు లభిస్తుందని, అవగాహన లేని వ్యక్తులు వాళ్ల స్వార్థం కోసం కొట్లాది రూపాయల ప్రజాధనాన్ని నీళ్ల పాలు చేసారని ఒడితల ప్రణవ్ ఆవేదన వ్యక్తం చేసారు. శంభునిపల్లి, గుంపుల, పరిమళ సోసైటి, చెక్‌డ్యాంకు నష్టం వాటిల్లడం వల్ల తనకు బాధ కల్గిందన్నారు. బాధ్యులైన వారిపై న్యాయ విచారణ జరిపి, చట్టపరంగా కఠినమైన చర్యలు తీసుకుంటామని ప్రణవ్ తేల్చిచెప్పారు. స్థానిక రైతులతో మాట్లాడుతూ ఈ ప్రాంత రైతులకు ఉపయోగపడే విదంగా చెక్‌డ్యాంను పున:నిర్మాణం చేసి వేసంగి పంటలకు నష్టం వాటిల్లకుండా చర్యలు తీసుకుంటామన్నారు. నష్టపోయిన సంఘటనను రాష్ట్ర భారీ నీటి పారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్‌రెడ్డి దృష్టికి తీసుకెళ్లడం జరిగిందన్నారు. రైతులకు అన్యాయం జరగాలని చూసిన వారు ఏ స్థాయి వారైన వదిలిపెట్టేది లేదన్నారు. చెక్‌డ్యాంకు జరిగిన నష్టాన్ని అంచనాలు వేస్తున్నామని నీటి పారుదల ఇంజనీరింగ్ అదికారులు అదే పనిలో ఉన్నారని ప్రణవ్ బాబు రైతులకు వెల్లడించారు. తక్షణమే యుద్ధ ప్రాతిపదికన మరమ్మత్తుల కోసం నిధులు కేటాయిసానతమని ప్రణవ్‌బాబు హామీ ఇచ్చారు. ఈ విషయంపై పెద్దపల్లి శాసనసభ్యులు విజయరమణరావు మాట్లాడడం జరిగిందని, ఈ సంఘటనపై ఎమ్మెల్యే స్పందించారన్నారు. ఇప్పటికే ఇరిగేషన్, ఇంజనీరింగ్ అధికారులు బాంబ్ స్క్వాడ్ పోలీసులు సంఘటన స్థలాన్ని పరిశీలించారని ప్రణవ్ వెల్లడించారు. రేప రానున్న వేసంగిని దృష్టిలో ఉంచుకుని రైతాంగానికి ఇబ్బంది కలగకుండా అన్ని చర్యలు తీసుకుంటున్నామని, చెక్ డ్యాంలు కూల్చిన నిందితులను గుర్తించాలని ప్రణవ్ బాబు రైతులకు విజ్ఞప్తి చేసరు. ప్రణవ్ వెంట మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పర్శురావు, సీనియర్ కాంగ్రెస్ నాయకులు దేశిని కోటి, మార్కెట్ చైర్‌పర్సన్ పుల్లూరి స్వప్న సదానందం, మాజీ ఎంపిటిసి వాసాల రామస్వామి, మాజీ సర్పంచ్ పోశెట్టిలతో పాటు పలువురు సీనియర్ కాంగ్రెస్ నాయకులు, రైతులు పాల్గొన్నారు.

హుజూరాబాద్ వార్త



## రాష్ట్రస్థాయి కరాటే ఛాంపియన్ షిప్ పోటీలలో విద్యార్థుల ప్రతిభ

హుజురాబాద్ టౌన్, ప్రభాత వార్త:




పెద్దపెల్లిలో చందు ఫంక్షన్ హాల్ బిఎంఆర్ కరాటే డు మార్షల్ ఆర్ట్స్ అకాడమి ఆధ్వర్యంలో ఆదివారం నిర్వహించిన రాష్ట్రస్థాయి ఛాంపియన్ షిప్ పోటీలలో హుజురాబాద్ కు చెందిన తన శిష్యులు ప్రతిభ కనబరిచారని గ్లోబల్ శోటోకాన్ కరాటే డో ఇండియా జిల్లా అసోసియేషన్ అధ్యక్షుడు, బ్లాక్ బెల్ట్ కరాటే మాస్టర్ ఎస్కే జలీల్ అన్నారు. ఈ పోటీలలో సిహెచ్ సాయి చరణ్ కటాస్ లో గోల్డ్ మెడల్, స్పారింగ్ లో సిల్వర్ మెడల్, ఎ. స్నిగ్ధ కటాస్ లో గోల్డ్ మెడల్, హుమేరా కటాస్ లో సిల్వర్ మెడల్, పి. కిరణ్ మై కటాస్ లో సిల్వర్ మెడల్, పి. సహస్ర కటాస్ లో గోల్డ్ మెడల్, పి. నిసిక టాస్ లో సిల్వర్ మెడల్, ఎ. శ్రియాన్ కటాస్ లో సిల్వర్ మెడల్, గౌసియా ఫాతిమా కటాస్ లో గోల్డ్ మెడల్, ఎస్.కె ఖాజా మైనుద్దీన్ సిల్వర్ మెడల్, గొర్రె దేవేందర్ కటాస్ లో గోల్డ్ మెడల్ సాధించారని ఆయన తెలిపారు.

# ఇసుక మాఫీయా కుట్ర చేసిందా..? విచారణ జరిపి నిగ్గు తేల్చాలి..

**బిజెపి జిల్లా అధ్యక్షుడు గంగాడి డిమాండ్**

**జమ్మికుంట/హుజురాబాద్, ప్రభాతవార్త:** కరీంనగర్ జిల్లా జమ్మికుంట మండలంలోని విలాసాగర్, తనుగుల, శంబునిపల్లి మానేరువాగుపై నిర్మించిన చెక్‌డ్యాం కాంట్రాక్టర్ నాసిరకం పనుల వల్ల కూలిందా..? ఇసుక మాఫీయా అరచకం వల్ల కూలిందా..? విచారణ జరిపి నిగ్గు తేల్చాలని కరీంనగర్ జిల్లా భారతీయ జనతా పార్టీ అధ్యక్షులు గంగాడి కృష్ణారెడ్డి రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేసారు. ఆదివారం చెక్‌డ్యాం కూల్చివేసిన సంగటన స్థలానికి బిజెపి అధ్యక్షులు గంగాడి కృష్ణారెడ్డి, జిల్లా బిసి మోర్చా నాయకులు ఆకుల రాజేందర్, మండల అధ్యక్షులు సంపెల్లి సంపత్‌రావు, పట్టణ అధ్యక్షులు కొలకాని రాజు, పలువురు బిజెపి శ్రేణులు చెక్‌డ్యాం కొట్టుకుపోయిన ప్రాంతాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా అక్కడకు వచ్చిన రైతులతో బిజెపి అధ్యక్షులు కృష్ణారెడ్డి మాట్లాడుతూ ఈఘటనకు బాధ్యులైన వారిపై చట్టపరంగా కఠినమైన చర్యలు తీసుకోవాలని, వారిపై పిడి యాక్ట్ పెట్టాలని బిజెపి జిల్లా అధ్యక్షులు గంగాడి కృష్ణారెడ్డి డిమాండ్ చేసారు. రైతుల శ్రేయస్సు కోసం పరిసర గ్రామాల నీటి సమస్య తీర్చడం కోసం నిర్మించిన చెక్‌డ్యాంను ప్రారంభోత్సవానికి ముందే కూల్చివేయడంతో 15గ్రామాల ఆయకట్టు ప్రాంతం ప్రశ్నార్థకంగా మారిందని కృష్ణారెడ్డి ఆవేదన వ్యక్తం చేసారు. సంఘ విద్రోహులు కూల్చివేసారా..? ఇసుక మాఫీయా ఈ తప్పిదానికి పాల్పడిందా..? సమగ్ర దర్యాప్తు చేపట్టాలన్నారు. కాంట్రాక్టర్ నాసిరకం పనుల వల్ల జరుగుతే.. ఆ కాంట్రాక్టర్‌ను బ్లాక్ లిస్టులో పెట్టాలని కృష్ణారెడ్డి డిమాండ్ చేసారు. ఈ ప్రాంతంలో లక్షలాది క్యూబిక్‌ల ఇసుక తోడుకునేందుకు ఇసుక స్మగర్లు అరచకానికి పాల్పడ్డారని పరిసర ప్రాంతాల రైతులు వాపోతున్నారని ఆయన అన్నారు. చెక్‌డ్యాం కూల్చివేతతో ఈ పరిసర ప్రాంతాలలోని రైతాంగానికి రేపు రబీ సీజన్ పనులు



వ్యవసాయదారులకు కష్టతరంగా మారనుందని ఆయన అన్నారు. చెక్ డ్యాం కూల్చవల్సిన అవసరం ఎవరికి ఉంది..? ఎవరికి ఈ ధైర్యం ఉంది..? అనే అంశాలపై లోతుగా విచారణ జరపవల్సిన అవసరం ఉందని కృష్ణారెడ్డి అన్నారు. ఈ జరిగిన సంఘటనపై నీటి పారుదల శాఖ, రెవెన్యూ శాఖ, పోలీస్ అధికారులు తక్షణమే రంగంలోకి దిగి, సమగ్ర విచారణ జరిపి, బాధ్యులైన దుండగులపై కఠినమైన చర్యలు తీసుకోవాలని, తక్షణమే చెక్ డ్యాం నిర్మించాలని ఆయన డిమాండ్ చేసారు. ఈ కార్యక్రమంలో బిజెపి సీనియర్ నాయకులు బత్తిని నరేష్, తుర్పాటి రాజు, రాముడి ఆదిరెడ్డి, రావుల సంపత్, మేడిపల్లి సంపత్, సమ్మిండ్ల విజయేందర్, బచ్చు శివకుమార్, కొండాల్‌రెడ్డి, పొనగంటి రవికుమార్, సమ్మయ్య, హరీష్, సత్తయ్య, తిరుపతి, శ్రీనివాస్, వెంకట్‌రెడ్డి, శ్రీకాంత్, విజయ్, ప్రభాకర్, పూర్ణతో పాటు పలువురు నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

### స్థానిక ఎన్నికల్లో.. బిజెపి గెలుపు తథ్యం.. గంగాడి కృష్ణారెడ్డి

ఇటీవల కరీంనగర్ పార్లమెంట్ పరిధిలోని బూత్ అధ్యక్షుల, మండల అధ్యక్షుల, బిజెపి క్రీయశీల నాయకులతో హుజురాబాద్‌లో జరిగిన బిజెపి పార్టీ విస్తృతస్థాయి సమావేశంలో కాంగ్రెస్ పార్టీ ఎన్నికలకు ముందు ప్రజలకు ఇచ్చిన వాగ్దానాలపై పోస్టుమార్టం చేసామని, తప్పిన వాగ్దానాలను గాలికి వదిలేసిన పాలనపై కరీంనగర్ జిల్లా పరిధిలోని ప్రతి బూత్ క్షేత్రస్థాయిలో ఇంటింటికి కరపత్రాలు పంచుతూ జరిగిన అన్యాయాలపై ప్రజలకు వివరిస్తూ.. రేపు జరగబోయే స్థానిక ఎన్నికలే లక్ష్యంగా కార్యకర్త మొదలుకుని, అన్ని స్థాయిలలోని నేతలు ప్రచారానికి శ్రీకారం చుట్టామని కరీంనగర్ జిల్లా భారతీయ జనతా పార్టీ అధ్యక్షులు గంగాడి కృష్ణారెడ్డి ఆదివారం ప్రభాతవార్తకు తెలిపారు. ప్రభాతవార్త అడిగిన ఒక ప్రశ్నకు సమాదానం ఇస్తూ.. భారతీయ జనతా పార్టీలో గ్రూప్ రాజకీయాలు ఉండవని, అందరం ఒకే గొడుగు కింద కలిసిమెలిసి పనిచేస్తున్నామని నాటి నుండి నేటి వరకు పార్టీ కోసం కమలం పువ్వు బలోపేతానికి జెండాలు మోసిన కార్యకర్తలను రేపు జరగబోయే స్థానిక సంస్థల ఎన్నికలలో భుజాలపై ఎత్తుకుని ప్రజల దగ్గరికి వెళ్లి వారి ఓట్లు ఆశించి, బిజెపి పార్టీ శ్రేణులను గెలిపించుకుంటామని.. అది సర్పంచ్ ఎన్నికలైన.. ఎంపిటిసి, జెడ్పిటిసి ఎన్నికలైన ఎన్నికలు ఎవైన ఇటు కరీంనగర్ జిల్లాలో, తెలంగాణ రాష్ట్రంలో భారతీయ జనతా పార్టీ విజయకేతనం ఎగురవేస్తుందని కృష్ణారెడ్డి అశాభావం వ్యక్తం చేసారు. వార్డు మెంబర్ మొదలుకుని, జెడ్పిటిసి వరకు బిజెపి పార్టీలో పనిచేసే కార్యకర్తలకు, నాయకులకు రాష్ట్ర అధ్యక్షుని అనుమతితో పార్టీ అధేశాల మేరకు పనిచేసే వారికి పట్టం కడుతామని కృష్ణారెడ్డి తేల్చి చెప్పారు. భిఫాంలు ఇచ్చేది.. రాష్ట్ర అధిష్టానం, తీసుకునేది పనిచేసేది కార్యకర్తలు, నాయకులు. పార్టీ ఆధేశాలు పాటించడమే తమ ముందున్న దర్మమని, మా పార్టీలోమ ఎలాంటి అరమరకలు లేవని కృష్ణారెడ్డి తేటతెల్లం చేసారు.

# శాంతి భద్రతల పరిరక్షణకు ప్రజల సహకారం అవసరం

**చట్టవ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడితే ఉపేక్షించేది లేదు**

**పెద్దపల్లి డిసిపిగా బాధ్యతలు స్వీకరించిన భూక్యా రాంరెడ్డి**

పెద్దపల్లి, ప్రభాతవార్త:



శాంతి భద్రతల పరిరక్షణకు ప్రజల సహకారం అవసరమని పెద్దపల్లి నూతన డిసిపి భూక్యా రాంరెడ్డి అన్నారు. రామగుండం కమిషనరేట్ పెద్దపల్లి జోన్ నూతన డిసిపిగా భూక్యా రాంరెడ్డి ఆదివారం బాధ్యతలు స్వీకరించారు. ఇక్కడ డిసిపిగా విధులు నిర్వహించిన పుల్ల కరుణాకర్ స్థానంలో సిఐడి విభాగంలో ఎస్పీగా పని చేస్తున్న భూక్యా రాంరెడ్డి పెద్దపల్లి డిసిపిగా వచ్చారు. ఉమ్మడి కరీంనగర్ జిల్లా సిరిసిల్లలోని గర్జనపల్లికి చెందిన ఆయన 1989 బ్యాచ్ ఎస్ఐగా పోలీస్ శాఖలో చేరి అంచలంచలుగా ఎదిగి 2020లో ఐపిఎస్ హోదా సాధించారు. బాధ్యతలు స్వీకరించిన పెద్దపల్లి డిసిపి భూక్యా రాంరెడ్డిని పెద్దపల్లి సిఐ కొండపాక ప్రవీణ్ కుమార్, ఎస్ఐలు జె.లక్ష్మణ్ రావు, బుద్దె మల్లేష్, నూతి శ్రీధర్, ధర్మారం ఎస్ఐ ప్రవీణ్‌లు మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా డిసిపికి మొక్క అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం డిసిపి మాట్లాడుతూ ప్రజల భద్రత, శాంతి భద్రతా పరిరక్షణ, మహిళా, శిశు రక్షణ, సైబర్ నేరాల నియంత్రణ, యువతలో నేర ప్రవృత్తుల నివారణ, కమ్యూనిటీ పోలీసింగ్ వంటి అంశాలను ప్రాధాన్యంగా తీసుకొని, ప్రతి పోలీసు సిబ్బంది సహకారంతో సమర్థవంతమైన పోలీసింగ్ ప్రజలకు అందించేందుకు కృషి చేస్తామని తెలిపారు. ఏవైనా సమస్యలు ఉంటే నేరుగా పోలీస్ స్టేషన్‌లలో సిఐలను, ఎసిపిలను సంప్రదించాలని, సమస్య పరిష్కారం కాకపోతే డిసిపి ఆఫీసుకు రావాలని అన్నారు. ప్రభుత్వ పాలసీకి వ్యతిరేకంగా చేసే చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడే వారిని, గంజాయి సేవించే వారిని, నిషేదిత మత్తు పదార్థాలు అక్రమ రవాణా, సరఫరా, నిల్వ చేయడం వంటి వాటిని ఉక్కుపాదంతో అణిచివేస్తామని తెలిపారు. చట్టవ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడితే ఉపేక్షించేది లేదని హెచ్చరించారు. ఎక్కడైనా చట్ట వ్యతిరేక కార్యక్రమాలకు సంబంధించిన సమాచారం ఉంటే ఫోన్లో నేరుగా సంప్రదించవచ్చని, సమాచారం అందించిన వారి వివరాలు గోప్యంగా ఉంచబడతాయని తెలిపారు.

# మావోయిస్టు ఉద్యమాన్ని చర్చలతో పరిష్కరించాల్సిన బాధ్యత ప్రభుత్వాలపై ఉంది

**హిడ్మా ఎన్‌కౌంటర్‌పై సుప్రీంకోర్టు జడ్జిచే విచారణ జరిపించాలి**

**ఎన్‌కౌంటర్‌లో పాల్గొన్న పోలీసులపై హత్యా నేరం నమోదు చేయాలి**

**పౌర హక్కుల సంఘం రాష్ట్ర సహాయ కార్యదర్శి మాదన కుమారస్వామి**

పెద్దపల్లి, ప్రభాతవార్త:



మావోయిస్టు పార్టీ సాయుధ పోరాటం చేయడం అటు రాజ్యాంగపరంగా నేరమే కావచ్చు, ఆ నేరానికి కాల్చి చంపుతామని ప్రకటించి ఈ హత్యాకాండను కొనసాగించడమే పూర్తిగా రాజ్యాంగ విరుద్ధమని, మావోయిస్టు ఉద్యమాన్ని చర్చలతో పరిష్కరించాల్సిన బాధ్యత ప్రభుత్వాలపై ఉందని పౌర హక్కుల సంఘం రాష్ట్ర సహాయ కార్యదర్శి మాదన కుమారస్వామి అన్నారు. కానీ ప్రభుత్వాలే ముహూర్తం లాగా మార్చి 31, 2026 తేదీని నిర్ణయించి హత్యాకాండను కొనసాగిస్తూ పోవడమనేదే రాజ్యాంగ స్పూర్తికి విరుద్ధంగా పాలన సాగుతుందనేది స్పష్టమవుతుందన్నారు. మావోయిస్టు పార్టీ కేంద్ర కమిటి సభ్యుడు, ఆదివాసీ నాయకుడు మడివి హిడ్మా, ఇతర మావోయిస్టు నాయకులను ఈ నెల 18న మారేడుమిల్లి బూటకపు ఎన్‌కౌంటర్‌లో చంపేశారని ఆరోపిస్తూ పెద్దపల్లి జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహం వద్ద పౌర హక్కుల సంఘం ఉమ్మడి కరీంనగర్ జిల్లా ఆధ్వర్యంలో తెలంగాణ ప్రజా ఫ్రంట్ (టిపిఎఫ్), రైతు సమస్యల సాధన సమితి నాయకులు నల్లబ్యాడ్జీలు ధరించి ఆదివారం నిరసన తెలిపారు. ఈ సందర్భంగా పౌరహక్కుల సంఘం రాష్ట్ర సహాయ కార్యదర్శి మాధన కుమారస్వామి మాట్లాడుతూ హిడ్మా కుటుంబ సభ్యులు, ఆదివాసీ పౌర, ప్రజా సంఘాలు, మావోయిస్టు పార్టీ విడుదల చేసి ప్రకటనలను చూస్తే నవంబర్ 15న మడివి హిడ్మాతోపాటు శంకర్, రాజే, కచెతు, కమ్లూ, మల్లాల్, దేవేలను పట్టుకొని చిత్రహింసలు పెట్టి కాల్చి చంపినట్లుగా తెలియవస్తున్నదన్నారు. ఇది మడివి హిడ్మాతో జరిగిన మొదటి ఎన్ కౌంటర్ కాదని, గత 22 నెలలుగా కగార్ పేరుతో ఎన్‌టర్ హత్యాకాండను కొనసాగిస్తూ ఇప్పటి వరకు 84 ఎన్‌కౌంటర్లలో సుమారు 780 మందికి పైగా కేంద్ర ప్రభుత్వం హత్య చేసిందన్నారు. హిడ్మా ఎన్ కౌంటర్‌పై సుప్రీంకోర్టు జడ్జిచే విచారణ జరిపించాలని, ఎన్‌కౌంటర్‌లో పాల్గొన్న పోలీసులపై హత్యా నేరం నమోదు చేయాలన్నారు. ఈ నిరసనలో బొడ్డుపల్లి రవి, గుమ్మడి కొమురయ్య, ముడిమడుగుల మల్లన్న, రత్న కుమార్, నారా వినోద్, యాదనవేణి పర్వతాలు, బండి శంకర్, పులిపాక రవీందర్, కె.రాజు, బూపెల్లి సుధాకర్, నాంపెల్లి అంజన్న, రామిళ్ల బాపు, బియ్యాల స్వామి పాల్గొన్నారు.

# రామగుండం ఎమ్మెల్యేకు అభినందన

గోదావరిఖని, ప్రభాతవార్త:



పెద్దపల్లి జిల్లా కాంగ్రెస్ కమిటీ (డీసీసీ) అధ్యక్షుడిగా రెండోసారి బాధ్యతలు స్వీకరించిన రామగుండం ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్కు కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా వారియర్ పీక అరుణ్ కుమార్ హృదయ పూర్వక అభినందనలు తెలిపాడు. ఈ సం దర్భంగా అరుణ్ కుమార్ మాట్లా డుతూ.. రాజ్ ఠాకూర్ నాయకత్వంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ మరింత బలోపేతం అవుతుందన్నాడు. ప్రతి కార్యకర్తకు న్యాయం జరిగేలా, ప్రతి ప్రజా సమస్యకు పరిష్కారం చూపే దిశగా రాజ్ ఠాకూర్ తీసుకునే నిర్ణయాలు పార్టీలో సంఘటిత శక్తిని పెంచుతాయని పేర్కొన్నాడు. పార్టీ చేపట్టే ప్రతి పోరాటంలో కార్యకర్తలకు అండగా నిలుస్తూ, అభివృద్ధి, ప్రజాసేవ, కార్యకర్తలకు ప్రాధాన్యత అనే మూడు లక్ష్యాలతో డీసీసీ అధ్యక్షుడిగా మళ్లీ వ్యవహరించబోతుండటం జిల్లా కాంగ్రెస్‌కు శుభసూచకమని వివరించాడు. తాజా నియామకంతో జిల్లా కాంగ్రెస్ సమైక్యత మరింత బలోపేతం అవుతుందని, రానున్న ఎన్నికల్లో పార్టీ ఘన విజయాలు సాధించగలదనే నమ్మకాన్ని అరుణ్ కుమార్ వ్యక్తం చేశాడు. చివరగా, పెద్దపల్లి జిల్లా డీసీసీ అధ్యక్షుడిగా మరోసారి బాధ్యతలు స్వీకరించిన ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్‌కు పీక అరుణ్ కుమార్ మరోసారి అభినందనలు తెలియజేశాడు.

# ఘనంగా భగవాన్ శ్రీ సత్య సాయి బాబా జయంతి ఉత్సవాలు

పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త:



పెద్దపల్లి జిల్లా కలెక్టరేట్ ఆడిటోరియంలో జిల్లా యువజన, క్రీడా శాఖ ఆధ్వర్యంలో భగవాన్ శ్రీ సత్య సాయి బాబా జయంతిని ఆదివారం ఘనంగా నిర్వహించారు. సత్య సాయి బాబా చిత్రపటానికి జిల్లా అడిషనల్ కలెక్టర్ (రెవెన్యూ) దాసరి వేణు పూలమాల వేసి వారు చేసిన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో జిల్లా యువజన, క్రీడా శాఖ అధికారి సురేష్, వ్యాయామ ఉపాధ్యాయ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి దాసరి రమేష్, జిల్లా సత్యసాయి సేవా ట్రస్ట్ కన్వీనర్ లక్ష్మీనారాయణ, జ్యోతి తదితరులు పాల్గొన్నారు.

# పెద్దపల్లి వార్త



# ఆపదలో చేయూత..

- కార్యకర్తకు అండగా హరీష్ రెడ్డి
- అనారోగ్యంతో బాధపడుతున్న సంతోష్‌కు రూ.10 వేల ఆర్థిక సాయం
- వీహెచ్ఆర్ ఫౌండేషన్ ద్వారా సాయం
- నియోజకవర్గ కార్యకర్తలకు భరోసాగా ఉంటానని హామీ

గోదావరిఖని, ప్రభాతవార్త:



బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు, వీహెచ్ఆర్ ఫౌండేషన్ వ్యవస్థాపకులు వ్యాళ్ల హరీష్ రెడ్డి మరోసారి తన మానవత్వాన్ని చాటుకున్నారు. అనారోగ్యంతో బాధపడుతున్న బీఆర్ఎస్ కార్యకర్తకు అండగా నిలబడి, వైద్య ఖర్చుల నిమిత్తం ఆర్థిక సహాయం అందజేశారు. రామగుండం నియోజకవర్గంలోని కేసీఆర్ కాలనీకి చెందిన పార్టీ కార్యకర్త గారెపల్లి సంతోష్ కొంతకాలంగా పక్షవాతంతో బాధపడుతున్నారు. వైద్య చికిత్సకు కూడా డబ్బులు లేక ఆయన కుటుంబం ఆర్థికంగా ఇబ్బందులు పడుతున్న విషయం తెలుసుకున్న హరీష్ రెడ్డి.. ఆదివారం వారి నివాసానికి వెళ్లారు. వెంటనే స్పందించి, తన వీహెచ్ఆర్ ఫౌండేషన్ ద్వారా సంతోష్ కుటుంబానికి రూ.10 వేల ఆర్థిక సహాయాన్ని అందించారు. ఈ సందర్భంగా వ్యాళ్ల హరీష్ రెడ్డి మాట్లాడుతూ, నియోజకవర్గంలో పార్టీ కోసం కష్టపడే ప్రతీ కార్యకర్తకు తాను ఎల్లప్పుడూ భరోసాగా నిలుస్తానని పేర్కొన్నారు. కార్యకర్తలు ఎలాంటి కష్టం వచ్చినా ధైర్యంగా ఉండాలని, వీహెచ్ఆర్ ఫౌండేషన్ ద్వారా అన్ని వేళలా అండగా ఉంటామని హామీ ఇచ్చారు. తాను పార్టీ కార్యకర్తలకు అన్ని సమయాల్లోనూ అందుబాటులో ఉండి పనిచేస్తానని స్పష్టం చేశారు. రాబోయే ఎన్నికల్లో పార్టీ విజయం కోసం కార్యకర్తలంతా కలిసికట్టుగా పనిచేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో అనుముల కళావతి, పర్శ స్వాతి, అల్లి గణేష్, బూరుగు వంశీకృష్ణ, కొండా సురేష్ తదితరులు పాల్గొన్నారు.

# దేశ అభివృద్ధికి ఆదర్శంగా 4 కార్మిక చట్టాలు

**సింగరేణి కోల్‌మైన్స్ కార్మిక సంఘ్ అధ్యక్షుడు**

**యాదగిరి యాదగిరి సత్తయ్య**

యైటింక్లయిన్‌కాలనీ, ప్రభాతవార్త:



భారత ప్రభుత్వం 49 చట్టాలను 4 చట్టాలుగా మార్చడం ప్రజాస్వామ్య పద్ధతిలో పారదర్శకంగా కార్మిక హక్కులను పరిరక్షించే విధంగా, పరిశ్రమల ప్రగతికి, దేశ అభివృద్ధికి ఆదర్శంగా ఉన్నాయని బిఎంఎస్ అనుబంధ సింగరేణి కోల్ మైన్స్ కార్మిక సంఘ్ అధ్యక్షుడు యాదగిరి సత్తయ్య అన్నారు. 8వకాలనీ ప్రెస్ భవన్‌లో ఆదివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. కేంద్ర ప్రభుత్వం తీసుకు వచ్చిన 4 కార్మిక చట్టాలను బిఎంఎస్ పక్షాన స్వాగతించారు. కొత్తగా వచ్చిన 4 చట్టాలపై కొంత అవగాహన కోసం వివరణ ఇవ్వనున్నామని తెలిపారు. ఈ సమావేశంల పొన్నమనేని వేణుగోపాల్ రావు, మాదాసి రవీందర్, వడ్డెపల్లి కుమారస్వామి, గట్టు శ్రీనివాస్, నీలం రవి, అబ్బో శివాజీ, ధరావత్ లింగం నాయక్, దాసరి శ్రీనివాస్ తదితరులున్నారు.

చొప్పదండి వార్త



# పోటీ చేద్దామంటే రిజర్వేషన్ "మిస్సా"యే...!

**ఖరారైన రిజర్వేషన్లు,,,,, ఖంగుతిన్న లీడర్లు**
**అనుకూల స్థానాల్లో పోటీకి నూతన ఆశావహుల ఆసక్తి !**
**ఛాన్స్ లేని లీడర్లు ఇక తెరవెనకే !**

**మల్యాల, ప్రభాతవార్త** అదృష్టం అనేది ఎవరికి ఎప్పుడు ఎలా,,,,, వరిస్తుందోనని అంటారు,,,,, కొన్ని ఏళ్లుగా ప్రజా జీవితంలో ఉండి గ్రామాల్లో లీడర్లుగా ఎదిగిన వారికి సర్పంచ్ ఎన్నికల రిజర్వేషన్లు షాక్ కలిగించాయి, రెండేళ్ల గా గ్రామపంచాయతీ ఎన్నికలు లేక ఎదురుచూస్తున్న తరుణంలో ఇప్పటివరకు గ్రామాల్లో లీడర్లుగా ఎదిగిన వారికి పంచాయతీ ఎన్నికలకు సంబంధించి ప్రకటించిన రిజర్వేషన్ల తో ఇప్పటివరకు ఉన్న గుర్తింపు సేవలకు ఇక సెలవు ఇవ్వాల్సిందే! తారుమారైన ఆశలవల్ల గ్రామంలో తమ భవితవ్యం పై నారాజ్లో ఉండగా, కొత్తగా పోటీ చేద్దామన్న ఆశవాహుల్లో జోష్ రేపింది, అయితే తమకు అనుకూలంగా రిజర్వేషన్ రానాప్పటికీ రర్నిగ లోకి తమ సతీమణులను బరిలో దింపేందుకు యోచిస్తున్నట్లు తెలిసింది, ఎంతో పట్టు కలిగిన లీడర్లకు ఈసారి భారీ షాక్ తగిలినప్పటికీ భవిష్యత్తులో రాజకీయ జీవితం లో కొనసాగడానికి గాను ఈ ఎన్నికల్లో తప్పనిసరి పరిస్థితుల్లో లీడర్లు తమ సతీమణులను పోటీ చేయించడానికి ప్రయత్నాలు ముమ్మరం చేశారు, రిజర్వేషన్లు మిస్సయిన ఎలక్షన్లో మిస్ కావద్దని వారు తమ ప్రాబల్యాన్ని కొనసాగించే విధంగా ముమ్మ రంగా తమ ప్రయత్నాలు సాగిస్తున్నారు, కాగా, అధికారుల ప్రక టించిన రిజర్వేషన్ స్థానాలలో బీసీ, ఎస్సీ, ఎస్టీ, జనరల్ , మహిళ కోటాల వల్ల ఒక్కో గ్రామానికి ఒక్కో విధంగా సీనియర్ లీడర్లకు ఆశలు పెట్టుకున్న ఆశావాహులకు ప్రశ్నార్థకంగా మారింది, అధికార యంత్రాంగం జగిత్యాల జిల్లాలో 385 పంచాయతీలకు సర్పంచ్, వార్డు సభ్యుల రిజర్వేషన్ల స్థానాలను ఖరారు చేయగా, ఎస్టీలకు 27 సర్పంచ్ స్థానాలు కేటాయించగా అందులో 10 మంది మహిళలకు రిజర్వ్ చేశారు, ఎస్సీలకు 72 మందికి కేటాయించగా అందులో 31 మంది మహిళలకు, బీసీలకు 98 మంది కి రిజర్వ్ చేయగా, 44 మంది మహిళలకు అవకాశం కల్పించారు, ఇక జనరల్ స్థానాల్లో 188 మందికి కేటాయించగా అందులోను 89 మంది మహిళలకు కేటాయించారు, దీంతో తాజా మాజీ లలో కొందరికి రిజర్వేషన్ ఎదురుదెబ్బ తగిలింది, గ్రామాల్లో పట్టు కలిగిన ఎంతోమంది లీడర్లకు ఈ రిజర్వేషన్లు కలిసి రాకపోవడం వల్ల, తమ రాజకీయ భవిష్యత్తుపై ఆలోచనలో పడ్డారు, కాగా, ఈ రిజర్వేషన్లు తమకు ఎంతో అనుకూలంగా ఉన్నాయని ఈసారి సర్పంచ్ వార్డు సభ్యుల ఎన్నికల్లో పోటీ చేసి తమ సత్తా చూపుతామని కొత్తగా ఎన్నికల బరిలో దిగేందుకు మరికొందరు నూతన ఉత్సాహంతో ఆసక్తి కనబరుస్తున్నారు, అయితే రిజర్వేషన్లు కలిసి రాకున్నప్పటికీ తమ సతీమణిలను రంగంలో దింపే తెర వెనుక రాజకీయ చక్రం తిప్పేందుకు సీనియర్ లీడర్ లు వ్యూహం పన్నుతున్నారు, రిజర్వేషన్ ఏదైనా గెలుపు మాదేనని ధీమామాతో వారు ఉన్నారు, ఈ రిజర్వేషన్లు తమకు సువర్ణ అవకాశ న్ని కల్పించినందున ఎన్నికల్లో పోటీ చేసి గెలిచి తీరుతామని కొత్త ఆశావాహులు మరింత ఉత్సాహంతో పోటీ పడుతున్నారు, దీంతో సీనియర్ , జూనియర్ అభ్యర్థులకు మధ్య పోటీ ఏర్పడింది,

## కొండగట్టు అంజన్న ఆశీస్సులతో అభివృద్ధికి బాటలు వేస్తాం

**కరీంనగర్ డిసిసి అధ్యక్షులు చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం**



**మల్యాల, ప్రభాతవార్త** క్తరీంనగర్ జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులుగా నియమితులైన చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం ఆదివారం ప్రముఖ పుణ్యక్షేత్రమైన కొండగట్టు శ్రీ ఆంజనేయ స్వామి వారిని దర్శించుకున్నారు, రాష్ట్రవ్యాప్తంగా 31 జిల్లాలకు జిల్లా కాంగ్రెస్ కమిటీల అధ్యక్షులను ఏఐసీసీ నియమించింది, ఇందులో కరీంనగర్ జిల్లా అధ్యక్షులుగా సెట్టింగ్ ఎమ్మెల్యే సత్యం కు అవకాశం కల్పించారు, ఈ సందర్భంగా ఆయన నేరుగా కొండ గట్టు ఆంజనేయస్వామిని దర్శనం కు రాగా, ఆలయ అధికారులు అర్చకులు స్వాగతం పలికి అనంతరం ఆలయంలో శ్రీ స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు,ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, కాంగ్రెస్ అధిష్టానం తన కు అప్పగించిన బాధ్యతలను సమర్థవంతంగా నిర్వ హిస్తానని, కొండగట్టు అంజన్న ఆశీస్సులతో నియోజకవర్గం ప్రజలు, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు, నియోజకవర్గ అభివృద్ధి మరింత జరగాలని కోరు కుంటున్నానని అన్నారు, కరీంనగర్ డిసిసి అధ్యక్షులు గా తన నియామకానికి సహకరించిన కాంగ్రెస్ హైకమాండ్ కు ఈ సందర్భంగా ఆయన కృతజ్ఞతలు తెలిపారు, కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు ఆనందరెడ్డి, బత్తిని శ్రీనివాస్ గౌడ్,దారం ఆదిరెడ్డి, ముత్యాల రామలింగారెడ్డి, వెలమలక్ష్మారెడ్డి, కృష్ణారెడ్డి, నేరెళ్ల సతీష్ రెడ్డి, శనిగరపు తిరుపతి, ముత్యం శంకర్, మ్యాక లక్ష్ మ్రణ్,అల్లూరి రాజశేఖర్ రెడ్డి కంచర్ల లక్ష్మీనాచారి స న్న త ప్రకాష్ రెడ్డి, ముత్యాల నరసింహారెడ్డి, బండి రవి, నులుగొండసురేష్, ఆ గంతం వంశీ, వీరభ తిని ప్రతాప్, కో న్న డబత్తిని అనిల్, పాల్గొన్నారు

## కాంగ్రెస్ నేతల సంబరాలు

**చొప్పదండి ప్రభాతవార్త,**



కరీంనగర్ జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులుగా చొప్పదండి శాసనసభ్యులు డా. మేడిపల్లి సత్యం నియమితులైన సందర్భంగా చొప్పదండి మండల కేంద్రంలోని ఎన్టీఆర్ చౌరస్తాలో మండల కాంగ్రెస్ అధ్యక్షులు ఇప్ప శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో బాణసంచా పేల్చి స్వీట్లు పంపిణీ చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అధిష్టానం, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, పిసిసి అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ రాబోవు రోజుల్లో కాంగ్రెస్ పార్టీని బలోపేతం చేసే క్రమంలో యువతకు ప్రాధాన్యత ఇవ్వాలన్న ఉద్దేశ్యం తో మేడిపల్లి సత్యం కి అవకాశం కల్పించారన్నారు. చిన్ననాటి నుండి కాంగ్రెస్ పార్టీ పట్ల ఇష్టంతో అంచలంచెలుగా ఒక్కొక్క మెట్టు ఎక్కుతూ కరీంనగర్ జిల్లాలో తనకంటూ ప్రత్యేక గుర్తింపును తెచ్చు కున్నారని, చొప్పదండి నియోజకవర్గంలో పార్టీని తిరుగులేని స్థాయిలో ఉంచడమే కాకుండా శాసనసభ్యుడిగా ఘన విజయం సాధించారన్నారు. మేడిపల్లి సత్యం నాయకత్వంలో జిల్లాలోని కాంగ్రెస్ కార్యకర్తలను సమన్వయం చేసుకుంటూ రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలలో సత్తా చాటుతామని దమ్మున్న యువ నాయకుడిని జిల్లా బాస్ గా ఎంపిక చేసినందుకు అధిష్టానానికి చొప్పదండి మండల పక్షాన ప్రత్యేక కృతజ్ఞతలు తెలుపు తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ కొత్తూరి మహేష్,పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు నిజానపురం చందు, కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి పెరుమాండ్ల గంగయ్య గౌడ్ జిల్లా అధికార ప్రతినిధి కొట్టే అశోక్ నాయకులు ముద్దంతిరుపతి గౌడ్ ముని గాల చందు గౌడ్ కునమల్ల రాజశేఖర్ పురం రాజేశం పలువురు పార్టీ నాయకులు పాల్గొన్నారు

## ఎమ్మెల్యే మేడిపల్లి సత్యంకు అభినందనల వెల్లువ

**మల్యాల, ప్రభాతవార్త**



కరీంనగర్ జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులుగా చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం ను నియమించడం పట్ల మల్యాల మండల కాంగ్రెస్ నాయకులు హర్షం వ్యక్తం చేశారు, పార్టీ అధిష్టానం ఎమ్మెల్యే సత్యం కు కరీంనగర్ జిల్లా పగ్గాలు అందజేయడం పట్ల వారు ఆనందం వ్యక్తం చేస్తూ ఈ మేరకు ఆదివారం రోజు ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంకు మల్యాల మండల నాయకులు వెళ్లి శుభాకాంక్షలు తెలిపారు, కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షులు దొంగ ఆనందరెడ్డి, సీనియర్ నాయకులు దారం ఆదిరెడ్డి, సింగిల్ విండో చైర్మన్ ముత్యాల రామలింగారెడ్డి, మాజీ చైర్మన్ అల్లూరి రాజేశ్వర్ రెడ్డి, యూత్ కాంగ్రెస్ నాయకులు కంచర్ల లక్ష్ మ్రణ చారి తో పాటు కాంగ్రెస్ శ్రేణులు పాల్గొన్నారు


## కొండగట్టు అంజన్న ఆలయంలో ప్రోటోకాల్ రగడ ,,!

**దర్శనానికి వచ్చిన ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం**
**ఆలయ ఈవో, ఎస్ ఐ ల మధ్య వివాదం**

**మల్యాల, ప్రభాతవార్త** ప్రముఖ పుణ్యక్షేత్రమైన కొండగట్టు శ్రీ ఆంజనేయ స్వామి ఆలయంలో ఆదివారం ప్రోటోకాల్ రగడ చోటుచేసుకుంది, నూతనంగా కరీంనగర్ జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులుగా నియమితులైన సందర్భంగా చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం దర్శనం నిమిత్తం ప్రముఖ పుణ్యక్షేత్రం శ్రీఆంజనేయ స్వామి ఆలయం కు రాగా, ఎమ్మెల్యే పర్యటన విధుల్లో ఉన్న కొడిమ్యాల ఎస్సై సందీప్ ఆలయ ఈవో శ్రీకాంత్ రావు మధ్య ప్రోటోకాల్ రగడ చెలరేగింది, నిబంధన మేరకు గుడిలో ఎస్సై క్యాప్ పెట్టుకోరాదని, క్యాప్ తీసేసుకోవాలని ఈవో అభ్యంతరం తెలపడంతో ఇద్దరు మధ్య వాగ్వాదం మొదలైంది, దీంతో అక్కడే ఉన్న మల్యాల సిఐ నీలం రవి జోక్యం చేసుకొని వివాదాన్ని ముగించారు, ఇదిలా ఉండగా, ఆలయంలో ప్రోటోకాల్ వివాదం జరుగుతుండగా దర్శనానికి వచ్చిన భక్తులు, ఇటు ఎమ్మెల్యే వెంట వచ్చిన క్యాడర్ ఇదేం రగడ అని చర్చించుకున్నారు,

## శ్రీవెంకటేశ్వర స్వామి ఆలయానికి కార్యనిర్వాహ కమిటీ

**మల్యాల ,ప్రభాతవార్త**



మల్యాల మండలం లంబాడి పల్లి లోని శ్రీ పద్మావతి సమేత ప్రసన్న శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయానికి ఆదివారం నూతన కార్యనిర్వహాక కమిటీని ఏర్పాటు చేసినట్టుఅలాగే వ్యవస్థాపకులు మరాఠీ సత్తన్న తెలిపారు, నూతన కమిటీలో గౌరవ వ్యవస్థాపకులుగా మరాఠీ సత్తయ్య, అధ్యక్షులుగా కొమ్మనవేని తిరుపతి, ఉపాధ్యక్షుడిగా బోడ గోవర్ధన్, ప్రధాన కార్యదర్శిగా మీ ల్కొరి గంగారెడ్డి, సంయుక్త కార్యదర్శిగా దండు అశోక్, కోశాధికారిగా మరాఠీ శ్రీనివాస్, ప్రచార కార్యదర్శిగా కాలికంటి రాకేశ్, సలహా మండలి కార్యదర్శుల వోడ్నాల సత్యనారాయణ, మీడియా కన్వీనర్గా వంగల రమేష్ తో పాటు సలహాదారులను ఏర్పాటు చేయడం జరిగిందని వ్యవస్థాపకులు మరాఠీసత్య ఒక ప్రకటనలో తెలిపారు

## రజక సంఘం అధ్యక్షునిగా పొన్నాల శంకరయ్య



చొప్పదండి ప్రభాతవార్త, రజక సంఘం అధ్యక్షులుగా చొప్పదండి పట్టణానికి చెందిన పొన్నాల శంకరయ్య ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు ఈ మేరకు కుల సామాజిక వర్గం సమావేశమై ఆయనను ఏకగ్రీవంగా ఎన్నుకోవడంతోపాటు కార్యవర్గాన్ని కూడా ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు ఉపాధ్యక్షులుగా నిజానపురం శంకరయ్య కార్యవర్గ సభ్యులుగా శంకరయ్య స్వామి లచ్చయ్య జగన్ శ్రీనివాస్ బాలయ్య తదితరులను ఎన్నుకున్నారు ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన వారు సహకరించిన వారికి కృతజ్ఞతలు తెలిపారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సంఘ అభివృద్ధికి కృషి చేస్తానని తెలిపారు

# బీజేపీతోనే గ్రామాలాభివృద్ధి

## మండలాధ్యక్షుడు బాలాజీ

కోనరావుపేటరూరల్,ప్రభాత వార్త:



భారతీయ జనతా పార్టీతోనే గ్రామాల అభివృద్ధి సాధ్యమని బీజేపీ మండలాధ్యక్షుడు మిర్యాలుకర్ బాలాజీ అన్నారు. ఆదివారం మండల కేంద్రంలోని బావుసాయిపేట గ్రామంలో పోచమ్మ ఆలయం సమీపంలో ఎంపీ నిధులతో బోరుబావిని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆలయంలో తాగునీటి సమస్య ఉందని కరీంనగర్ పార్ల మెంట్ సభ్యులు, కేంద్ర హోంశాఖ సహాయ మంత్రివర్యులు బండి సంజయ్ దృష్టికి తీసుకువెళ్లడం తో వెంటనే స్పందించి తన నిధులు రూ. 2 లక్షలు మంజూరు చేశారన్నారు. దీనితో పోచమ్మ ఆలయంలో తాగునీటి సమస్య శాశ్వతంగా పరిష్కారమైందని, సమస్యను వెంటనే గుర్తించి, నిధులు మంజూరు చేసి, నీటి కష్టాలను తీర్చిన ఎంపీ బండి సంజయ్ కు ధన్యవాద ములన్నారు. తమ సమస్య ను అధ్యక్షుడు బాలాజీకి విన్నవించుకోవడం తో నిధుల మంజూరుకు కృషిచేసినందుకు కృతజ్ఞతలు తెలిపారు. ఇక్కడ పంచాయతీ కార్యదర్శి రాధిక, బిజెపి నాయకులు బర్కం రమేష్ సురబి సురేష్ రావు ,కిట్టస్వామి బైరగోని శ్రీనివాస్,ఎక్కల దేవి కొమురయ్య, దాసరి రవి, మ్యాకల ప్రసాద్, నేరెళ్ల రాములు, లింగంపెల్లి నర్సయ్యలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# మానవాళికి నిస్వార్థ సేవే భక్తికి సారాంశం

## మాజీ మున్సిపల్ ఛైర్పెర్సన్ అడువాల జ్యోతి లక్ష్మణ్

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:



మానవాళికి నిస్వార్థ సేవ చేయడమే భక్తికి సారాంశం అని అడువాల జ్యోతి అన్నారు. భగవాన్ శ్రీ సత్యసాయిబాబా దేశానికి ఆదర్శమని పేర్కొన్నారు.సత్యసాయి బాబా 100వ జయంతి వేడుకల సందర్భంగా సత్యసాయిబాబా చిత్రపటానికి పూజలు చేశారు. అనంతరం జిల్లా కేంద్రంలోని శ్రీ సత్య సాయి సేవా సమితి జగిత్యాల మహిళా విభాగం ఆధ్వర్యంలో దుప్పట్లు, మిక్సీ గ్రైండర్ పంపిణీ చేశారు. ప్రతి ఏటా సత్యసాయి జయంతి వేడుకల సందర్భంగా పలు కార్యక్రమం నిర్వహిస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో పలువురు సేవా సమితి సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# కార్మికుల సంక్షేమమే కేటీఆర్ లక్ష్యం

కోనరావుపేట ప్రభాత వార్త



కార్మికుల సంక్షేమమే కేటీఆర్ లక్ష్యం అని బిఆర్ఎస్ మండల అధ్యక్షులు మల్యాల దేవయ్య అన్నారు ఆదివారం కోనరావుపేట మండల కేంద్రంలోబిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, ఎమ్మెల్యే కేటీఆర్ ఫ్లెక్సీకి ఆటో యూనియన్ కార్మికులు పాలాభిషేకం చేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ రాజన్నసిరిసిల్ల జిల్లాలోని ఆటో యూనియన్ డ్రైవర్లకు తన స్వంత ఖర్చులతో ప్రమాద భీమా చేయడం హర్షనీయమన్నారు. అనంతరం కేటీఆర్‌కు వారు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బీ ఆర్ఎస్ రాష్ట్ర నాయకులు బొల్లి రామ్మోహన్ సెస్ వైస్ ఛైర్మన్ దేవరకొండ తిరుపతి సింగల్ విండో వైస్ ఛైర్మన్ మహేష్ మాజీ సర్పంచ్ల ఫోరం అధ్యక్షులు గోపు పరశురాములు మాజీ సర్పంచులు మంథని సంతోష్ కేంద గంగాధర్ మాజీ ఎంపీపీ చంద్రయ్య యూత్ అధ్యక్షులు శివతేజ రావు నాయకులు దొంతర వేణి శ్రీనివాస్ బొజ్జ మల్లేశం ప్రవీణ్ యాస రాజాం జిల్లా మండలఆటో యూనియన్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# అభివృద్ధి పనులకు నిధులు మంజూరు

చందుర్తి,:ప్రభాతవార్త:

చందుర్తి మండలం ఆశిరెడ్డి పల్లె,మర్రిగడ్డ,మల్యాల,మూడపల్లి గ్రామాల్లో పలు గ్రావేల్ రోడ్డు నిర్మాణానికి నిధులు మంజూరైనట్లు ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ ఆదివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఆయా గ్రామంలో రోడ్ల నిర్మాణానికి రూ.26 లక్షల 31 వేల ఈజిఎస్ నిధులు మంజూరు అయినట్లు తెలిపారు. ఆశీ రెడ్డిపల్లి గ్రామంలో సామల శంకరయ్య ఇంటి నుండి కెనాల్ బ్రిడ్జి మీదుగా రామన్నపేట ఊర చెరువు వరకు రూ. 9, 54, 517, మర్రిగడ్డ గ్రామంలో ఎస్సీ కాలనీ నుండి స్మశాన వాటిక వరకు ... మల్యాల లో మోత్కురావుపేట ఆర్ అండ్ బి రోడ్డు నుండి మల్యాల ధాన్యం కొనుగోలు కేంద్రం వరకు గ్రావెల్ రోడ్డు నిర్మాణం కు... మూడపల్లి నుండి మాదాస్ దేవయ్య ఇంటి వరకు గ్రావెల్ రోడ్డు నిర్మాణానికి ఈ జి ఎస్ ద్వారా 26 లక్షల 31 వేల నిధులు మంజూరైనట్లు తెలిపారు.

# విగ్రహ ప్రతిష్ఠ మహోత్సవంలో పాల్గొన్న మంత్రి

పెగడపల్లి, ప్రభాతవార్త:



మండలంలోని సుద్దపల్లి గ్రామంలో త్రయాహ్నిక ఏక కుండాత్మక నూతన ఆలయ విగ్రహ స్థిర ప్రతిష్ఠా మహోత్సవంలో రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ పాల్గొని స్వామి వారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా ఆలయ అర్చకులు స్వామి వారి తీర్థ ప్రసాదాలను మంత్రికి అందజేసి శాలువాతో సన్మానించారు.ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మార్కెట్ కమిటీ ఛైర్మన్ బుర్ర రాములు గౌడ్, నాయకులు సురకంటి సత్తిరెడ్డి, సింగసాని విజయలక్ష్మి కృ స్వామి, తీర్మాని శైలజ, సంధి మల్లారెడ్డి, కడారి తిరుపతి, పూసాల తిరుపతి, గోగురి సతీష్ రెడ్డి, చెట్ల కిషన్, అంజయ్య, ఉమారాణి, అరికట్ల వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

# వేములవాడ వార్త

# వేములవాడ మత్తడి పోచమ్మ ఆలయంలో ప్రత్యేక పూజలు

## దాతలను ఘనంగా సన్మానించిన ఆలయ కమిటీ సభ్యులు

వేములవాడ టౌన్, ప్రభాత వార్త:



వేములవాడ పట్టణంలోని శ్రీ చెన్నకేశవ మత్తడి పోచమ్మ ఆలయంలో ఆదివారం ఆలయ అర్చకులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ పునర్నిర్మాణానికి పలువురు దాతలు ముందుకు వచ్చి విరాళాలు అందజేశారు. ఈ సందర్భంగా ఆలయ అధ్యక్షులు కూరగాయల కొమురయ్య ఆధ్వర్యంలో దాతలను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా కూరగాయల కొమురయ్య మాట్లాడుతూ ఆలయ పునర్నిర్మాణానికి సహకరిస్తున్న దాతలపై అమ్మవారి ఆశీస్సులు ఎల్లవేళలా ఉండాలని కోరారు. అలాగే ఆలయాభివృద్ధిలో ప్రతి ఒక్కరు భాగస్వాములు కావాలని కోరారు. ఈ కార్యక్రమంలో నామల పోశెట్టి, నగుబోతు రవీందర్, కోయినేని బాలయ్య, నరాల శేఖర్,పులి రాంబాబు గౌడ్, తోటరాజు, కొండ శేఖర్, బత్తుల దేవరాజు, చిలుక రమేష్, అంజయ్య, తదితరులు పాల్గొన్నారు.

# హాస్టల్ విద్యార్థులకు వనభోజనం

కోనరావుపేటరూరల్,ప్రభాతవార్త:



భారతీయ సంస్కృతి సాంప్రదాయాలపై విద్యార్థులకు అవగాహన కల్పించేందుకు మండలంలోని ధర్మారం సాంఘిక సంక్షేమ హాస్టల్ వార్డెన్ శ్రీనివాస్ ఆధ్వర్యంలో విద్యార్థులకు వనభోజన మహోత్సవాన్ని నిర్వహిం చారు. నాగారం శ్రీ కోదండ రామస్వామి ఆలయ సమీపంలోని మామిడి తోటలో వనభోజనాలు చేశారు. ఈ సందర్భంగా ఆటపాటలతో సరదాగా గడిపారు. అక్కడే వంటకాలు చేసుకుని వనభోజనాలు చేశారు. ఈ సంద ర్భంగా వార్డెన్ శ్రీనివాస్ మాట్లాడుతూ.. విద్యార్థుల్లో స్నేహభావాన్ని పెంపొందించి సరదాగా గడిపేందుకు వన భోజన మహోత్సవాన్ని ఏర్పాటు చేశామన్నారు. సంస్కృతి సాంప్రదాయాలపై విద్యార్థులకు వివరిం చామన్నారు. ఈ కార్యక్రమంలో హాస్టల్ సిబ్బంది భాస్కర్, సరోజ విద్యా ర్థులు తదితరులు పాల్గొన్నారు.

# పల్లెల్లో ఇందిరమ్మ చీరల పండుగ సంబరాలు

## మార్కెట్ ఛైర్మన్ ఓదెలు, వైస్ ఛైర్మన్ తిరుమల్ రెడ్డి

మానకొండూర్, ప్రభాతవార్త:

రాష్ట్ర ప్రభుత్వం మంజూరు చేసిన ఇందిరమ్మ చీరల పంపిణీ కార్యక్రమంతో ప్రతి పల్లెల్లో పండుగ వాతావరణం కనిపిస్తుందని మానకొండూరు మార్కెట్ ఛైర్మన్ మర్రి ఓదెలు, మార్కెట్ వైస్ ఛైర్మన్ రామిడి తిరుమల్ రెడ్డి అన్నారు. ఆదివారం మండలంలోని గట్టు దుద్దునపల్లి, రంగపేట గ్రామాలలో ఇందిరమ్మ చీరల పంపిణీ కార్యక్రమానికి మార్కెట్ ఛైర్మన్, వైస్ ఛైర్మన్, కాంగ్రెస్ నేతలతో కలిసి మహిళలకు చీరను పంపిణీ చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం మహిళా సంక్షేమం కోసం కృషి చేస్తుందన్నారు. ఇందిరాగాంధీ జన్మదిన సందర్భంగా రాష్ట్రంలోని కోటి మంది మహిళలకు చీరలను ఇవ్వాలన్నదే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి లక్ష్యం అన్నారు. మానకొండూరు ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ ఆదేశాల మేరకు మండలంలోని ప్రతి పల్లెలో ఇందిరమ్మ చీరలను ఇంటింటికి వెళ్లి పంపిణీ కార్యక్రమం నిర్వహించినట్లు తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం మంజూరు చేసిన ఇందిరమ్మ చీరల పంపిణీతో మహిళలు ఆనందం వ్యక్తం చేస్తున్నారని



అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ ఆకుల నర్సింగరావు, గ్రామ శాఖ అధ్యక్షుడు కనకం కుమార్, మారెల్లి నాగిరెడ్డి, వావిలాల శ్రీనివాస్ రెడ్డి, గోపు శ్రీనివాస్ రెడ్డి, కొత్త సత్యనారాయణరెడ్డి, నాగుల కొమురయ్య, లేగల సమ్మయ్య, అంజి గౌడ్, నీరటి మొగిలి, రాజయ్య, మల్లేశం, మహేందర్, తిరుపతి, రమేష్, నాగపురి తిరుమల, సిఏలు స్వర్ణలత, స్రవంతి , వివో చంద్రకళ, ఆకుల స్వప్న, మడ్డి రజిత, మంద మమత, రాధారపు రజిత కాంగ్రెస్ నాయకులు, మహిళలు పాల్గొన్నారు.

# అసత్య ఆరోపణలు చేయవద్దు

## కేటీఆర్ అరెస్ట్ ఖాయం

## రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:



ఆసత్య ఆరోపణలు చేయవద్దని ఫార్ములా ఈ కార్ కేసులో కేటిఆర్ అరెస్ట్ కాక తప్పదని రాష్ట్ర ఎస్సి, ఎస్టీ, వికలాంగులు, వయవృద్ధుల సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మన్ కుమార్ పేర్కొన్నారు. ఆదివారం జిల్లా కలెక్టరేట్ లో ఇందిర మహిళ శక్తి చీరల పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్న ఆయన అనంతరం మీడియాతో మాట్లాడుతూ కేటీఆర్ అరెస్ట్ తప్పదని ప్రభుత్వం పై నిరాదరణ ఆరోపణలు చేస్తూ సొంత సోషల్ మీడియా యూనివర్సిటీ ద్వారా ప్రజల మైండ్ డైవర్షన్ పొలిటిక్స్ కు తెరలేపారని ఆరోపించారు. ఐదు లక్షల కోట్ల భూ కుంభకోణం అని సొంత మీడియాలో బావ,మరుదులు అసత్య ప్రచారాలు చేస్తున్నట్లు మంత్రి అడ్లూరి లక్ష్మన్ కుమార్ మండిపడ్డారు. మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ ఫామ్ హౌజ్ కే పరిమితం అయ్యారని, ఇటీవల జరిగిన జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో కర్రుకాల్చి వాత పెట్టారన్నారు.

# జిల్లా అధ్యక్షునికి శుభాకాంక్షల వెల్లువ

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:

జగిత్యాల జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షునిగా నియమితులైన గాజెంగి నందయ్యను ఆదివారం పట్టణ కాంగ్రెస్ మైనార్టీ అధ్యక్షులు ముకస్సర్ అలీ నేహాల్, యూత్ నాయకులు రూమన్ లు పట్టణంలోని ఇందిరా భవన్ లో మర్యాద పూర్వకంగా కలిశారు. జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులుగా నియమితులు కావడం పట్ల శుభాకాంక్షలు తెలిపి శాలువాతో సన్మానించారు.

# గూడూరులో ఘనంగా విగ్రహ ప్రతిష్టాపన మహోత్సవం





కమలాపూర్, ప్రభాత వార్త:

కమలాపూర్ మండలం గూడూరు గ్రామంలో శ్రీ విఘ్నేశ్వర స్వామి శివలింగం, నందీశ్వరుడు, శ్రీ రేణుక ఎల్లమ్మ తల్లి, జంట నాగుల విగ్రహ ప్రతిష్టాపన మహోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమం కోడం వనమ్మ – రాములు, కోడం అక్షయ – లింగస్వామి, పిల్లల హారిక – కరుణాకర్‌ల ఆధ్వర్యంలో పిల్లల హారిక – కరుణాకర్ ఇంటి ఆవరణలో నిర్మించిన దేవాలయంలో జరిగింది. శనివారం రోజు శివాలయం నుండి విగ్రహాలను ఊరేగింపుగా గుడిలోకి తీసుకుని వచ్చి కుంకుమ పూజ, పంచామృతంతో అభిషేకము, రుద్రహోమము, అగ్నిప్రతిష్ఠ, తీర్థప్రసాద వితరణ కార్యక్రమాలు నిర్వహించారు. ఆదివారం ఉదయం వేదమంత్రాల మధ్య విగ్రహ ప్రతిష్టాపన మహోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా భక్తులు విగ్రహాలకు పూజలు చేసి, తమ మత ప్రకారం పూజలు, అభిషేకాలు నిర్వహించారు. విగ్రహ ప్రతిష్టాపన మహోత్సవం సందర్భంగా గ్రామంలోని ప్రజలందరికి అన్నదానం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలు, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# స్థానిక సమరానికి ఖరారైన రిజర్వేషన్లు

చిన్నగూడూరు ప్రభాతవార్త

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం పార్టీపరంగా 42 శాతం రిజర్వేషన్ కల్పిస్తూ మండలంలోని అన్ని గ్రామ పంచాయతీల సర్పంచ్ స్థానాలకు మరియు వార్డుల వారి రిజర్వేషన్లు ఆదివారం ఖరారు అయ్యాయి స్థానిక సమరంలో పోటీ చేయడానికి సిద్ధమై ప్రజా ప్రతినిధులం కావాలి అంటూ ఆశతో ఎదురుచూస్తున్న అధికార పార్టీ నాయకులు అవకాశం వస్తే ఎన్నికలలో పోటీ చేసి విజయం సాధించి ప్రజా ప్రతినిధులు కావాలని కోటి ఆశలతో ఎదురుచూస్తున్నరు.

# మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్‌ని కలిసిన టిఎన్జీఓ నాయకులు

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:



జగిత్యాల జిల్లా కలెక్టరేట్ కార్యాలయం లో రాష్ట్ర ఎస్సి, ఎస్టి వికలాంగుల సంక్షేమ శాఖ మంత్రివర్యులు అడ్లూరి లక్ష్మణ్ కుమార్ ని టిఎన్జిఓ జిల్లా అధ్యక్షులు మిర్యాల నాగేందర్ రెడ్డి ఆధ్వర్యంలో ఉద్యోగులు మర్యాదపూర్వకంగా కలిసి పెండింగ్ డి ఎ లు, ఉద్యోగుల పెన్షనర్ల పెండింగ్ బిల్లుల మంజూరు, ఎంప్లాయిస్ హెల్త్ స్కీం అమలు, సి పి ఎస్ రద్దు, నూతన పి ఆర్ సి అమలు వంటి వివిధ పెండింగ్ సమస్యల పై ప్రభుత్వం తో చర్చించి మంజూరు చేసేలా కృషి చేయాలనీ కోరారు. మంత్రి వర్యులు అడ్లూరి లక్ష్మణ్ కుమార్ మాట్లాడుతూ తప్పకుండా ఉద్యోగుల సమస్యలు ప్రభుత్వం ద్వారా పరిష్కరించటం కోసం కృషి చేస్తానని అన్నారు. ఈ కార్యక్రమం లో టిఎన్జిఓ జిల్లా నాయకులు సుగుణాకర్, భువనేశ్వర్, కొండయ్య, ఉద్యోగులు పాల్గొన్నారు.

# ముంజంపల్లిలో ఉచిత వైద్యశిబిరం

మానకొండూర్: ప్రభాతవార్త:



మండలంలోని ముంజంపల్లి గ్రామ పంచాయతీలో ఆదివారం నిర్వహించిన ఉచిత వైద్య శిబిరం విజయవంతం అయింది. కరీంనగర్ మెడికవర్ ఆసుపత్రి, శరత్ మాక్స్ విజన్ కంటి ఆసుపత్రి సౌజన్యంతో ముంజంపల్లి గ్రామ ఏబివిపి నాయకుడు కొత్తకొండ వెంకటసాయి ఆధ్వర్యంలో గ్రామస్తుల కోసం ఉచిత వైద్య శిబిరం ఏర్పాటు చేయగా, గ్రామస్తుల నుండి విశేష స్పందన లభించింది. వైద్య శిబిరాన్ని బిజెపి జిల్లా ఉపాధ్యక్షుడు గుర్రాల వెంకట్ రెడ్డి, బిజెపి మండల అధ్యక్షుడు కంది రాజిరెడ్డి, బిజెపి నాయకులు ప్రారంభించారు. సుమారు 300 మందికి ఉచితంగా గుండె పరీక్షలు (టు డికో )నిర్వహించారు. బిపితో పాటు రక్త పరీక్షలు. ఉచిత కంటి పరీక్షలు నిర్వహించారు. పరీక్షల అనంతరం ఉచితంగా మందులను అందజేశారు. వైద్య శిబిరంలో డాక్టర్ నాగరాజు, డాక్టర్ ప్రకాష్, డాక్టర్ ప్రవీణ్, సెంటర్ హెడ్ జి. కిరణ్, మనోజ్, శ్రీకాంత్, పి. కార్తీక్, టి. అజయ్, పి. శ్రీనివాస్, అనిల్ పాల్గొన్నారు.

# కరీంనగర్ తెలంగాణ విశ్రాంతి ఉద్యోగుల అధ్యక్షునికి సన్మానం

జగిత్యాల అర్బన్ ప్రభాతవార్త



తెలంగాణ ఆర్టీసీ విశ్రాంతి ఉద్యోగుల కరీంనగర్ జోనల్ సంఘ అధ్యక్షునిగా తొగిటి గంగాధర గారికి ఎన్నికను పురస్కరించుకొని విశ్వకర్మ సత్సంగ్ శ్రీ మంగళ భాస్కర్ గురూజీ, కట్టకాంతం, సూర్యనారాయణ, సత్యనారాయణ, ఉదయ భాస్కరు, తుమ్మనాపెళ్ళి గంగాధర, అంజయ్య, సాంబయ్య మరియు తదితరులు ఘనంగా సన్మానించినారు.

# లేబర్ కోడ్స్‌పై అవగాహన

గోదావరిఖని ,ప్రభాతవార్త:




కేంద్ర ప్రభుత్వం ఇటీవల అమలు చేసిన నాలుగు కొత్త లేబర్ కోడ్స్ పై డైరెక్టర్ ఆఫ్ మైన్స్ సేఫ్టీ (ఎలక్ట్రికల్) రాజ్ కుమార్, డిప్యూటీ డైరెక్టర్ ఆఫ్ సేఫ్టీ (మైనింగ్) ప్రేమ్ కుమార్ మరియు డిప్యూటీ డైరెక్టర్ ఆఫ్ సేఫ్టీ (మెకానికల్) ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి వివిధ యూనియన్ల ప్రతినిధులు, ఉద్యోగులు, కాంట్రాక్టర్లు మరియు మహిళా ఉద్యోగులు హాజరయ్యారు. ఆది వారం అధికారులు మాట్లాడుతూ, దేశంలో ప్రస్తుతం ఉన్న 29 కార్మిక చట్టాలను కలిపి నవంబర్ 21 నుండి అమలులోకి తెచ్చిన ఈ కొత్త నాలుగు లేబర్ కోడ్స్ పై అవగాహన కల్పించేందుకు ఈ కార్యక్రమం దోహదపడుతుందన్నారు. కార్మికుల సంక్షేమం, హక్కులు, భద్రత, వేతన నిర్మాణం, పారదర్శక ఉపాధి వ్యవస్థ కోసం రూపొందించిన ఈ కోడ్స్ ను సరిగ్గా అర్థం చేసుకుని అమలు చేయడం చాలా ముఖ్యమని వారు నొక్కి చెప్పారు. ఈ కార్యక్రమంలో బీఎంఎస్ మినహా హాజరైన అన్ని కార్మిక సంఘాలు కొత్త లేబర్ కోడ్స్ అమలును వ్యతిరేకించాయి. ఈ కార్యక్రమంలో ఆర్జీ.1, ఆర్జీ.2, ఆర్జీ.3 మరియు ఏపీఏ అధికారులతో పాటు ఏఐటీయూసీ, ఐఎన్టీయూసీ, టీజీబీకేయస్, సీఐటీయూ, బీఎంఎస్, జీఎల్‌బీకేయస్ వంటి యూనియన్ నాయకులు, సీఎంఓఐఏ, కాంట్రాక్ట్ సిబ్బంది, మహిళా ఉద్యోగులు పాల్గొన్నారు.

# పోస్టల్ బ్యాలెట్ గోప్యతను కాపాడండి

## అదనపు కలెక్టర్ కి ఎస్టియు వినతి

## ఉపాధ్యాయులకు ఇ. ఎల్స్. మంజూరి చేయాలని

## డి.ఇ.ఓ నీ కలిసిన ఎస్టియు జిల్లా శాఖ

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:



స్థానిక సంస్థల ఎన్నికలలో విధులు నిర్వహిస్తున్న ఉపాధ్యాయుల పోస్టల్ బ్యాలెట్ గోప్యతను కాపాడాలని స్టేట్ టీచర్స్ యూనియన్ (ఎస్టీయు) జిల్లా శాఖ ఎన్నికల కమిషన్ ను కోరింది. ఈ మేరకు ఆదివారం జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు బైరం హరికిరణ్, పాలేపు శివరామకృష్ణ ఆధ్వర్యంలో జగిత్యాల అదనపు కలెక్టర్ రాజా గౌడ్ గారికి వినతి పత్రం సమర్పించారు. ఎన్నికల లో ముందుగా అందరి ముందు ఓటు రహస్యాన్ని బయట పెట్టే విధముగా లెక్కింపు పద్ధతి చేపట్టడం వల్ల స్థానిక ఓడిన అభ్యర్థులతో ఉద్యోగ, ఉపాధ్యాయులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కోవలసి వచ్చిందన్నారు. ఓటు తెరవకుండా నేరుగా బ్యాలెట్ బాక్స్ లో లేదా వేరే ఓట్లతో కలిపి లెక్కించాలన్నారు. అనారోగ్య కారణాలు, ఫీడింగ్ మదర్, రిటైర్మెంట్ కి దగ్గరలో ఉన్న ఉపాధ్యాయులను ఎన్నికల విధుల నుంచి మినహాయించాలని కోరారు. నూతనంగా ఏర్పాటైన జిల్లా శాఖ కార్యవర్గ పరిచయ కార్యక్రమంలో భాగంగా డిప్యూటీ సీఈఓ రమేష్ ని, కలెక్టరేట్ ఏ. ఓ. హకీమ్ ను మర్యాదపూర్వకంగా కలిసి జిల్లాలోని విద్యారంగ, ఉపాధ్యాయ పలు జి.పి.ఎఫ్ సమస్యలపై పరిష్కారం నిమిత్తం వారి దృష్టికి తీసుకెళ్లడం జరిగింది...అనంతరం ఇటీవల వేసవి సెలవుల్లో సబ్జెక్ట్ ట్రైనింగ్ లకు 5 రోజులు హాజరైన ఉపాధ్యాయులకు సంపాదిత సెలవులు ఇ.ఎల్స్ మంజూరి చేయాలని, పదవ తరగతి పరీక్షలకు హాజరయ్యే విద్యార్థులకు సాయంత్రం వేళల్లో అదనపు తరగతుల్లో అల్పాహారం ఏర్పాటు చేయాలని కోరుతూ జిల్లా శాఖ పక్షాన డి.ఇ.ఓ కె.రాము కు వినతిపత్రం సమర్పించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర బాధ్యులు మచ్చ శంకర్, సీర్ణంచ రవీందర్, జిల్లా ఆర్థిక కార్యదర్శి మేకల ప్రవీణ్, జిల్లా, మండల నాయకులు తిరుపతి చారి, దశరథ్ రెడ్డి, సిరిపురం రాజేష్, గంగాధర్, తిరుపతి రెడ్డి, నల్ల రాజ్ కిరణ్, రాపర్తి రాజేష్, నరేందర్, కృష్ణ, తదితరులు పాల్గొన్నారు..

## ఇందిరమ్మ ఇల్లు నూతన గృహప్రవేశం

### ప్రోత్సాహంగా పదివేల రూపాయలు మాజీ ఉప సర్పంచ్ అందజేత

తంగళ్ళపల్లి,ప్రభాతవార్త



తంగళ్ళపల్లి మండల కేంద్రంలో ఎక్కల దేవి దివ్య మహేందర్ ల ఇందిరమ్మ ఇల్లు నూతన గృహప్రవేశంలో కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జ్ కేకే మహేందర్ రెడ్డి,జిల్లా గ్రంధాలయ చైర్మన్ నాగుల సత్యనారాయణ గౌడ్,కాంగ్రెస్ నేతలు పాల్గొని లబ్ధిదారులకు కొత్త బట్టలు అందజేసి శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా కేకే మహేందర్రెడ్డి మాట్లాడుతూ గ్రామంలో ఇందిరమ్మ ఇల్లు తొందరగా నిర్మించుకుని గృహప్రవేశం చేసే మొదటి లబ్ధిదారుకు పదివేల రూపాయలు అందజేస్తానని మాట ఇచ్చి పదివేల రూపాయలను అందజేసిన పెద్దూరు తిరుపతి ని అభినందించారు.ప్రజా ప్రభుత్వంలో పేదల ఇండ్ల కల సకారం అవుతుందని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంధాలయం చైర్మన్ నాగుల సత్యనారాయణ గౌడ్,మాజీ ఉపసర్పంచ్ పెద్దూరు తిరుపతి,మోర లక్ష్మీరాజం,భైరి నేని రాము,గుగ్గిల శ్రీకాంత్,మునిగిల రాజు,సామల గణేష్, రాపల్లి ఆనందం, అంకారపు మహేష్,బాలసాని పరుశురాములు,సెక్రటరీ సమీర్,గుగ్గిల భరత్, రెడ్డి పరశురాములు,గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## వధూవరులను ఆశీర్వదించిన పెద్ది

నల్లబెల్లి,నవంబర్ 23,ప్రభాతవార్త

మండల కేంద్రానికి చెందిన బిఆర్ఎస్ పార్టీ నాయకులు బిజిని ఓదెలు కుమార్తె జయశ్రీ-శ్రీకర్ దంపతుల వివాహ వేడుకలకు హాజరైన నర్సంపేట మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి ఆ దంపతులను ఆదివారం ఆశీర్వదించారు. వీరి వెంట స్థానిక నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## మత్సకారుల సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం

### -నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి

నర్సంపేట,నవంబర్ 23,ప్రభాతవార్త

మత్సకారుల సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యమని నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి అన్నారు. నియోజకవర్గ కేంద్రంలోని మాధన్నపేట చెరువులో చేప పిల్లలను ఆదివారం జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్యశారదతో కలిసి ఎమ్మెల్యే దొంతి విడుదల చేశారు.మొత్తం 6 లక్షల 81 వేల చేప పిల్లలు విడుదల చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ నియోజకవర్గంలోని పెద్ద చెరువైన మాధన్నపేట మత్స్య సహకార సంఘంలోని ప్రతీ సభ్యుడు చేపల పెంపకంలో నైపుణ్యం పెంపొందించుకొని ప్రైవేట్ వ్యక్తులకు చేపల ఉత్పత్తిని అప్పగించకుండా వారే నిర్వహించాలని కోరారు. మొత్తం 11 లక్షల 50 వేల విలువైన చేప పిల్లలు విడుదల చేసినట్లు తెలిపారు.జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల ఆర్థికాభివృద్ధిలో మత్స్యోత్పత్తి చాలా కీలక పాత్ర పోషిస్తుందని, ఈరోజు చేప పిల్లలను చెరువులో వదిలించడం ద్వారా స్థానిక మత్స్యకారుల ఆదాయం పెరగడమే కాకుండా,ప్రజలకు పోషకాహార భద్రతను కూడా మెరుగుపరచడం రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని అన్నారు.ప్రభుత్వం చేపల పెంపకానికి అవసరమైన అన్ని రకాల సహాయాలు, ప్రోత్సాహకాలు అందిస్తోందని తెలిపారు .రైతులు, యువకులు,మహిళా సంఘాలు ఈ కార్యక్రమాలను సద్వినియోగం చేసుకుని,ఆదాయాన్ని పెంచుకోవాలన్నారు.ఈ కార్యక్రమంలో డీఆర్డీఓ రాంరెడ్డి , మత్స్యశాఖ జిల్లా అధికారి శ్రీపతి ,మార్కెట్ చైర్మెన్ పాలాయి శ్రీనివాస్, స్థానిక ప్రజాప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

## సింగారంలో సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల పంపిణి

బయ్యారం,ప్రభాత వార్త,నవంబర్ 23.

బయ్యారం మండలం సింగారం గ్రామపంచాయతీలో లబ్ధిదారులకు సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య ఆదేశాలతో బయ్యారం సొసైటీ చైర్మన్ మూల మధుకర్ రెడ్డి,కాంగ్రెస్ పార్టీ మహబూబాబాద్ జిల్లా ప్రధాన కార్యదర్శి భూక్య ప్రవీణ్ నాయక్ సహకారంతో సింగారం గ్రామంలో కాంగ్రెస్ నాయకుడు సపవత్ రాందాస్ నాయక్ ఆధ్వర్యంలో చెక్కులను ఆదివారం లబ్ధిదారులకు పంపిణి చేశారు.చెక్కులు అందుకున్న లబ్ధిదారులు బానోత్ అనూష 17 వేలు,గుగులోత్ ఆమర్ సింగ్ 22 వేలు,గుగులోత్ కుమారి 11 వేలు రూపాయలు అందజేశారు.

## శివాలయ అభివృద్ధికి తోడ్పాటు

హుజురాబాద్ టౌన్, ప్రభాత వార్త:




హుజురాబాద్ మండలం కాట్రపల్లి గ్రామంలోని అతి పురాతన శివాలయ అభివృద్ధికి అవుతానని చేస్తానని హుజురాబాద్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి వొడితల ప్రణవ్ బాబు అన్నారు. ఆదివారం ఆయన కాట్రపల్లి గ్రామంలో ఇందిరమ్మ ఇంటి గృహ ప్రవేశానికి హాజరైన సందర్భంగా పలువురు గ్రామస్థులు పురాతన శివాలయ దుస్థితిని గురించి వివరించారు. శివాలయ అభివృద్ధికి తనవంతుగా సహాయ, సహకారాలు అందజేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు రావుల వెంకట్, కొల్లూరి కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

## బిఆర్ఎస్ నేత కుమార్తె పెళ్లికి

# కేటీఆర్ కానుక

తంగళ్ళపల్లి,ప్రభాతవార్త



తంగళ్ళపల్లి మండలం చిన్న లింగాపూర్ బిఆర్ఎస్ పార్టీ నాయకుడు పిట్ల రవి కుమార్తె వివాహానికి బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పంపించిన కానుకను సెస్ చైర్మన్ చిక్కాల రామ రావ్ నూతన వధూవరులకు అందజేసి ఆశీర్వదించారు.ఈ వివాహ వేడుకలలో మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు గజభీంకార్ రాజన్న,ఫ్యాక్స్ చైర్మన్ బండి దేవదాస్,రాజు,కర్నె బాలయ్య,రాజేశ్వరరావు, మోహన్ రెడ్డి,మంద కనకరాజు తదితరులు పాల్గొన్నారు..

## మహిళల సాధికారతే లక్ష్యంగా

# ప్రభుత్వ పనితీరు

### కాంగ్రెస్ నేత తిరుపతి

తంగళ్ళపల్లి,ప్రభాతవార్త



తంగళ్ళపల్లి మండలం రామన్నపల్లె గ్రామంలో మహిళలకు ఇందిరమ్మ చీరాలను స్థానిక కాంగ్రెస్ నాయకులు అందజేశారు.ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకులు తిరుపతి మాట్లాడుతూ మహాలక్షి ్మ పథకం ద్వారా ఉచిత బస్సు ప్రయాణం, మహిళా సంఘాలకు ఆర్థిక బలం కల్పించే కార్యక్రమాలు కొనసాగుతున్నాయని అన్నారు.ప్రతి ఇంటికి ఇందిరమ్మ సన్న బియ్యం, చేనేతతో నేసిన నాణ్యమైన చీరల పంపిణీ కూడా ప్రభుత్వం అమలు చేస్తోందని పేర్కొన్నారు.సిరిసిల్ల వస్త్ర పరిశ్రమ కార్మికులు తమ కష్టం,నైపుణ్యంతో తయారు చేసిన ఇందిరా మహిళా శక్తి చీరలు రాష్ట్రంలోని మహిళల ఆత్మగౌరవానికి ప్రతీకగా నిలుస్తున్నాయని తెలిపారు.ఈ కార్యక్రమంలో సీనియర్ కాంగ్రెస్ నాయకులు మందాటి తిరుపతి యాదవ్,గ్రామ శాఖ అధ్యక్షులు ఆత్మకూరు నాగరాజు,పిల్లి ఎల్లయ్య,గాదం తిరుపతి, జక్కుల ముత్తయ్య,నక్క రవి,మహిళా గ్రూప్ సి ఓ జక్కుల రమ,మహిళా గ్రూప్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు..

## ఇందిరా మహిళా శక్తి చీరలు పంపిణి

ఇల్లంతకుంట, ప్రభాతవార్త



మండలములోని ఆయా గ్రామాల్లోఇందిరా మహిళా శక్తి పేరున మహిళా సంఘాల సభ్యులకు ఆదివారం చీరలు పంపిణి చేశారు.ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ ప్రసాద్,ఏపీఎం లతా మంగేశ్వరి,కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు భాస్కర్ రెడ్డి, నాయకులు మల్లేశం,పర్శరాములు, శ్రీనివాస్ యాదవ్,రాజశేఖర్ గౌడ్, విజయ్ గౌడ్,అనిత, అంజలి,మహిళా సంఘాల సభ్యులు పాల్గొన్నారు.

## ఉచిత వైద్య శిబిరానికి విశేష స్పందన

హుజురాబాద్ టౌన్, ప్రభాత వార్త:

హన్మకొండ పట్టణానికి చెందిన నెఫ్రాన్ కిడ్నీ సెంటర్, నిర్మల కిడ్నీ



సెంటర్ ల సంయుక్త ఆధ్వర్యంలో హుజురాబాద్ పట్టణంలోని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలల ఆవరణలో ఆదివారం నిర్వహించిన ఉచిత వైద్య శిబిరానికి ప్రజల నుండి విశేష స్పందన లభించింది. ఉచిత వైద్య శిబిరంలో పలు రకాల వైద్య నిపుణులు ప్రజలకు ఆరోగ్యశ్రీ లో భాగంగా అన్ని రకాల పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. కిడ్నీ ప్రోస్టేట్, అన్ని రకముల కిడ్నీ సంబంధ, మూత్రంకు సంబంధించిన అన్ని రకాల పరీక్షలను నిర్వహించారు. ప్రజలు మారుతున్న కాలానుగుణంగా ఆహార అలవాట్లలో జాగ్రత్తలు తీసుకోవాలని, చిన్నపాటి నిర్లక్ష్యంతోనే జబ్బుల బారిన పడుతున్నారని యూరాలజిస్ట్ గోల్డ్ మెడలిస్ట్ డాక్టర్ రాఘవేంద్ర ప్రదీప్ పేర్కొన్నారు. ఉచిత వైద్య శిబిరాలను స్థానిక ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. వైద్య శిబిరంలో సుమారు 100 మంది హాజరై వైద్య పరీక్షలు జరిపినట్లైతే తెలిపారు. ఆయా ఆసుపత్రుల వైద్యులు, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

## క్రీడాకారునికి ఘన సన్మానం

హుజురాబాద్ టౌన్, ప్రభాత వార్త:



దేశానికి బంగారు పతకం సాధించిన హుజురాబాద్ మండలం చెల్పూర్ గ్రామనికి చెందిన ప్రభుత్వ ఉపాధ్యాయుడు వంతడుపుల రఘు ను ఆదివారం హుజురాబాద్ పట్టణంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల మైదానంలో క్రీడాభిమానులు ప్రజాప్రతినిధులు ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ ఇటీవల భూటాన్ దేశ రాజధాని థింపు లో జరిగిన అంతర్జాతీయ మాస్టర్ అథ్లెటిక్స్ పోటీలలో భారత దేశం తరఫున 35 సంవత్సరాల విభాగంలో పాల్గొని బంగారు పతకం సాధించి మన దేశం ఖ్యాతిని అథ్లెటిక్స్ లో విశ్వవ్యాప్తం చేసిన రఘు అభినందనీయుడని, రఘు ఇతర క్రీడాకారులకు ఆదర్శప్రాయుడని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా హాకీ క్లబ్ ఉపాధ్యక్షుడు బండ శ్రీనివాస్, రిటైర్డ్ ఫిజికల్ డైరెక్టర్ కొన్ని రాజిరెడ్డి, డాక్టర్ చంద్రమౌళి, జయన్న ఫౌండేషన్ చైర్మన్ గుడిపాటి జైపాల్ రెడ్డి, వేల్పుల రత్నం, పాక సతీష్, కట్కూరి మల్లారెడ్డి, వెంకట రాజం, భీమోజు సదానందం, ప్రతాపరెడ్డి, రామ్ రాజేశ్వర్, అంబాల మధు, ఉప్పు శ్రీనివాస్, సాయి, ప్రకాష్, పంజాల శ్రీధర్, కరాటే మాస్టర్ జలీల్, సాదుల శ్యామ్, శ్రీనివాస్ రెడ్డి, రవీందర్, ఎర్ర రాజు, మహిపాల్, కోటిలింగం, రాజా లింగా రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# వరి ధాన్యం త్వరగా తూకం వేయాలి

- ధాన్యం కేంద్రాల్లో రైతులను ఇబ్బందులు పెట్టవద్దు
- తూకం వేసిన ధాన్యాన్ని వెంటనే తరలించాలి
- రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్
- జిల్లాలో ధాన్యం కొనుగోలుపై జిల్లా అధికారులతో మంత్రి సమీక్ష సమావేశం

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త: ధాన్యం కేంద్రాల్లో ధాన్యం త్వరగా తూకం వేసి వెంటనే లారీలలో రైస్ మిల్లులకు తరలించాలని రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి లక్ష్మణ్ కుమార్ పేర్కొన్నారు రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ, వయోవృద్ధులు, వికలాంగులు మరియు ట్రాన్స్ జెండర్ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ జగిత్యాల ఎమ్మెల్యే సంజయ్ కుమార్, జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్ మరియు జిల్లా ఎస్పీ అశోక్ కుమార్‌లతో కలిసి ఆదివారం కలెక్టరేట్ కార్యాలయంలో సివిల్ సప్లై అధికారులు, పలు జిల్లా అధికారులతో కీలక సమీక్ష సమావేశం నిర్వహించారు. జిల్లాలో వరి ధాన్యం కొనుగోలు, సరఫరా, నిల్వలు, మిల్లింగ్ ప్రక్రియలు, ఎఫ్‌సీఐ తరలింపులు, రైస్‌మిల్లర్ల అనుసరణ, వాహనాలు మరియు హమాలీలు వంటి అంశాలను సమావేశంలో సమగ్రంగా చర్చించారు. ఈ సందర్భంగా రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి లక్ష్మణ్ కుమార్ మాట్లాడుతూరైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా పారదర్శకంగా, వేగంగా ధాన్యం కొనుగోలు జరిగేలా చర్యలు తీసుకోవాలని, ధాన్యం కొనుగోలును వేగవంతం చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ధాన్యం నష్టం జరగకుండా అన్ని కొనుగోలు కేంద్రాల్లో అవసరమైన సౌకర్యాలు, సిబ్బంది, తూకాల పరికరాలు,సిద్ధంగా వాహనాలు మరియు హమాలీలు సిద్ధం గా ఉంచాలని సూచించారు. రైస్‌మిల్లర్లు కేటాయించిన సమయానికి ధాన్యాన్ని లిఫ్ట్ చేసేందుకు అధికారులు రైస్ మిల్లర్ లతో సమన్వయంతో చేసుకోవాలని సూచించారు. ఈ



సమీక్ష సమావేశంలో అడిషనల్ కలెక్టర్ (లోకల్ బాడీస్) బి.రాజ గౌడ్, డి. ఆర్. డి. ఓ రఘువరన్, డి. సి.ఓ మనోజ్ కుమార్ ,డి.ఎం జితేందర్ ప్రసాద్, జిల్లా అధికారులు పాల్గొన్నారు.

# జిల్లాలోని బిసి నేతలను గెలిపించుకునే బాధ్యత నాది

**షామిర్పేట్ కన్వెన్షన్ హాల్‌లో ఆల్ పార్టీ నేతలతో ఈటల రహస్య భేటి**

## కరీంనగర్ గడ్డ నా అడ్డ

జమ్మికుంట/హుజురాబాద్, ప్రభాతవార్త:



ఒక ఐడియా.. జీవితాన్ని మార్చేస్తుందో.. లేదో తెలియదు కానీ.. రాజకీయ పార్టీలలో ఒకసారి.. నేనే.. రెండు అక్షరాలు పదం ఆ వ్యక్తి.. ఆ పార్టీ రాజకీయ భవిష్యత్తునే తలకిందులు చేస్తుందని ఇటీవల కాలంలో తెలంగాణ రాష్ట్రంలో..హుజురాబాద్ నియోజక వర్గంలో చూసాం. నాడు ముఖ్యమంత్రి కేసీఆర్‌తో ఏర్పడ్డ అంతర్గత వైరం మాజీ మంత్రి ఈటల రాజేందర్ బిఆర్ఎస్ పార్టీ నుండి కేసిఆర్ నుండి అందనంత దూరం బయటకు వెళ్లిపోయాడు. ఆ తర్వాత జరిగిన పరిణామాలు.. 2023 ఎన్నికలలో హుజురాబాద్.. గజ్వేల్‌లో ఓటమి పాలవడం. ఆ తర్వాత మల్కాజ్‌గిరి పార్లమెంట్ సభ్యుడిగా గెలవడం అంత ఏం జరిగిన ఆయన మంచికి.. హుజురాబాద్ నియోజకవర్గ ప్రజల మంచికే జరిగిందని ప్రజలు చెప్పుకుంటుంటారు. చిన్ననాటి నుండి లెఫ్ట్ భావజాలం కల్గిన ఈటల రాజేందర్ భారతీయ పార్టీలో చేరినప్పటి నుండి అందులో పరిపూర్ణంగా ఇమడలేకపోతున్నారని, ఆ పార్టీలోని సహచర నేతలకు కంటిలోని నలుసుగా మారారని, ఎవరి ఆలోచనలు.. ఎవరి పొకడలు వారివిగానే సాగిపోయాయి. హుజురాబాద్ నియోజకవర్గంలో ఆరు మాసాల క్రితం ప్రారంభమైన సైకిళ్ల పంపిణీతో ప్రారంభమైన మనస్పర్ధల పర్వం. నిన్నగాక మొన్న జరిగిన భారతీయ జనతా పార్టీ హుజురాబాద్ నియోజకవర్గ కేంద్రంలో కరీంనగర్ పార్లమెంట్ పరిధిలోని బూత్ కమిటీ అధ్యక్షుల ముఖ్య నేతల సమావేశానికి నిర్వహించిన బిజెపి పార్టీ ముఖ్య శ్రేణుల నుండి ఈటల రాజేందర్‌కు.. ఇసుమంతైన ఆహ్వానం లేకపోవడం. ఆ పార్టీ బూత్ కమిటీ అధ్యక్షులు, ముఖ్య నేతలు పాల్గొనడం అంత సజావుగానే జరిగింది. ఈటల రాజేందర్ ఆ సమావేశానికి హాజరుకాకపోవడంతో హుజురాబాద్ నియోజకవర్గంలోని ఆయన అనుచరులు ఆందోళన చెందడంతో ఆ తెల్లవారే జమ్మికుంటకు రావడం. భారతీయ జనతా పార్టీ జిల్లా ఉపాధ్యక్షుని ఇంటిలో మీడియా సమావేశం నిర్వహించడంతో మరోమారు రేపు జరగబోయే స్థానిక సంస్థల ఎన్నికలలో ఎవరు ఎవరికి పార్టీ భీఫాంలు ఇస్తారు.. ఎవరు ఎవరిని గెలిపించుకుంటారు.. 25ఏళ్లుగా ఈటల వెంట ఉన్నవారికి స్థానం లభిస్తుందా..? 2021 నుండి ఆయన వెంట ఉన్నవారికి.. అటు కాలు.. ఇటో కాలు వేసిన వారికి ఎవరికి భీఫాంలు లభిస్తాయో..? కొట్టుమిట్టడుతున్న ఈ తరుణంలో మల్కాజ్‌గిరి పార్లమెంట్ సభ్యుడు ఈటల రాజేందర్ శనివారం హైదరాబాద్ రాజధాని ప్రాంతంలోని షామిర్పేట్ ఏరియాలోని ఒక కన్వెన్షన్ హాల్‌లో కరీంనగర్ జిల్లా నుండి బిజెపి, బిఆర్ఎస్, కాంగ్రెస్ పలు రాజకీయ పార్టీలకు చెందిన సుమారు ఐదు వందల మంది ప్రథమ, ద్వితీయ శ్రేణి నేతలతో బిసిల ఎజెండానే లక్ష్యంగా అందరిని నేను కష్టపడి గెలిపించుకుంటానని, ఎవరి అధైర్యపడవద్దని జిల్లా నుండి వచ్చిన నేతలకు దిశ, నిర్దేశం మూడు గంటల పాటు చేసినట్లు ప్రభాతవార్తకు విశ్వసనీయ సమాచారం అందింది. అందులో ఎక్కువ శాతం ముదిరాజ్ కులస్తులు, మత్స్య పారిశ్రామిక సంఘాల అధ్యక్షులు, పలువురు మేధావివర్గాల వారు ఈ అంతర్గత సమావేశంలో పాల్గొనడం చర్చనీయాంశంగా మారింది. గడిచిన రెండు సంవత్సరాల కాలంలో కాంగ్రెస్ పార్టీ ప్రజలకు ఇచ్చిన వాగ్దానాలను విస్మరించిందని, బిసిల ఎజెండా ఎత్తుకుని ఊరించి.. ఉడికించి 42శాతం రిజర్వేషన్లు అంటూ బిసిల ఓటు బ్యాంకుకోసం కుట్రలు పొందిందని, ఆ కుట్రలు ఇప్పుడు బంగపాటుకు గురైందని పార్టీలకు అతీతంగా బిసిల ఎజెండానే లక్ష్యంగా కరీంనగర్ జిల్లా పరిధిలోని 15మండలాల పరిధిలో మిమ్మల్ని నేను గెలిపించుకుంటానని కరీంనగర్ జిల్లా నా అడ్డ అని, ఎవ్వరు అధైర్య పడవల్సిన అవసరం లేదని ఆల్ పార్టీల నుండి హజరైన నేతలకు భరోసా ఇచ్చినట్లు ప్రభాతవార్తకు విజ్ఞసనీయ సమాచారం. హుజురాబాద్ నియోజకవర్గంలోని నలుగురు నాయకులు హాజరుకాగా, మిగత మండలాల నుండి అధిక సంఖ్యలో హజరైనట్లు సమాచారం. హుజురాబాద్ నియోజకవర్గంలో ఈటల రాజేందర్‌ను బిజెపి అధిష్టానం ఎందుకు వారిలో ఇముడ్చుకోలేకపోతుంది..? ఈటల రాజేందర్ బిజెపి గూటిలో మమేకం కాలేకపోతున్నారు. రేపు జరగబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో జిల్లా వ్యాప్తంగా రాజకీయ పార్టీలకు అతీతంగా ఈటల రాజేందర్ బిజెపి పార్టీ భీఫాంలు ఇచ్చి గెలిపించుకుంటాడా..? లేక రాష్ట్రంలో జనమెరిగిన బిసి నేతగా వారిని గెలిపించుకుంటాడా..? హుజురాబాద్ నియోజకవర్గంలో తనను నమ్ముకున్న నాటి బిఆర్ఎస్ శ్రేణులు, నేటి బిజెపి శ్రేణులకు వెన్నుదన్నుగా నిలుస్తాడా..? అన్న ఆశల పల్లకిలో హుజురాబాద్‌లో ఈటల శ్రేణులు ఊరేగుతున్నారు.

# కనపర్తిలో ఇందిరా శక్తి చీరల పంపిణీ

**- హాజరైన ప్రణవ్**

వీణవంక, ప్రభాత వార్త: వీణవంక మండలం కనపర్తి గ్రామంలో ఆదివారం ఇందిరా గాంధీ జయంతి వారోత్సవాలలో భాగంగా ఇందిరా శక్తి పేరుతో ఆదివారం హుజురాబాద్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి వొడితల ప్రణవ్ ముఖ్య అతిథిగా హాజరైన స్వశక్తి మహిళలకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా



మహిళలు ఆనందం వ్యక్తం చేశారు. అదే విధంగా మండలంలో కోర్కల్ గ్రామంలో గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు రానవేన కుమార్ ఆధ్వర్యంలో మహిళలకు చీరలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నేతలు శ్రీపాల్ రెడ్డి, పత్తి సమ్మి రెడ్డి, ప్రసాద్ తో పాటు తదితరులు పాల్గొన్నారు.

# అధ్వానంగా ఎన్గల్ బైపాస్ రహదారి

**పట్టించుకోని అధికారులు**

చందుర్తి ప్రభాతవార్త



చందుర్తి మండలం ఎన్గల్ గ్రామంలో బైపాస్ రహదారి తారు కొట్టుకపోయి గుంతలు ఏర్పడి ప్రమాదకరంగా మారింది. రహదారి పాడైపోయి మూడు సంవత్సరాలు గడుస్తున్నప్పటికీ అధికారులు, పాలకులు పట్టించుకోవడం లేదు. పంచాయతీ రాజ్ రహదారికి మరమ్మత్తులు చేపట్టాలని గ్రామస్తులు విజ్ఞప్తి చేసిన అధికారులు స్పందించడం లేదని తెలిపారు. రహదారి తారు లేచి గుంతల మయంగా మారి ప్రమాదకరంగా ఉండడంతో భారీ వాహనాలు బైపాస్ గుండా వెళ్లకుండా గ్రామం లోపల నుండి వెళ్తున్నాయి. దీంతో ప్రమాదాలు జరిగే అవకాశం ఉందని గ్రామస్తులు తెలిపారు. ఇప్పటికైనా పాడైపోయిన రహదారికి మరమ్మత్తులు చేపట్టాలని గ్రామస్తులతో పాటు ఇతర గ్రామాల ప్రజలు అధికారులు కోరుతున్నారు.

# మెట్‌పల్లిలో శ్రీ బంకెట్ హాల్ ప్రారంభం

**పాల్గొన్న ఎమ్మెల్యే, సంజయ్, జువ్వాడి నర్సింగారావు**

మెట్ పల్లి టౌన్, ప్రభాతవార్త:





మెట్ పల్లి పట్టణంలో తిరుమల హాస్పిటల్ అధినేత మాజీ మున్సిపల్ చైర్ పర్సన్ రాణవేణి సుజాత సత్యనారాయణ నూతనంగా నిర్మించిన శ్రీ బంకెట్ హాల్ ఆదివారం ప్రారంభం అయింది. ఉదయం చైర్పర్సన్ కూతురు అల్లుడు డాక్టర్ ఆనందబాబు డాక్టర్ మానస దంపతులు నూతన గృహప్రవేశం పూజా కార్యక్రమాలు జరిపారు. ఇట్టి కార్యక్రమానికి కోరుట్ల ఎమ్మెల్యే డాక్టర్ కల్వకుంట్ల సంజయ్ హాజరయ్యారు. చైర్ పర్సన్ దంపతులకు శుభాకాంక్షలు తెలిపారు. అలాగే కాంగ్రెస్ పార్టీ కోరుట్ల నియోజకవర్గ ఇన్చార్జి జువ్వాడి నర్సింగారావు హాజరై చైర్ పర్సన్ దంపతులకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమానికి బిఆర్ఎస్ కాంగ్రెస్ నాయకులు హాజరయ్యారు.

# నిర్మాణ పనులకు శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే సంజయ్ కుమార్

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త: జగిత్యాల పద్మనాయక కళ్యాణ మండపంలో కళ్యాణమండపం ఏసి కన్వెన్షన్ హాల్ పునః నిర్మాణ పనులకు శంకుస్థాపన చేసిన జగిత్యాల శాసనసభ్యులు డాక్టర్ సంజయ్ కుమార్ ఈ కార్యక్రమంలో పద్మనాయక సంక్షేమ సంఘం అధ్యక్షులు కార్యవర్గ సభ్యులు,వెలమ కుల బంధువులు తదితరులు పాల్గొన్నారు.

